Vol VI

No. 5

26th June, 1974
(Wednesday)
5 Ashadh, 1896 S E

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS


| | Pages |
|---|---|
| Oral Answers to Questions | 219 |
| Matters under Rule 341 | |
| re De-recognition of Medical Colleges by the Indian Medical Council | 253 |
| re Supply of rice to Fair-Price Shops in Chittoor District | 255 |
| Calling attention to matters of Urgent Public Importance | |
| re Urgent need to reduce the prices of Chemical Fertilizers | 256 |
| re Government's decision to form a State Level Corporation to procure paddy. | 267 |
| re Voting down of the Annual Budget of Nellore Zillalla Parishad | 269 |
| re Indiscriminate arrest and beating of people in different Villages in Gannavaram Taluk | 271 |
| Papers laid on the Table | |
| (1) Notification in G O Ms No 288, P R (Sam-I) dt 5-9-73 Making Rules to A P Gram Panchayat Act | 281 |
| (2) Notifications in G O Ms No 727, Industries & Commerce (T. S.) dt 16-8-1973, Under A P Relief Undertakings (Special Provisions) Act, 1971 | 281 |
| (3) Amendment to A P Public Service Commission Regulation, 1963 | 281 |
| (4) Ad-Hoc Regulation to A P Public Service Commission Regulation, 1963. | 282 |
| Paper Placed on the Table | |
| Decisions of the Business Advisory Committees Meeting dt 25-6-1974 | 282 |
| Annual Financial Statement (Budget) for 1974-75 General Discussion —(Continued). | 282 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD

1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker** Sri P Ranga Reddy

**Deputy Speaker** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen.**
1 Sri Kaza Ramanadham
2 Sri Baddam Yella Reddy
3 Smt D Indira
4 Sri M Yellappa

**Secretary :** Sri A Shanker Reddy, B A , LL B

**Assistant Secretaries.**
1 Sri M Ramanadha Sastry
2 Sri P Ranga Rao
3 Sri E Sadasiva Reddy
4 Sri V K Viswanath
5 Sri Poornananda Sastry
6 Sri K Satyanarayana Rao
7 Sri R N Sarma

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# DEBATES

## OFFICIAL REPORT

Twenty Eighth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 26th June 1974

The House met at Half-past-eight of the Clock

(Mr Speaker Sri P Ranga Reddy in the Chair)

### ORAL ANSWERS TO QUESTIONS

#### RECOMMENDATIONS OF THE ADMINISTRATIVE REFORMS COMMISSION

(20—

* 3264 Q— Sri V Srikrishna (Mangalagiri) —Will hon the Chief Minister be pleased to state  8 30 a.m.

(a) whether the Central Government invited the views of the State Government on the recommendations of the Administrative Reforms Commission, and

(b) if so, whether the State Government communicated its views in the matter?

The Chief Minister (Sri J Vengal Rao) — (a) Yes Sir

(b) The matter is under the consideration of the Government

(ఎ) అవునండి

(బి) అవి ప్రభుత్వ పరిశీలనలో వున్నవి

శ్రీ వి శ్రీకృష్ణ —సెంట్రల్ గవర్నమెంటు వ్యూస్ ఇన్వైట్ చేస్తూ వ్రాసిన కమ్యూనికేషన్ డేట్ ఏమిటి ?

శ్రీ జె వెంగళరావు —21-8-1971 న వచ్చింది

శ్రీ వి శ్రీకృష్ణ —21-8-1971 అంటే మూడేండ్లు గడిచింది గవర్నమెంటు ఒపీనియన్ చెప్పడానికి ఎందుకు యింత డిలే జరిగింది? ఒక కమిటీని వేయడం అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ గురించి వారు కొన్ని రికమెండేషన్స్ చేయడం

*An asterisk before the name indicates correction by the Member

వాటిపై స్టేట్ గవర్నమెంటు అభిప్రాయం అడగడం జరిగింది ఇంతవరకూ స్టేట్ గవర్నమెంటుకు తమ వ్యూస్ చెప్పడానికి తీరిక దొరకలేదా ?

శ్రీ జె. వెంగళరావు — గవర్నమెంటు సెక్రెటేరియేట్ లెవెల్‌లో కమిటీ వేయడం వారు కన్సిడర్ చేయడం జరిగింది ఈ మధ్యనే కాబినెట్ ముందుకు వచ్చింది ఇప్పుడు కాబినెట్ కన్సిడరేషన్‌లో వుంది

శ్రీ వి. శ్రీకృష్ణ —1971 లో అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ వారు రికమెండేషన్స్ చేశారు దానిపై స్టేట్ గవర్నమెంటు వ్యూస్ అడిగారు అందుకు మూడేళ్ల డిలే ఎందుకు జరిగింది ? ఇది రెస్పాన్సిబుల్‌గా బిహేవ్ చేయడమేనా ?

శ్రీ జె. వెంగళరావు —ఇందులో రెస్పాన్సిబులిటీ విషయమేముంది ? కొంత ఆలస్యం అయినమాట వాస్తవమే నిజాన్ని ఒప్పుకోక తప్పదు, అయితే రీసెంట్‌గానే మా దృష్టికి వచ్చింది ఆ రికమెండేషన్స్ గవర్నమెంటు కన్సిడరేషన్‌లో వున్నాయి

Sri A Sriramulu (Eluru) —Even in the last session, the Finance Minister in his speech stated that the Govt is trying to tone up the administration I need not stress the importance of the reform in administration How is it the Govt is sleeping over the matter since 3 years Why is the Govt not taking independent action and why is it not able to finalise the recommendations atleast on the suggestions made by the Central Reforms Commission

శ్రీ జె. వెంగళరావు —శ్రీరాములుగారికి తెలుసు—గవర్నమెంటు మొన్నటి వరకూ అసలు ఆలోచించే పరిస్థితిలో ఎక్కడవుంది ? యీ యాజిటేషన్, ఉద్యమ కార్యక్రమాలతో నడిచింది అడ్వయిజర్స్ గవర్నమెంటులోకూడా యిది ఆలోచించకుండా పడేసి పెట్టారు మేము వచ్చిన తరువాత సెక్రెటేరియెట్ లెవెల్‌లో పరిశీలించమన్నాం కాబినెట్ ముందుకు వచ్చింది, డెసిషన్ తీసుకుంటున్నాం

Sri A Sriramulu —Who is dealing with the subject in the Secretariat ? Those persons responsible for this will have to be hauled up They cannot keep quiet for three years I want the Chief Minister to give the names of the persons handling this What is the action proposed to be taken against them

శ్రీ జె. వెంగళ రావు —శ్రీరాములుగారికి తెలుసు, వారు ఎన్.జి.ఓస్ సంఘానికి అధ్యక్షులు వారు ఎట్లా రెస్పాన్సిబుల్ అవుతారు ? గవర్నమెంటు రెస్పాన్సిబుల్ అవుతుంది యాక్షన్ తీసుకోవలసివస్తే, యాక్షన్ తీసుకునే బాధ్యత గవర్నమెంటుపై ఉంటుంది ఇప్పటిదాకా గవర్నమెంటు దీనిపై అంత శ్రద్ధ వహించలేదు అందువలన ఆలస్యం అయింది

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) --ముఖ్యమంత్రిగారు వారి సమాధానంలో 1971 నుంచి ప్రభుత్వపరిశీలనలో వున్నది, యాజిటేషన్‌వల్ల పంపించలేకపోయినాం అన్నారు What ar. the broad details that have been suggested by the Centre so that the State Govt may make recommendations to the said Committee

శ్రీ జె వెంగళరావు --వారు చాలా చెప్పారు అన్నీ చెప్పాలంటే చాలా టైము పడుతుంది మెయిన్ ఐటమ్స్-వెస్టింది పర్మనెంట్ స్టేట్ సెక్రెటేరియట్-ఎగ్జిక్యూటివ్ డిస్ట్రిక్ట్ ఎడ్మినిస్ట్రేషన్, పంచాయత్ రాజ్ ఎడ్మినిస్ట్రేషన్ రెడ్రెస్ ఆఫ్ పబ్లిక్ గ్రీవెన్సెస్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ట్రెయినింగ్ అండ్ ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ యీ ఐటమ్స్‌మీద వచ్చాయి

శ్రీ సి వి కె రావు (కాకినాడ) --అసలు యీ రికమెండేషన్స్ పరిశీలించే ఆఫీసర్ ఎవరు ? గవర్నమెంటు అంటే కొంత గవర్నమెంటుఅని ప్రత్యేకత వుండదు గవర్నమెంటు యీజ్ ఎ కంటిన్యుయస్ ప్రాసెస్ ఏ ఆఫీసర్ దీనిని పరిశీలించి కేబినెట్ ముందుపెడుతున్నారు ? ఆఫీసు దీనిని స్టడీ చేశారా ? లేక ఇంకా స్టడీ చేయడానికి టైము కోరారా ?

శ్రీ జె వెంగళరావు --దీనికి సంబంధించి డిఫరెంట్ డిపార్టుమెంట్సుకు కమిటీస్ వేశారు మామూలుగా సెక్రెటేరియట్ లెవెలులో జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు డీల్ చేస్తుంది వారు అది పరిశీలించి రెడీగా కాబినెట్ ముందు పెట్టారు కాబినెట్ ఇంకా డెసిషన్ తీసుకోలేదు

శ్రీ సి వి కె రావు --ఆ కమిటీస్ తమ వ్యూ పాయింట్స్ చెప్పాయా చెబితే వాటిని గవర్నమెంటు స్టడీ చేసిందా ? స్టడీచేసి వాటి అబ్జర్వేషన్స్‌తో ఎక్కడయినా డిస్‌ఎగ్రీ అయినదా ? అది చాలా పెర్టినెంట్, త్రోసివేయవద్దు

శ్రీ జె వెంగళరావు --సి వి కె రావుగారితో వచ్చిన యిబ్బందే యిది నేను చెప్పింది సరిగా అర్థం చేసుకోకుండా ఆయన అడుగుతుంటారు నేను చెప్పాను వారి రిపోర్టు కాబినెట్ ముందు పెట్టారు, కాబినెట్ ఇంకా డెసిషన్ తీసుకోలేదు అని చెప్పాను

శ్రీ వంకా సత్యనారాయణ(పెనుగొండ) -- సెంట్రల్ కమిషన్ వారి సూచనలు కొన్ని చదివి వినిపించారు ఏ ఏ రిఫార్మ్స్ అవసరమని వారు సూచనలు చేశారో వాటిని టేబుల్‌పై పెడతారా ? రెండవది-కాబినెట్ ముందువుంది అంటున్నారు ఇప్పుడు కాబినెట్ సమావేశాలు జరుగుతున్నవిగదా ఎంత త్వరలో డెసిషన్ తీసుకుంటారో-టైమ్‌బౌండ్ పెడతారా ?

శ్రీ జె వెంగళరావు —టేబుల్‌పై పెట్టడానికి అబ్జెక్షన్‌లేదు, మీరు పెట్టమంటే బహుశా కాబినెట్ వచ్చేసమావేశంలో డిసిషన్ తీసుకుంటుంది

శ్రీ యం ఓంకార్ (నర్సంపేట) —పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సులను అనుసరించి, ఎంతఖర్చు అనేది కనీసం వివిధమంత్రులు, వారి క్రిందవున్న శాఖలకు సంబంధించిన అంచనా విషయంలోనయినా ఒకనిర్ణయం తీసుకున్నారా ?

శ్రీ జె. వెంగళరావు —వారు అడిగిన ప్రశ్నకు, ఈ ప్రశ్నకూ సంబంధంలేదు.

శ్రీ వి శ్రీకృష్ణ —1971 నుంచి డిలే కావడానికి కారణం రాష్ట్రంలో చాలా ఇబ్బందులు వచ్చాయి అన్నారు అడ్వయిజర్స్ గవర్నమెంటులోనే ఆలస్యం అయింది వారు ఎందుకు ఆపారోగాని ఆపారు 1971 లో ఈ సిఫార్సులను పంపించి, స్టేట్ గవర్నమెంట్ వ్యూస్ అడిగితే 1972లో ఎలక్షన్సు జరిగి గవర్నమెంటు ఏర్పడి ఒక సంవత్సరం ఫంక్షన్ చేసింది నేను మళ్ళీ ప్రశ్న పంపించిన తరువాత, కొత్తగవర్నమెంటుకూడా ఫంక్షన్ చేసింది అందువల్ల ఎవరిపైనా నెట్టనక్కరలేదు ఇంత ఇంపార్టెంట్ విషయాన్ని సరియైన టైములో టాకిల్ చేయకుండా, డిలేచేసి, ఒక ప్రత్యేకమైన యాటిట్యూడ్ అవలంభించారు అనేది నేను చెబుతున్నాను. పాపులర్ గవర్నమెంట్సు ఎగ్జిస్టు అయినాయి

శ్రీ జె వెంగళరావు —డిపార్టుమెంట్సు జనవరి 72 లోనే రికమెండ్ చేయడం జరిగింది తరువాత గవర్నమెంటులో ఏమే డెసిషన్ తీసుకోవడములో

శ్రీ వి శ్రీకృష్ణ —అయితే అడ్వయిజర్స్ రిజైమ్‌లో కాదన్నమాట

శ్రీ జె వెంగళరావు —1972 నుంచి మూడు గవర్నమెంట్స్ వున్నాయి, అది వారు అర్థంచేసుకోవాలి, ఈ ట్రాన్సిషన్ పిరియడ్‌లో ఆలస్యం అయింది

శ్రీ వి శ్రీకృష్ణ —రికమెండేషన్సు వచ్చిన తరువాత ఒక సంవత్సరం పాప్యులర్ గవర్నమెంటువుంది ఆ తరువాత ఎడ్వయిర్సు రిజైమ్‌వుంది మళ్ళీ ఈ గవర్నమెంటు వచ్చికూడా తక్కువ టైముకాలేదు, డిపార్టుమెంట్సు నుంచి వచ్చిన రికమెండేషన్స్ డిస్కస్ చేసి పంపించడానికి మూడేళ్లు ఆలస్యం అయిన తరువాత, మళ్ళీ ఆరు నెలల టైము అంటే ఈ గవర్నమెంటు కుంభకర్ణుడు అనుకోవాలా, లేక మరేమనుకోవాలి ?

శ్రీ సి వి కె రావు —ఎఫెక్టివ్ ఎడ్మినిస్ట్రేటివ్ మెకానిజం కొరకు, కరప్షన్‌ను ఎదుర్కొనడానికి తగినసూచనలు ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిషన్ సిఫార్సు చేసింది వాటిని ఏ కమిటీకి అప్పజెప్పారు ? దానిపై ఆ కమిటీ అబ్జర్‌వేషన్స్ ఏమిటి ?

శ్రీ జె వెంగళరావు — నేను చెప్పాను, అవసరమైతే టేబుల్‌పై పెడతాను, చదువుకుందురుగాని

శ్రీ సి. వి కె రావు —ఏమి పెడతారు ! ఆ కమిటీ యొక్క అబ్జర్‌వేషన్సే పెడతారా ?

శ్రీ జె వెంగళరావు —అవి అక్కరలేదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చేసిన రికమెండేషన్సు పెడతాము

శ్రీ సి వి కె రావు —మీ కమిటీ చేసిన అబ్జర్‌వేషన్సు పెట్టడం అవసరం

శ్రీ జె. వెంగళరావు —అవి పెట్టడానికి వీల్లేదండి

శ్రీ యం నాగిరెడ్డి (గురజాల) — ఎలాగూ అయిన ఉత్సవం అవనే ఉంటుంది ప్రభుత్వంవల్ల. ఇప్పుడు శాసనసభకూడా జరుగుతున్నది కాబట్టి, వారిచ్చిన రికమెండేషన్సు వాటిపై ప్రభుత్వం—కాబినెట్ యొక్క అభిప్రాయాలు వాటిపై శాసనసభయొక్క అభిప్రాయంకూడా తీసుకోవడానికిగాను, శాసనసభ ముందుకు తెస్తారా ?

శ్రీ జె వెంగళరావు — శాసనసభముందుకు ఎందుకు ? ఇప్పుడు గవర్నమెంటు కన్సిడరేషన్‌లోవుంది గవర్నమెంటు ఏమి నిర్ణయం తీసుకుందో కావాలంటే శాసనసభముందు పెడతాను

శ్రీ యం నాగిరెడ్డి —గవర్నమెంటు నిర్ణయం తీసుకునేముందు శాసనసభయొక్క సలహాలు తీసుకుంటారా ?

శ్రీ జె వెంగళరావు —అవసరంలేదు

## RE-EMPLOYMENT OF RETIRED OFFICERS

621—

* 3884 Q — Sri A Sreeramulu —Will hon the Chief Minister be pleased to state

(a) whether any retired officers were re-employed during 1972-73 and 1973-74 and if so, the No and names of the persons so re-employed, and

(b) the reasons for re-employment of retired officer ?

Sri J Vengal Rao – (a) Yes Sir

(b) A statement showing the names and designations of the officers re-employed together with the reasons for their re-employment is placed on the table of the House

[Statement.

STATEMENT SHOWING THE NAMES OF OFFICERS RETIRED & RE-EMPLOYED DURING 1972-73 & 1973 74

| Sl No | Department | Name & Designation of the Officers | Period of re-employed | Reasons |
|---|---|---|---|---|
| (1) | (2) | (3 | (4) | (5) |
| 1 | Law Dept | Sri M Sethuraman, Librarian | 1973-74 | Consequent on the strike by the Non-Gazetted Officers maintenance of catealouge etc had fallen into arrears |
| 2, | Legislature Dept. | (i) Sri M V. Narasimha Rao, Section Officer | 1-4-1971 to 16-9-1973 | For analysis of Budget figures of Telangana Region for the A P Regional Committee |
| | | (ii) Sri Azizur Rehman Urdu Translator | 9-12-1969 to 31-1-1974 | For lack of Experienced Persons for Urdu Translation work |
| | | (iii) Sri N Venugopal Naidu, Telugu Reporter | 4-8-1972 to 3-8-1974 | For lack of experienced and qualified Telugu Reporters |
| | | (iv) Sri G Subhani, Care-taker | 26-9-1973 to 25-9-1974 | The employee has good health and is efficiently discharging his duties to the entire satisfaction of his superiors |
| 3 | Food & Agriculture Dept | (i) Sri M S Hanmantha Rao, Joint Registrar, Co-operative Societies | 13-2-1972 to 12-5 1973 | Dearth of hands in the category of Joint Registrar He was to complete certain important items of work, such as comprehensive amendments to the A P C S Act, and preparation of seniority list |

| | | | | |
|---|---|---|---|---|
| | | (ii) Sri G Venkata Narayana, Director, Ground Water Dept | 23-8-1971 to 22-8-1973 | As there was no suitable Officer with experience in Ground Water subject to replace him immediately on retirement, he was re employed |
| 4 | Public Works (Project) Dept | Sri S Ramier, I A S, Financial Adviser & Chief Accounts Officer, N S F | 10-6-1971 to 11-5-1973 | On contract basis |
| 5 | Industries Dept | Sri Mohd Hussain, Joint Director of Industries, (Leather) | 1-4-1973 to 30-9-1973 | For want of a suitale officer to attend to the work relating to Leather Industry |
| 6 | Genl Admn (Guest House) Department | Sri A V Ramchandran, (Rd Dy Collector) Officer Incharge Govt House A P New Delhi | 6 months from 29-5-73 | The Special Commissioner New Delhi recommended the appointment of this officers as suitable for holding the post |
| 7 | A P P S C Dept | Sri M Sadulla Khan, Secretary, A P P S C | 2 years from 23-1-72 | The Commissioner has recommended the continuance of Sri Sadullah Khan as Secretary P S C after his retirement as it was felt that his ser-services were essential in the best interest of the Commission's office and in view of the peculiar nature and higher responsibilities attached to it |
| 8 | Genl Admn (IPR & T) Dept | Sri Gulam Jeelani, Translator, Grade I | 16-11-72 to 15-11-1973 | Due to paucity of a good and suitable Urdu translator |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 9 | Financial & Planning Dept | Sri Syed Kund Mir, (Rd Asst Engineer) as District Inspector of LF Accounts | 4-11-1970 to 3-11-1973 | Due to shortage of qualified candidates for appointment as District Inspector of LF Accounts |
| 10 | Revenue Dept | (i) Sri K Suryanarayana Murthy, Spl Tahasildar, Muttadari Abolition, Rajahmundry | 15-10-1972 to 19-10-72 | For want of a suitable Substitute |
| | | (ii) Sri Mohd Abdul Hameed Khan, Tahsildar on deputation as Asssistant Commissioner of Wakf | 21-3-1973 to 30-6-1974 | As he was fully conversant with the work of Survey of Wakf |
| | | (iii) Sri K Vasudeva Rao, IAS Commissioner of Endowments | 31-12-71 to 30-12-73 | To avail of his administrative experience in the interests of Endowments Department |
| | | (iv) Sri Anwaruddin Ahmed Khan, Asst Director of Survey & Land Records | 8-1-70 to 31-3-73 | He is well trained in Traverse Survey Work, no other substitute was available |
| 11 | H H & M.A Dept. | Sri Raja Ali, Jr Tabeeb. | 18-3-72 to 18-3-73 | On humanitarian grounds |
| 12 | Education Dept | (i) Sri S V Narayanasarma, Dy Secretary (Education) Z P Adilabad | 2-10-1971 to 29-10-73 | Due to filing of Writ petitions in the High Court Their continuance beyond their dates of retirement was treated as re-employment |

| | | |
|---|---|---|
| (ii) Sri K Gopal Krishna Rao, Inspector of Schools Khammam | 7-1-1968 to 14-5-72 | Due to filing of writ petitions in the High Court Their continuances beyond their dates of retirement was treated as re-employment |
| (iii) Sri G R Narasaiah Head Master, Govt Girls High School, Nizamabad | 19-3-1970 to 18-8-72 | -do- |
| (iv) Sri Mohd Naseeruddin, Dy Secretary Education Z P West Godavari | 5-7-1972 to 12-12 73 | -do- |
| (v) Sri G M Khan, Head Master, Govt High School, Adilabad | 25-6-1973 to 5-12-73 | -do- |
| (vi) Sri Bhava Rao, School Asst Govt High School, Adilabad | 1972-73 & 1973-74 | Due to dearth of qualified teachers |
| (vii) Sri Khaja Mohinuddin, Head Master | -do- | -do- |
| (viii) Sri Amiya Bhushan Som, Head Master, Girls High School, Mangalhat, Hyd | -do- | do- |
| (ix) Sri A Nago Rao, School Asst Govt High School for Deaf, Malakpet, Hyd | -do- | -do- |

33—2

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | (x) Smt P Sarathi, Principal, Govt Domestic Science, Training College, Secunderabad | 1972-73 | As she has done exceptionally good service to the cause of Home Science Education in the State |
| | | (Total 28 Officers) | | |

* Sri A Sriramulu -A statement has been placed on the Table in which reasons have been given for re-employing certain employees The reasons given are of course very amusing 8-40 a m

In Health & Municipal Administration Department at S No 11) one Sri Raza Ali was given re employment The reason given is "On humanitarian grounds" I would now like to ask the Chief Minister, whether on humanitarian ground is he going to consider many more persons who are much worse placed than Mr Raza Ali who was re-employed

Next is Mr A Shanker Reddy, our Legislature Secretary He has also been re employed Why his name has been omitted from the list, I do not know Is it due to the fact that he happens to be the Secretary of Legislature

I would like to know if he has been re-employed because it was not possible to get such a highly qualified gentleman?

Sri J Vengal Rao -He is under extension, not re-employed రెండవది హ్యూమానిటేరియన్ గ్రౌండు అంటే పెన్షన్ బెనిఫిట్స్ కోసం—అటు వంటి వాటిలో ఏమైనా యిచ్చి ఉంటారు కానీ ఇప్పుడు పాలసి మాత్రం ఎవ్వరికీ యివ్వకూడదని, యెవ్వరికీ యివ్వడంలేదు ఇవన్నీ వెనుక కాలంలో యిచ్చినవి యిప్పుడిచ్చినవి కావు

శ్రీ ఎ శ్రీరాములు — లెజిస్లేచరు సెక్రటరీగారి గురించి ఏమి చెప్పారు?

శ్రీ జె వెంగళరావు — ఆయన ఎక్స్‌టెన్షనులో ఉన్నారు, రీ-ఎంప్లాయిమెంటు కాదు

శ్రీ ఎ శ్రీరాములు — ఎక్స్‌టెన్షను అయినా— ఆయనే అంత అవసర మని భావించారా? ఇతరులు ఎవ్వరూ దొరకలేరా? అంత క్వాలిఫైడ్ పీపుల్ మన రాష్ట్రంలో పరిపాలనా యంత్రాంగంలో లేరా?

శ్రీ జె వెంగళరావు — ఆయనకు యిచ్చి రెండు సంవత్సరాలయింది ఇప్పుడు నన్ను ప్రశ్నలు వేస్తే ఏమి లాభం?

*శ్రీ ఎ శ్రీరాములు —ఇదివరకు యిచ్చినవాటినిగురించే మేము ఇప్పుడు ప్రశ్నలు వేస్తున్నాము గతములో జరిగినదానిని గురించి అడగవలసిన పరిస్థితి మాకు ఏర్పడింది ఇప్పుడు చేయబోయేవాటిగురించిన ప్రశ్నలు తరువాత వస్తాయి Most of the young Officers who are efficient and have done meritorious service are being denied every opportunity, and they are not being encouraged It is causing frustration This practice offends administrative morality and tradition As such, will the hon Chief Minister give an assurance that re-employments and extensions would not be given hereafter?

శ్రీ జె వెంగళరావు — కేవలం ఎస్యూరెన్సు మాత్రమే కాదు కాబినెట్ పాలసీ డెసిషను తీసుకుంది— రీ-ఎంప్లాయిమెంట కానీ ఎక్స్‌టెన్షనుకానీ యివ్వ

డానికి వీలులేదు అని. గడచిన ఆరుమాసాల నుంచీ ఒక్క కేసులో కూడా యిట్లా రీ-ఎంప్లాయిమెంటు, ఎక్స్‌టెన్షను యివ్వలేదు వచ్చినవాటిని రిజెక్టు చేశాము ఇప్పుడు కూడా ఎస్యూరెన్సు యిస్తున్నాము ఇకముందు అట్లా యివ్వడానికి వీలులేదని నిర్ణయం తీసుకున్నాము యివ్వము ఇదివరకు యిచ్చినవి కూడా 5½ లక్షలమంది ఉద్యోగులలో 30 మందికి మాత్రమే యిచ్చారు

*Sri A Sriramulu — Is the post of Vigilance Commissioner always reserved for retired Chief Secretaries of the State ? Is there a Convention or Cabinet decision that only retired Chief Secretaries be appointed to this post Is it a post mean for re-habilitating the retired Chief Secretaries All through only Chief Secretaries have been appointed to this post Even during your tenure, a retired Chief Secretary has been appointed a Vigilance Commissioner

శ్రీ జె వెంగళరావు — విజిలెన్సు కమిషనరు పోస్టుకూ మామూలు సర్వీసు మాటరుకూ సంబంధంలేదు మంచి కాలిబర్ కలవారు, హైకోర్టు జడ్జి స్టేటస్, సెక్రటరీ స్టేటస్ కలవారు— ఆ పోస్టుకు కావాలనే ఉద్దేశంతో వేశాము తప్ప దానికి దీనికి సంబంధం లేదు

శ్రీ వి నాగేశ్వరరావు (నందిగామ) — నిరుద్యోగ సమస్యతో యీనాడు చాలామంది బాధపడుతున్నప్పుడు పదవీ విరమణ చేసినవారికి తిరిగి ఉద్యోగాలు యిచ్చే పద్ధతిలేకుండా చేస్తారా? అట్లా ఎస్యూరెన్సు యిస్తారా?

శ్రీ జె వెంగళరావు — ఒకసారి శ్రీ రాములుగారికి హామీ యిచ్చాను, రెండవసారి నాగేశ్వరరావుగారికి కూడా యిస్తున్నాను

శ్రీ ఎన్ వెంకటరత్నం (గుంటూరు-II) — టేబిల్ మీద పెట్టినదాంట్లో పేజి 2లో సీరియల్ నం 10లో కె సూర్యనారాయణమూర్తి, స్పెషల్ తహశీల్దారు, ముత్తాదారీ ఎబాలిషన్, రాజమండ్రి అనేవారికి 15-10-72 నుంచి 19-10-72 వరకు అంటే కేవలం నాలుగు రోజులు మాత్రం— సూటబుల్ సబ్‌స్టిట్యూట్ లేకపోవడంవల్ల యిచ్చామన్నారు కేవలం నాలుగురోజులకోసం ఎందుకు యిట్లా చేయవలసివచ్చిందో క్లారిఫై చేస్తారా?

శ్రీ జె వెంగళరావు — ఏ కారణం వల్ల అట్లా యిచ్చారో కానీ ఇప్పుడు ఆయన రిటైరయిపోయారు

శ్రీ ఎన్ వెంకటరత్నం — కేవలం నాలుగురోజుల కోసం యిచ్చారనేది అది పొరపాటా లేక కరెక్టేనా ? అట్లా యిస్తే దానికి ప్రత్యేకమైన కారణా లేమిటి?

శ్రీ జె వెంగళరావు —ఇచ్చిన స్టేటుమెంటు కరెక్టే కాని నాలుగు రోజుల కోసం ఎందుకు యిచ్చారో చెప్పలేను

శ్రీ సి వి కె రావు — ఈ విధంగా ఎక్స్‌టెన్షన్సు, రీ-ఎంప్లాయిమెంట్సు యిచ్చి ఒకవిధమైన ఫేవరిటిజం చూపించి రూలింగు పార్టీకి బంటులుగా ఉండేవారిని

తయారు చేస్తున్నారని నేను చెబుతున్నాను రీజన్ చెప్పకుండా బ్లయిండ్ గా ఇట్లా ఎక్స్‌టెన్షన్సు రీయెంప్లాయిమెంట్సు యివ్వము, అని ఒక ఎస్యూరెన్సు యిస్తారా?

శ్రీ జె వెంగళరావు — ఇది మెంబరు ఎస్ ఆర్ ... గారి కూడా నేను యెస్యూరెన్సు యిస్తున్నాను

Sri C V K Rao — I say, it is nothing but a rampant and open corruption that you are encouraging, Mr Vengal Rao You will have to stop it

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) — డ్యూటులెర్త్ ఆఫ్ క్వాలిఫైడ్ టీచర్సు అని కొంతమందిని తిరిగి నియమించారు కాని కావలసినంతమంది క్వాలిఫైడ్ టీచర్సు దొరుకతున్నారు కావలసినన్ని నేను ఏర్పాటు చేస్తాను ఇప్పుడు రి—ఎప్పాయింటు అయివున్నవారిని కుట్టు చేసి క్వాలిఫైడ్ టీచర్సును వేసుకుంటారా?

శ్రీ జె వెంగళరావు — వారి టరం కూడా అయిపోయింది సమయం వచ్చినప్పుడు శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి హామీయం కూడా తీసుకుంటాం

శ్రీ వి సత్యనారాయణ — రిటైరయినవారికి తిరిగి యివ్వము అని ఎస్యూరెన్సు యిచ్చారు ఎక్స్‌టెన్షను వేరు రి-ఎప్పాయింటుమెంటు వేరు అన్నారు ఎక్స్‌టెన్షన్సుకు కూడా ఇప్పుడు ముఖ్యమంత్రిగారి ఇచ్చిన హామీ వర్తిస్తుందా?

శ్రీ జె వెంగళరావు — నాలుగవసారి శ్రీ వంకా సత్యనారాయణ గారికి కూడా-యిక రీ-ఎంప్లాయిమెంట్సుకాని, ఎక్స్‌టెన్షన్సుగాని ఉండవని ఎస్యూరెన్సు యిస్తున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ — ఈ ముఖ్యమంత్రి గారి హాయాములో ఎక్స్‌టెన్షన్సు, రియెంప్లాయిమెంట్సు యివ్వలేదని చెప్పారు ఇక ముందు యివ్వమనికూడా హామీ యిచ్చారు విజిలెన్సు కమిషనరుగా రిటైర్ చీఫ్ సెక్రటరీని వేశామంటున్నారు ..

శ్రీ జె వెంగళరావు — దానికి దీనికి సంబంధంలేదు గవర్నమెంటు ఆ పదవిలో ఎవరినైనా వేయవచ్చు

శ్రీ వి శ్రీకృష్ణ — ఈ హాయాములో—ఈ ఆరునెలలలో రీ యెంప్లాయిమెంటు జరగలేదని వారు ఖచ్చితంగా చెప్పగలరా?

శ్రీ జె వెంగళరావు — ఔను ఇంకొక రెండుసార్లు చెబుతున్నాను

*శ్రీ ఎ శ్రీరాములు — ముఖ్యమంత్రిగారు విజిలెన్సు కమీషనరు పోస్టు వేరు అంటున్నారు కానీ నేను అట్లా భావించడం లేదు అదికూడా గవర్నమెంటు కంట్రోలులో వున్న పోస్టే అది వేరనేది సరైన అభిప్రాయం కాదు విజిలెన్సు కమిషనరు పదవికి హైకోర్టు జడ్జి స్టేటస్ వున్నవారు, యింటిగ్రిటీ వున్నవారు కావాలంటున్నారు అయితే రిటైరయ్యే ప్రతి చీఫ్ సెక్రటరీకి యీ

క్వాలిఫికేషన్సు వున్నాయనే ప్రభుత్వ అభిప్రాయమా ? ప్రతివ్యక్తి అర్హతలను పరిశీలన చేశారా ? ఏ పద్ధతిలో వేస్తున్నారు ?

శ్రీ జె వెంగళరావు —అర్హతలను పరిశీలన చేసి ఆయన పదవికి అర్హుడు అనుకున్న తరువాతనే ఈ నియామకం చేయడం జరిగింది

శ్రీ ఎం నాగిరెడ్డి —ఈ స్టేటుమెంటులో నం 4 లో పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో ఫినాన్షియల్ ఎడ్వయిజరు—ఛీఫ్ ఎకౌంట్స్ ఆఫీసరుగా కాంట్రాక్టు బేసిస్‌లో యిచ్చినట్లుగా ఉన్నది ఆ కాంట్రాక్టు బేసిస్ కూడా లేకుండా హామీ యిస్తారా ?

శ్రీ జె వెంగళరావు —ఎడ్వయిజర్సుగా తీసుకొనడానికి యిబ్బందిలేదు కృష్ణా, గోదావరి నీటి అగాదా ఉన్నది రిటైరు ఛీఫ్ ఇంజనీర్సును ఆ పర్టిక్యులర్ పర్పస్‌కోసం ఎడ్వయిజరుగా తీసుకున్నాము

శ్రీ డి వెంకటేశం —ఈ ఎనామలీస్ కంతటికీ మేము కారకులంకాము, ఎప్పుడో జరిగాయి అంటున్నారు ఎడ్మినిస్ట్రేటివు రిఫారమ్సు కమిటీ రికమెండేషన్సు హౌస్‌ముందుకు తెస్తారా అంటే అవసరంలేదు అన్నారు జరిగినవాటికి కారకులము కాదు అనేటప్పుడు ఆ రికమెండేషన్సు అయినా సభముందు పెట్టే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె వెంగళరావు —రికమెండేషన్సు హౌసుముందు పెడతాననే చెప్పాను అక్కడ చేసిన రికమెండేషన్సు యివ్వను అన్నాను కానీ సెంట్రలు గవర్నమెంటు చేసిన రికమెండేషన్సు, గవర్నమెంటు తీసుకున్నవి యీ సభముందు పెడతాను

శ్రీ డి వెంకటేశం —కమిటీ చేసే రికమెండేషన్సు పెట్టను అన్నారు కదా ..

శ్రీ జె వెంగళరావు —గవర్నమెంటుచేసే సిఫార్సులుకూడా సభముందు పెడతాను

శ్రీ ఎన్ వెంకటరత్నం —చాలా ఎక్స్‌పీరియన్సు సంపాదించిన ఉద్యోగస్థులు రిటైరవుతూ ఉంటారు రిటైరయిపోయిన తరువాతకూడా వారు బాగానే వుంటే వారు చనిపోయేవరకూ వారి ఎక్స్‌పీరియన్సు వృథా అవుతుంది కదా అందువల్ల యీ ఎక్స్‌టెన్షను, రీ ఎంప్లాయిమెంటు కాకుండా వారి అనుభవాన్ని వినియోగించుకోడానికి గవర్నమెంటు దగ్గర ఏమైనాపద్ధతులున్నాయా ?

Mr Speaker —It is a separate question

శ్రీ వి శ్రీకృష్ణ —విజిలెన్సు కమీషనరుకూ దీనికి సంబంధం లేదంటున్నారు రిటైర్డు ఆఫీసర్సు అనుభవం గలవారని ప్రభుత్వం యీ ప్రెడిషను పెట్టుకున్నదా ? ఈ ప్రెడిషను లేకుండానే ఎక్స్‌పీరియన్సు ఇంటిగ్రిటీ, కాపబిలిటీ కలవారు కావాలంటే ఎక్కడైనా దొరుకుతారు రిటైరు ఆఫీసర్సును ఎడ్వయిజర్సు కాంట్రాక్టు

బేసిస్ మీద దొడ్డిదోవన తీసుకోవడం జరుగుతున్నది ఈ ఫినాన్షియల్ ఎడ్వయిజరు-రామయ్యర్ గారు ఆ మధ్య యిచ్చిన గంగోపాధ్యాయ రిపోర్టులో వున్న వ్యక్తే దొడ్డిదోవన తెప్పించే మార్గం కూడా లేకుండా స్ట్రిక్ట్‌గా అబ్జర్వు చేస్తారా ? తప్పని సరిగా అవసరమై గొప్ప టాలెంటు వుంటే తప్ప—యీ దొడ్డిదోవన తీసుకు వచ్చేది కూడా ఆపుతారా ?

శ్రీ జె వెంగళరావు —శ్రీకృష్ణగారు చెప్పినదానితో నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాను గోదావరి, కృష్ణ జలాల పంపకానికి సంబంధించిన వివాదంలో తప్ప ప్రభుత్వం ఎడ్వయిజర్లను ఎక్కడా తీసుకోలేదు ఇప్పుడు పి డబ్ల్యు ఫైనాన్షియల్ ఎడ్వయిజరుగా కూడా శంకర గురుస్వామినే వేశాము బైటవారిని తీసుకోలేదు 8-50 a. m

శ్రీ వి శ్రీకృష్ణ —విజిలెన్స్ కమిషన్‌కు రిటైర్డ్ చీఫ్ సెక్రటరీలను వేస్తున్నారు రామయర్‌ను ఫైనాన్షియల్ ఎడ్వయిజరుగా వేశారు ఆయన లాప్సెస్ గురించి పి డబ్ల్యు సెక్రటరీ ఎంక్వైరీ రిపోర్టులోనే ఉంది

శ్రీ జె వెంగళరావు - ఇప్పుడు ఎక్కడ తీసుకున్నాం ? ఇప్పుడు ఆయన లేడు ఆయన వెళ్ళిపోయాడు

శ్రీ సి వి కె రావు —ముఖ్యమంత్రిగారు హామీఇస్తున్నారు ఇదివరలో చాలామంది ముఖ్యమంత్రులు హామీ యిచ్చారు కాని వయలేట్ చేస్తూవచ్చారు వారిని వేయడానికి చాలా ఎస్కేపిస్టు లైన్స్ ఉన్నాయి ఆశ్రితులకు వేస్తూ వుంటారు సాధారణంగా రిటైర్డ్ ఆఫీసర్లు ఆశ్రయిస్తూంటారు డజన్ల కొద్దీ కార్పొరేషన్లు, బోర్డులు పెడుతున్నారు కదా వాటినైనా వీరి బారినుండి తప్పిస్తారా ? అక్కడైనా ఈ రిటైరైన వారిని వేయకుండా చూస్తారా ?

శ్రీ జె వెంగళరావు —కార్పొరేషన్లకు ఇది వర్తించదు ఎవరిని కావాలంటే వారిని వేస్తూంటాము

Sri C V K Rao —So, he has come out in his truc colours

"CELL" ON THE WORKING OF I A S OFFICERS

622—

*4458 Q —Sri M Narayan Reddy (Bodhan) —Will hon the Chief Minister be pleased to state

(a) whether there is any cell or organization in the G A D charged with the task of evaluation and assessment of the performance and day to day work of the officers of All India Service working in the State, if so, the methods and principles adopted for this purpose,

(b) whether there is any criteria adopted and followed by the G A D in posting of the District Collectors and Heads of Departments, and

(c) whether the special needs and other characteristics of a particular district or Department are taken into account at the time of selecting the officers for posting in the above posts ?

Sri J Vengal Rao —(a) There is no cell, Sir The performance of All India Service officers is assessed by the authority superior to

them and recorded in their Personal Files The assessment covers a number of aspects like the officer's ability, integrity, initiative etc The reports are also reviewed by superior authorities

(b) & (c) —In considering posting of officers to Districts or Departments, many considerations are kept in view the nature of functions and responsibilities attached to the post, the officers ability and experience, their seniority etc The Chief Minister in consultation with the Chief Secretary finalises the posting orders

*Sri A Sreeramulu —Sir, most of the Collectors in the districts are junior I A S officers having about 30 or 35 years of age Does not Government consider it more desirable to have senior and more experienced officers at the district level because the problems are so complex and complicated that youngsters who lack experience are not able to tackle them So, will the Government post senior I A-S Officers in the districts and also give training to junior Officers in the Secretariat and other places ?

శ్రీ జె వెంగళరావు —శ్రీరాములుగారు చెప్పింది కొంతవరకు నిజమే కాని అంతా సరైనది కాదు, మనుష్యులమీద ఆధారపడి ఉంటుంది కొంతమంది జూనియర్ ఆఫీసర్లు కూడా కమిటెడ్ ఆఫీసర్లు ఉన్నారు బాగా పనిచేసేవారున్నారు కొంతమంది సీనియర్ ఆఫీసర్లలో కూడా లేజీగా ఉండేవారున్నారు అది ఆయా మనుష్యులమీద ఆధారపడి ఉంటుంది

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —డిపార్టుమెంటల్ హెడ్స్‌గా కలెక్టరు కేడరులో ఉన్న ఐ ఏ ఎస్ ఆఫీసర్లను వేస్తున్నారు వారికి ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన టెక్నికల్ నాలెడ్జి ఉండడం లేదు పైగా తరచు ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు డిపార్టుమెంటులో ఉండేవారికి ప్రమోషను ఇచ్చి డైరెక్టర్లుగా నియమిస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ జె వెంగళరావు —వారిలో ఎఫిషెంట్‌గా ఉన్నవారుంటే అవకాశం ఇస్తారు లేకపోతే ఐ ఎ ఎస్ వారిని వేస్తున్నారు

శ్రీ సి వి కె రావు —జూనియర్ ఆఫీసర్లలో కూడా కొంతమంది సమర్థులున్నారని ముఖ్యమంత్రిగారు అన్నారు అంటే కొంతమంది అసమర్థులు కూడా ఉన్నారని అర్థం అవుతుంది అటువంటి అసమర్థులు ఎక్కడ ఉన్నారో చెప్పగలరా ? పరిపాలనా సౌష్ఠవాన్ని కాపాడుతున్న ముఖ్యమంత్రిగారు అటువంటివారిపై ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ జె వెంగళరావు —సంఘంలోనే ఉన్నారు సమర్థులు, అసమర్థులు కలిసే పుట్టారు ఒకేచోట

శ్రీ సి వి కె రావు —అట్లా సమాధానం ఇస్తే ఎట్లాగ ? సమాధానం స్పష్టంగా చెప్పకుండా స్లిప్పరీగా చెబితే ఎట్లా ? జిల్లాలలో కొంతమంది అసమర్థులున్నారని వారు అంగీకరించినప్పుడు వారిపై ఏమి చర్య తీసుకున్నారని అడిగితే సంఘంలోనే ఉన్నారనేది సమాధానమా ?

మిస్టర్ స్పీకర్ —అది చెప్పడం కష్టం

శ్రీ సి వి కె రావు —వారు చెబుతున్నారు కదా అసలే ప్రతిపక్షం చాలా వీక్‌గా ఉంది. తమరు ప్రొటెక్టు చేయాలి

శ్రీ జె వెంగళరావు —సి వి కె రావు గారి వంటి వారుండగా వీక్‌గా ఎందుకుంటుంది? శ్రీ రాములుగారు అడిగిన దానికి చెప్పాను మంచివారు జూనియర్స్‌లోనూ ఉన్నారు, సీనియర్స్‌లో లేజీ వారున్నారు అని చెప్పాను

శ్రీ వంకా సత్యనారాయణ —ఐ ఏ ఎస్ వారంటే సర్వ రోగ నివారణ చేసే వైద్యులనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉంది వారివల్ల పరిపాలనలో చాలా స్టంబ్లింగు బ్లాక్ అవుతున్నది డిపార్టుమెంట్స్‌లో కూడా ఎఫిషెంట్ మీరన్నట్లుగా కమిటెడ్ వారున్నారు ఐ ఏ ఎస్ అంటే కాని ప్రభుత్వమునకు తృప్తి లేకపోతే వారికి ఐ ఏ ఎస్ కేడరు ఇప్పించి ఐనా ఎంకరేజి చేస్తారా? ఐ ఏ ఎస్ వారు మంత్రుల ఆర్డర్లను ఇంప్లిమెంట్ చేయడంలో కూడా అడ్డం తగులుతున్నారు దానికి మార్పు చేస్తారా?

శ్రీ జె వెంగళరావు —సర్వ రోగ నివారణ మీద మాకు నమ్మకంలేదు ఇతర డిపార్టుమెంటులలోనూ మంచివారున్నారు స్టేటు ఎడ్మినిస్ట్రేషన్ కేడరు ఒక దానిని పెట్టి అందులో 50 శాతం రెవెన్యూ నుంచి మిగతా 50 శాతం మిగిలిన డిపార్టుమెంట్సు నుంచి తీసుకోవాలనే ప్రపోజల్స్ ఉంది ఇంకా ఫైనలైజ్ కాలేదు

శ్రీ వి. నాగేశ్వరరావు —జిల్లాలలో అన్ని అధికారాలు ఐ ఏ ఎస్ వారికి ఇచ్చే బదులు డిపార్టుమెంటు అధికారులకే అధికారం ఇచ్చే యోచన ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ జె వెంగళరావు —జిల్లా లెవెల్‌లో కలెక్టరుకు అధికారాలున్నాయి ఐ. ఏ ఎస్ ఆఫీసర్లకు ఉన్నాయి

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) —ఇంతమంది ఐ ఏ ఎస్ ఆఫీసర్లు మనవద్ద ఉన్నారుకదా వారందరూ నిజంగా మనకు అవసరమా? కేంద్రానికి ఎందుకు పంపకూడదు ?

(జవాబు లేదు)

## SERVICE RULES FOR I A. S OFFICERS

623—

*4454 Q –Sri M Narayan Reddi (put by Sri D Venkatesham),- Will hon the Chief Minister be pleased to state

Whether the State Government have taken up with the Central Government the modification of the Service rules governing the All India Services and entrustment of powers to State Government to suspend them ?

Sri J Vengal Rao —Under Rule 3 of the All India Services (Discipline & Appeal) Rules, 1969 the State Governments are competant to place All India Services Officers borne on their respective cadres under suspension without approval of the Central Government.

శ్రీ డి వెంకటేశం —ఈ సర్వీసెస్‌ను రిక్రూట్ చేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు తీసుకుంటున్నారా? వారిపై ఏమైనా చర్య తీసుకోవాలంటే కేంద్రం అనుమతి తీసుకుంటున్నారా? ఇప్పుడు ఏ పద్ధతి అవలంబిస్తున్నారు?

శ్రీ జె వెంగళరావు —సస్పెన్షను చేయవచ్చునా అని అడిగితే ఆ అధికారం మనకు ఉందని చెప్పాను

శ్రీ వి శ్రీకృష్ణ —రాజ్యాంగంలో డిక్లేర్ చేసిన ఆబ్జెక్టివ్స్ మన ప్లాన్ ఆబ్జెక్టివ్స్ ఉమలు కావడానికి, ఎటువంటి సాబటేజి లేకుండా జరగడానికి హాటిలో కమిటెడ్ దృక్పథం కలిగి ఉండాలనే క్వాలిఫికేషన్ పరిగణిస్తారా?

శ్రీ జె వెంగళరావు —ఇంకా ఆలోచనలో ఉంది.

## I A S CANDIDATES SELECTED FROM A P

624 –

*3341 Q —Sri C V K Rao – Will hon the Chief Minister be pleased to state

(a) No of I A S candidates selected each year from Andhra Pradesh during 1967 to 1973, and

(b) whether any steps are being taken to give training and assistance to the candidates appearing for I A S from Andhra Pradesh State to improve their qualitative standards, if so, the details of the same?

Sri J Vengal Rao —(a) In all 31 candidates were selected from A, P during the year 1967 to 1973 on the basis of competitive examination held for IAS etc services The year-wise break-up is given below,

| Year | | No selected. |
|---|---|---|
| 1967 | .. | 6 |
| 1968 | . | 4 |
| 1969 | | 3 |
| 1970 | .. | 5 |
| 1971 | | 3 |
| 1972 | | 7 |
| 1973 | | 8 |

(b) Yes Sir It has been found that talented University graduates of this State compete for the IAS & other servcies for which recruitment is made by the UPSC on the basis of combined competitive Examination. A scheme of coaching for students who wish to appear at the competitive examinations conducted by UPSC has been prepared The Andhra, Sri Venkateshwara and Osmania Universities are coaching students aspiring to appear for the competitive examinations conducted by UPSC each year. A special grant of Rs 10 000 has been sanctioned by the Government to be paid to each of the Universities in this State,

శ్రీ సి వి కె రావు —1972 లో 7 గురు సెలెక్టు అయినారు 1973 లో ముగ్గురు సెలెక్టు అయినారు ముగ్గురికి పడిపోయింది సంఖ్య దానికి కారణాలు ఏమిటి అని ముఖ్యమంత్రిగారు పరిశీలించారా? పరిపాలనలో అనుభవం ఉన్న ముఖ్యమంత్రిగారు ఐ ఎ యస్ కి సెలెక్టు కావలసిన మనిషికి ఎటువంటి మనస్తత్వం దృక్పథం ఉండాలో చెప్పగలరా? 9 00 a m

శ్రీ జె వెంగళరావు —అసలు ప్రశ్న ఏమిటి? ఉప ప్రశ్న ఏమిటి? తమరే చెప్పాలి జవాబు

శ్రీ సి వి కె. రావు —నేను ఎంత అడిగినా చెప్పలేని విషయాలు కొన్ని ఉండవచ్చు కాని 1972 లో ఏడుగురు సెలెక్టు అయితే 1973 కి వచ్చేసరికి అది ముగ్గురకు ఎందుకు పడిపోయిందని పరిశీలన చేయడం జరిగిందా?

శ్రీ జె వెంగళరావు — దానినిబట్టి మన విద్యార్థుల స్టాండర్డు అర్థం ఔతుంది

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి — ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం నుంచి ఐ ఎ యస్ కి ఎంపిక అయిన వ్యక్తులు చాలా తక్కువగా ఉన్నారు దానికి కారణం ఏమిటి? మన మూడు యూనివర్సిటీలు ఐ ఎ యస్ కి పోయే వారికి శిక్షణ యిస్తున్నారు దానికి గాను ప్రభుత్వం 10 వేల రూపాయలు గ్రాంటు యిస్తున్నది సంవత్సరానికి ఎంతమంది విద్యార్థులకు శిక్షణ యిస్తున్నారు? ఎంతమంది పాసయినారు, వివరాలు చెప్పగలరా?

శ్రీ జె వెంగళరావు —పాసయినవారి వివరాలు చెప్పాను అపియరు అయినవారి సంఖ్య ట్రెయినింగు యిస్తున్నవారి సంఖ్య చెప్పమంటే చెబుతాను శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ 1971–72 లో 45 మంది కోచింగ్ కోసం అప్లయి చేశారు అందులో అడ్మిటు అయినవారు 37 మంది క్లాసెస్ కు అటెండు అయిన వారు ఏడుగురు మాత్రమే 30 మంది డ్రాప్ అయినారు ఉస్మానియా యూనివర్సిటీ 1970 లో 25 మంది అప్లయి చేస్తే 10 మందిని అడ్మిటు చేసుకుంటే ఆరుగురు మాత్రమే అటెండ్ అయినారు 1971 లో 58 మంది అప్లయి చేస్తే 24 మందిని అడ్మిటు చేసుకుంటే 10 మంది మాత్రమే అటెండు అయినారు, అందువల్ల అప్లయి చేసిన వారి సంఖ్యలో క్లాసెస్ కి అటెండు అయినవారు తక్కువగానే ఉన్నారు. ఇంటరెస్టు కనిపించలేదు ఎందుచేతనో.

శ్రీ సి దాస్ (సత్యవీడు) —హరిజనులు గిరిజనులు అపియరు అయిన వారు ఎంతమంది? పాసయినవారు ఎంతమంది?

శ్రీ జె వెంగళరావు ,— ఆ ఫిగరు లేదు

శ్రీ పి సాంబశివరాజు (గజపతినగరం) —వారిలో ఆంధ్రప్రదేశ్ లో ఎంతమంది పనిచేస్తున్నారు తక్కిన తెలుగు వారిని ఇక్కడకు రప్పిస్తారా?

శ్రీ జె వెంగళరావు —31 మందిలో 17 మంది అలాట్ అయినారు. మనకు ఐ ఎ యస్ స్ట్రెంగ్తు తక్కువగా ఉంది కనుక మిగతా రాష్ట్రాలలో ఉండే తెలుగు వారిని అలాట్ చేస్తే బాగుంటుందని వ్రాశాము,

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) — తెలివితేటలున్నప్పటికి కూడ షెడ్యూల్డ్ కాస్ట్స్ డబ్బులేక యూనివర్శిటీలలో ఆ కోర్సు చదవలేకుండా ఉన్నారు వారికి స్కాలర్ షిప్స్ యిచ్చి యూనివర్శిటీలలో ట్రెయినింగు యిప్పించే ఫెసిలిటీస్ ప్రభుత్వం క్రియేట్ చేస్తుందా ?

శ్రీ జె వెంగళరావు — ప్రభాకరరావు గారు చెప్పిన కారణం ఉంది వారి సూచన గవర్నమెంటు కన్సిడరేషనులో ఉంది

శ్రీమతి జె ఈశ్వరీబాయి — షెడ్యూల్డ్ కాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రయిబ్స్ ఎంతమంది అప్లయి చేశారో తెలియదని ముఖ్యమంత్రి గారు యిప్పుడే శలవిచ్చారు అది కనుక్కొని చెప్పాలి ఇక్కడ ఉండే ఆఫీసర్సులో బయటనుంచి వచ్చినవారు ఎంతమంది? ఆంధ్రనుంచి వచ్చినవారు ఎంతమంది ? తెలంగాణా వారు ఎంత మంది ?

శ్రీ జె వెంగళరావు — ఐ ఏ యస్ కి తెలంగాణా, ఆంధ్ర, బయటి వారు అనేది లేదు అది ఆలిండియా సర్వీసెస్

శ్రీ డి వెంకటేశం — అధ్యక్షా, ఆలిండియా సర్వీసెస్ అని ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు మన విద్యావిధానంలో తెలుగు బోధనా భాషగా రుద్దుతున్నారు అలాంటప్పుడు మన రీజియన్ నుంచి ఐ ఏ యస్. కి పోయే అవకాశం ఉందా ? లేకపోతే అవసరం లేదనుకున్నారా, మానుకుంటున్నారా ? ఏమి సదుపాయాలు కలుగచేస్తున్నారు ?

శ్రీ జె వెంగళరావు — చెప్పాను యూనివర్శిటీలో కోచింగ్ కోసం గ్రాంట్సు యిచ్చాము ప్రభాకరరావు గారు శలవిచ్చినట్లు స్టైయిపెండు యివ్వాలని ఆలోచిస్తున్నాం

Sri A Sriramulu —The Chief Minister has very light heartedly dismissed that the number selected from Andhra is very less He said that the standard are low I want to know whether it does any credit to the Government and whether it enhances the prestige of the Educational Institutions? Is it a matter where the Chief Minister has to be so recalcitrant ?

శ్రీ జె వెంగళరావు — నేను చాలా బాధపడుతూనే చెప్పాను దానికి కారణం మనం యాజిటేషనులో యిన్వాల్వ్ చేసిన బాధ్యత మన అందరిమీద ఉంది

శ్రీ డి వెంకటేశం — పాయింట్ ఆఫ్ ఆర్డర్ విద్యావిధానం లోపభూయిష్టంగా ఉందని ఒప్పుకోడానికి బదులుగా యాజిటేషన్ కారణంగా ఎవేసివ్ గా చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ — ఎవేసివ్ ఏమీ లేదు క్లియరుగా ఉంది

* శ్రీ ఎ శ్రీరాములు — యాజిటేషనులో వారిని దించి బెనిఫిట్ అయిన మిత్రులు అక్కడ యిక్కడ ఉన్నారు

శ్రీ వంకా సత్యనారాయణ — ఇది చాలా సీరియస్ మేటరు మన రాష్ట్రానికి సంబంధించినది ఐ ఎ ఎస్ కోర్సు చదివిన షెడ్యూల్డ్ కాస్ట్స వారికి స్కాలర్‌షిప్స్ స్టైపెండ్సు యివ్వడం అనే సమస్య కాకుండా ఇతర రాష్ట్రాల వారి కంటె మనవారు ఏమీ టేలెంట్‌లో వెనుకబడిన వారు కారు అనేక ఫీల్డ్స్‌లో ముందున్నవారు వారికి ఉత్సాహం జనరేటు చేయడానికి గవర్నమెంటు తీసుకుబోయే స్టెప్స్ ఏమిటి ?

శ్రీ జె వెంగళరావు — వారు చెప్పిన దానిలో నాకు భేదాభిప్రాయం లేదు ఎక్కువమంది రావడానికి ఏమి చేయాలి, రాకపోవడానికి కారణం ఏమిటి అనేది ప్రభుత్వ ఆలోచనలో ఉంది

శ్రీ సి వి కె రావు — మూడు యూనివర్శిటీలలో 1971 నుంచి 72 వరకు ఎంతమంది అపియరైనారు, ఎంతమంది పాసైనారు చెప్పగలరా ?

శ్రీ జె వెంగళరావు — ఆ ఇన్ఫర్మేషను లేదు ఎందుకోసం ఇన్సెంటివ్ తగ్గిపోయిందని మిత్రులు అడిగారు లెక్చరర్ పని చేసుకుంటే జీతాలు బాగా వస్తున్నవి అందువల్ల ఐ ఎ ఎస్ వెళ్లడానికి యిన్సెంటివ్ తగ్గిపోయింది

Sri C V K Rao —The Second part of the question called for that information He should have got the information for the second part "Whether any steps are being taken to give training and assistance to the candidates appearing for I A S from Andhra Pradesh State to improve their qualitative standards ? If so, the details ' He says there is no information

శ్రీ జె వెంగళరావు — అది ఆయన మనస్సులో ఉంది కాని కాగితం మీద లేదు కాగితం మీద ఉన్నంతవరకు చెప్పాను.

Sri C V K Rao —Will he furnish that information tomorrow to the House ?

(No answer)

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) — యు పి ఎస్ సి చైర్మన్, 9 10 a m
మెంబర్స్ పేర్లు చెబుతారా ?

శ్రీ జె వెంగళరావు — ఇప్పుడు నా దగ్గర లేదు కావాలంటే తెప్పిస్తాను

శ్రీ కోన ప్రభాకరరావు — కాంపోజిషన్ ఆఫ్ యు పి ఎస్ సి కి సెలక్షన్ ఆఫ్ కాండిడేట్స్‌కి సంబంధం వున్నదా అనేది తెలుసుకోవాలి ?

శ్రీ జె వెంగళరావు — చాలా అన్యాయమైన రిమార్కు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — ఐ ఏ ఎస్ , ఐ పి యస్ , ఆల్ ఇండియా కేడర్స్ అన్నారు తెలుగు మీడియమ్‌లో బి ఏ చదివిన తరువాత ఆల్ ఇండియా కేడర్‌లో ఎట్లా ఫిట్ ఇన్ అవుతారో ఆలోచించారా ? మన స్టేటులో తప్ప ఇంకొక చోట అటువంటి వారికి ప్రాస్పెక్టస్ లేవనేది గుర్తించారా ?

శ్రీ జె వెంగళరావు — వారు చెప్పినది కొద్దిగా ఆలోచించవలసినదే, రీజినల్ లాంగ్వేజెస్‌లో పరీక్షలు పెట్టాలని అడుగుతున్నాము మెరిట్

స్టూడెంట్సుకు ఇంగ్లీషు సెక్షన్సుని ఓపెన్ చెయాలని ఆలోచిస్తున్నాము ఆ లోపం మన స్టూడెంట్సుకు జరగకుండా చూడాలనే మన ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది

### MURDERS IN GUNFOUNDRY AND CITY HOTEL, HYDERABAD

625—

*3218 Q —Smt J Eshwari Bai —Will hon the Chief Minister be pleased to state

(a) whether the culprits, involved in the murders of the former City Police Commissioner Mr Rustumji in Gunfoundry and Mr Hari Prashad Proprietor, Ashoka Hotel Karimnagar in a city Hotel during October, 1973 have been traced, and

(b) if not, the steps taken by the Government to apprehend the culprits?

Sri J Vengal Rao —(a) No, Sir

(b) Despite sustained investigations made in both the cases, no clue is available about the accused so far

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఇంతవరకు జరగకపోవడానికి పోలీసు ఏమి చేస్తున్నది? పోలీసు కుక్కలనుకూడ పెంచుతున్నారు కదా

శ్రీ జె వెంగళరావు — పోలీసు కుక్కలకు కూడ దొరకని తెలివైన దొంగలు వారు

### LEGISLATORS DETAINED UNDER M I S A

626—

*3277 Q —Sri C V K Rao —Will hon the Chief Minister be pleased to state

(a) whether any legislators were detained under Maintenance of Internal Security Act before the proclamation of President s Rule in the State

(b) if so, the names of legislators,

(c) the reasons for their detention, and

(d) when they were released and by what persons?

Sri J Vengala Rao —(a) Yes

(b) Sarvasri

1 N Srinivasulu Reddy,
2 G Latchanna,
3 Jupudi Yagnanarayana,
4 A Sreeramulu,
5 C V K Rao,
6. M V S Subba Raju,
7. N. Venkataratnam,
8 Kudipudi Prabhakara Rao,
9. Vasantha Nageswara Rao and
10. T Ranga Reddy

(c) They were detained for acting in a manner prejudicial to the maintenance of Public order

(d) Sarvasri

1 N Sreenivasul Reddy was released on 24-1-1973 by an order of High Court of Andhra Pradesh

2 G Latchanna—released on 22 1-1973 by an order of High Court of Andhra Pradesh

3 Jupudi Yagnananarayana—released on 31-1-1973 by an order of the High Court of Andhra Pradesh

4 A Sreeramulu—released on 31-1-1973

5 C V K Rao—released on 25-1-1973 by an order of the High Court of Andhra Pradesh

6 M V S Subba Raju—released by Government on 20-1-1973

7 M Venkataratnam—released on 31-1-1973 by an order of High Court of Andhra Pradesh

8 Kudupudi Prabhakara Rao—released by Government on 16-1-1973

9 Vasantha Nageswara Rao—released on 31-1-1973 by an Order of High Conrt of Andhra Pradesh, and

10 T Ranga Reddy—released by Government on 6-2-1973

Sri C V K Rao -Who was the Chief Minister at that time and what happened to his fate?

శ్రీ వెంగళరావు —పాప్యులర్ గవర్నమెంటు టైములో కొంతమంది అరెస్ట్ అయినారు ప్రెసిడెన్షియల్ రూల్ లో కొంతమంది అరెస్టు అయినారు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —ఈ పేర్లలో కుడిపూడి ప్రభాకర రావుగారు, వసంత నాగేశ్వరరావుగారు కాంగ్రెసు పార్టీనుంచి సస్పెండు అయినారు మిగతావారు కాంగ్రెసు కాదు కాంగ్రెసుపార్టీకి వ్యతిరేకు లయినవారినే మీసా క్రింద ఎందుకు అరెస్టు చేయాలి? మిగతావారిని ఎందుకు అరెస్టు చేయలేదు

శ్రీ జె వెంగళరావు —అప్పుడున్న పరిస్థితిలో కాంగ్రెసు అని కాదు శాంతికి భంగకరంగా ప్రవర్తించినవారిని అరెస్టు చేశారు శాంతియుతంగా ప్రవర్తించినవారిని ఎట్లా అరెస్టు చేస్తారు!

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి — కాంగ్రెసువాదులు శాంతి భద్రతలకు భంగకరంగా ప్రవర్తించలేదా? ప్రభుత్వంవారు ఎందుకు పక్షపాతంతో ప్రవర్తించారు?

శ్రీ జె వెంగళరావు —వసంత నాగేశ్వరరావు, కుడిపూడి ప్రభాకర రావుగార్లు కాంగ్రెసువారు కాదని ఎవరు అన్నారు?

శ్రీ వంకా సత్యనారాయణ —రివల్యూషన్ అని అనినా అనకపోయినా ప్రజలను రెచ్చగొట్టినవారిలో సభ్యులు వున్నారు మంత్రులయినవారు, కూడా

వున్నారు మంత్రులను ఎందుకు అరెస్టు చేయలేదు ? ఆస్థులను దాచివేయాలని ప్రభుత్వమును కూలదోయాలని అశాంతిని రేకెత్తించడానికి ప్రకటనలు చేశారు ఏ ఒక్క మంత్రిని అరెస్టు చేయలేదు, వారి భావాల ప్రభావము ప్రజలపైన వుంది, ఆ మంత్రులయినవారు ఎవరయితేఉన్నారో వారిపైన ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ జె వెంగళరావు —అప్పటి ప్రభుత్వానికి వారినుంచి ప్రమాదము లేదనుకొన్నారు ప్రమాదమనుకొన్నవారిని అరెస్టు చేశారు

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — ముఖ్యమంత్రిగారు చదివిన లిస్టులో నేనుకూడ ఒక బాధితుణ్ణి మా మీద మైస్రిమా ఫీసీ కేసుకూడ ప్రూవ్ చేయలేక పోయారు 10 రోజులు జైలులో వుంచినతరువాత చివరకు ఇంటికి పంపించారు ఇంటర్నల్ సెక్యూరిటీ ఆక్టుక్రింద నిర్బంధము చేయడము తప్పు అని ప్రూవ్ అయినది ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి లీగల్‌నాలెడ్జి వున్నవారు తెలిసివుండికూడ వారు మమ్ములను డిటెన్షన్‌లో పెట్టారు. అటువంటి అక్రమాన్ని చేసినందుకు వారిమీద ఈనాడు చర్య తీసుకొనడానికి యీ సభకు అధికారము వున్నదా ?

శ్రీ జె వెంగళరావు —అదేమీ లేదు మీసా క్రింద అరెస్ట్ చేసినపుడు ప్రూవ్ చేయవలసిన అవసరము లేదు ఆ పర్టిక్యులర్ సిచ్యుయేషన్‌ని ఎవాయిడ్ చెయడానికి ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చును తరువాత వారిని విడుదల చేయవచ్చును

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు —ఇంటర్నల్ సెక్యూరిటీ ఆక్టుక్రింద అరెస్ట్ చేయడానికి వారికి హక్కు లేదు తెలిసి, బాధ్యతకల వ్యక్తి చేసినపుడు అటువంటి వ్యక్తిమీద చర్య ఎందుకు తీసుకొనకూడదు ?

శ్రీ పి సన్యాసిరావు (విశాఖపట్నం-II) —ఏ నాయకులైనవారు ప్రత్యేకాంధ్ర రాష్ట్రి ఉద్యమములో ముందు వుండి అశాంతిని రెచ్చకొట్టారో ఆ పెద్దలకు యిప్పుడు వెంగళరావుగారు ప్రొమోషన్స్ యిచ్చారు వారి పార్టీలోనే వుండి, నాయకులు చెప్పినట్లు చేసినవారిని డిటెన్షన్‌లో పెట్టారు అశాంతిని రెచ్చగొట్టిన పెద్దవారికి ప్రొమోషన్స్ యివ్వడం ధర్మమని వారు అనుకొంటున్నారా ?

శ్రీ జె వెంగళరావు —అది మా సంగతి వారికెందుకు ?

శ్రీ పి సన్యాసిరావు —తెలుగుజాతి అంతా ఒక్కటిగా వుండడానికి ఖచ్చితముగా పని చేస్తానని వెంగళరావుగారన్నారు కాని తెలుగుజాతిని చీల్చడానికి అన్నివిధాల ప్రయత్నము చేసిన పెద్దవారికి ప్రొమోషన్స్ యివ్వడం ఏమి ధర్మము ?

శ్రీ జె వెంగళరావు —వారంతా ఇప్పుడు తెలుగుజాతి ఒక్కటిగా ఉండడానికి ప్రయత్నము చేస్తున్నారు వారికన్న ఎక్కువ పట్టుదలగా వున్నారు

శ్రీ సి. వి కె రావు —ప్రజలు ఆందోళన పడుతున్న సందర్భములో మేముకూడ పడ్డాము సుబ్బారెడ్డిగారు, సుబ్బారాయుడుగారు, బసిరెడ్డిగారు,

కృష్ణమూర్తి నాయుడుగారు నాతోనే వున్నారు నాకంటె ఎక్కువ అల్లరి చేశారు చాల ఆందోళనకు కారకులైనారు వారిని ఇప్పుడు ప్రొమోట్ చేశారు కారణం చెబుతారా ?

శ్రీ జె వెంగళరావు —వారు అల్లరి చేసినా ఒకప్పుడు కంట్రోల్ అయినారు సి వి కె రావుగారు అన్ కంట్రోలబుల్

ACTION TAKEN AGAINST THE FORMER COLLECTOR, WEST GODAVARI

627—

*3604 Q—Smt J Eshwari Bai —Will hon the Chief Minister be pleased to state

(a) Whether any action has been taken against Mr Govindarajan a former Collector, West Godavari, and

(b) The charges levelled against him and the stage at which the investigation stands?

Sri J Vengala Rao —(a) & (b) The matter is under active consideration of Government It is not desirable to disclose in the public interest the details of the charges and also the present stage of the case

శ్రీ డి వెంకటేశం —అధ్యక్షా, చెప్పడము నాట్ అడ్వైజబుల్ అన్నారు కనీసము ఆ ఆఫీసరు సస్పెన్షన్‌లో వున్నారా ? లీవ్‌లో వున్నారో చెబుతారా ?

శ్రీ జె వెంగళరావు —మరల అడగమంటే క్రాస్ ఎగ్జామినేషన్ చేయుట మన్నమాట యాక్టివ్ కన్సిడరేషన్‌లో వుంది గవర్నమెంటు చర్య తీసుకొంటుందని మనవి చేస్తున్నాను

Sri D Venkatesham —I am not questioning your action There are several allegations made against this officer regarding misappropriation of so many lakhs of rupees What is the position now ? Is he under suspension or on duty ?

శ్రీ జె వెంగళరావు —ఆయన లీవ్‌లో లేరు సెంట్రల్ గవర్నమెంటు ఆర్డర్ వచ్చే వరకు he is on waiting ఆయన లీవ్ ఎక్స్‌టెండ్ చేయలేదు గవర్నమెంటు ఆఫ్ ఇండియా పెర్మిషన్ రావాలి అంతవరకు వెయిటింగ్‌లో పెట్టాము

శ్రీమతి జె ఈశ్వరిబాయి —ఆయనమీద ఎన్నో చార్జెస్ వున్నవనేది తెలుసు ఆయన లీవ్ ఎక్స్‌టెండ్ చేయలేదు ప్రభుత్వము ఎన్ని రోజులు తీసుకొంటుంది ఇటువంటివి ఇక్కడ ప్రతిరోజూ వస్తూనే వున్నాయి వారు చేసిన కరప్షన్ యాక్షను ప్రూఫ్ అయిన తరువాత ఎందుకు ముందుకు ప్రొసీడ్ కాలేదు, ముఖ్యమంత్రి చెప్పేది క్లియర్‌గా లేదు సస్పెండ్ చేశారా ? ఎంక్వయిరీ జరుగుతున్నదా ? వారు స్పష్టముగా చెప్పాలి.

శ్రీ జె వెంగళరావు —గవర్నమెంటు గట్టి చర్య తీసుకొంటుంది ఆయన పైన ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడానికి గవర్నమెంటు ఆఫ్ ఇండియా పెర్మిషన్ తీసుకోవాలి. దానికోసము వెయిట్ చేస్తున్నాము.

శ్రీ డి వెంకటేశం — సస్పెండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వపర్మిషన్ పొందవలసిన అవసరమువేమి వుంది? రాష్ట్ర ప్రభుత్వానికి వున్న అధికారముదృష్ట్యా వారిని వెంటనే సస్పెండ్ చేయాలి

శ్రీ జె వెంగళరావు — సస్పెన్షన్ కాదు ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడానికి గవర్నమెంటు ఆఫ్ ఇండియా పెర్మిషన్ కొరకు వెయిట్ చేస్తున్నాము మిగతా వాటికి పెర్మిషన్ అక్కరలేదు

శ్రీ వంకా సత్యనారాయణ — ప్రైమా ఫేసీ కేస్ వున్నపుడు రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముయొక్క పర్మిషన్ తీసుకోవాలా ?

శ్రీ జె వెంగళరావు — ప్రాసిక్యూషన్ కోసము పర్మిషన్ తీసుకోవాలి

9 20 a m శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి — ప్రాసిక్యూషన్ లాంచ్ చేసే ముందు ఎందుకు సస్పెండ్ చేయలేదు ? ప్రాసిక్యూషన్ జరిపి ఎందుకు రాటిఫికేషన్ కోసం ఢిల్లీ వ్రాయకూడదు ? అంతేగాక అంతరంగిక భద్రతా చట్టం ఉపయోగించవచ్చును కదా ? కారులో ఏప వస్తువులు దొరికాయి ?

శ్రీ జె వెంగళరావు — ప్రాసిక్యూషన్ లాంచ్ చేయబోతున్నప్పుడు ఆ డిటైల్స్ ఇవ్వడం మంచిది కాదు ప్రాసిక్యూషన్ లాంచ్ చేసిన మరుక్షణం మిగిలిన కార్యక్రమం అంతా జరుగుతుంది

శ్రీ యమ్ ఓంకార్ — ఈ విషయంలో బలమైన వదంతులు వున్నాయి ఈ కేసును హుషప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది పట్టుబడిన వెంటనే ఎందుకు సస్పెండ్ చేయలేదు ? సస్పెన్షన్ వేరు ప్రాసిక్యూషన్ వేరు మంత్రిగారు ప్రాసిక్యూషన్‌కు సమాధానం చెబుతున్నారు కాని సస్పెన్షన్ గురించి ఎందుకు చెప్పరు ? ఈ విషయంలో ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తున్నదనే విషయం వాస్తవం కాదా ?

శ్రీ జె వెంగళరావు — ఏమీ కాదు

శ్రీ యమ్ ఓంకార్ — మరి ఎందుకు సస్పెండ్ చేయలేదు ?

( సమాధానం లేదు )

శ్రీ వి శ్రీకృష్ణ — ప్రాసిక్యూటు చేయడానికి కేంద్ర ప్రభుత్వ పర్మిషన్ కోసం ఆగినా, ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడానికి తగిన కారణాలు పైకి వ్రాసినప్పుడు ఈ లోపుగా ఆ ఆఫీసర్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదు ?

శ్రీ జె వెంగళరావు — అది కూడా జరుగుతుంది ఇందులో ఎవరిపై పక్షపాతం లేదు దేవుడు ఎదురు వచ్చినా ప్రభుత్వం వెనుకాడదు

శ్రీ డి వెంకటేశం — పట్టుబడిన మరుసటిరోజే లీవ్ పెడితే దానిని అంగీకరించారు ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడానికి పర్మిషన్ అడిగారు అటువంటప్పుడు లీవ్ ఎందుకు గ్రాంట్ చేశారు ? ఎందుకు సస్పెండ్ చేయలేదు ?

శ్రీ జె వెంగళరావు —విజిలెన్స్ కమీషన్ రిపోర్టు వచ్చేవరకూ లీవ్ ఇచ్చాము. తరువాత లీవ్ గ్రాంటు చేయలేదు హి ఈజ్ ఆన్ వెయిటింగ్ అని చెప్పాను లీవ్ కూడా ఇవ్వలేదు

శ్రీ సి వి కె రావు —ఇది చాలా సీరియస్ విషయం కదా ఇటువంటివి చాలా జరుగుతూనే వుంటాయి ఇటువంటి వి యాల్లో ప్రభుత్వం నీళ్లు నములుతూ ఎందుకు కూర్చుంది? ఈ కేసు గురించి కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు తెలియ చేశారు? కేంద్రం ఏమి సమాధానం ఇచ్చింది?

శ్రీ జె వెంగళరావు — ప్రభుత్వం నీళ్లు నమలటం లేదు గట్టిగానే వుంది

Sri Syed Hasan (Charminar) Having received the preliminary report from the A C B, may I know whether any prima facie case has been established against the Officer or not? If a case has been established, what is the hurdle? Was it because he is an IAS Officer, that the Govt of India had to be approached for suspension

శ్రీ జె వెంగళరావు —సస్పెన్షన్ కు అప్రోచ్ కానక్కరలేదు ప్రాసిక్యూషన్ కోసం అప్రోచ్ అయ్యాము చార్జెస్ అన్నీ రెడిగా వున్నాయి తొందరగా యాక్షన్ తీసుకుంటాము

శ్రీ ఎన్ వెంకటరత్నం —ఎలిగేషన్స్‌ను సభ్యులకు చెప్పటానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ జె వెంగళరావు —అవన్నీ ప్రాసిక్యూషన్‌లో చార్జెస్ క్రింద వస్తాయి కనుక చెప్పటానికి వీలులేదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —ముఖ్యమంత్రిగారు ఆయన సస్పెన్షన్‌లో లేడు, లీవ్ కూడా ఎక్స్‌టెండ్ చేయలేదు అని చెబుతున్నారు మరి ఆయన ఎక్కడ వున్నాడు? ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరారా?

శ్రీ జె వెంగళరావు —కోరాము అని అయిదుసార్లు చెప్పాను

శ్రీ వి సత్యనారాయణ — ఐ ఏ ఎస్ ఆఫీసర్ ఇటువంటి పని చేస్తే సస్పెండ్ చేయలేదు కేసు పెండింగ్‌లో వుంది దీనికి స్టేట్‌లో మొత్తం ఐ ఏ ఎస్ ఆఫీసర్స్ అంతా తేల్చకుండా వుండటానికి ప్రెషర్ తెస్తున్నారని, సాబటేజ్ చేయటానికి ప్రయత్నిస్తున్నారని ఇన్ఫర్మేషన్ వారి ప్రెషర్‌కు లొంగకుండా న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు ఎట్టి ఆలస్యం చెయ్యకుండా తొందరగా చర్యలు తీసుకుంటారా? ఆలస్యం అయిన కొద్దీ అనుమానాలు ఎక్కువ అవుతున్నాయి

శ్రీ జె వెంగళరావు — వారిని ప్రొటెక్ట్ చేయడానికి ఏ ఐ ఏ ఎస్ ఆఫీసరూ ప్రయత్నించడంలేదు వారిపై వెంటనే చర్య తీసుకోటానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది

శ్రీ వి సత్యనారాయణ — వారు ఎవరూ అలా ప్రయత్నించడం లేదని అంటున్నారు కాని ఐ ఏ ఎస్ ఆఫీసర్స్ ఆయన ఫేవర్ గా పని చేస్తున్నారనేది ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్

శ్రీ జె వెంగళరావు —అలాంటి రిపోర్టు మీ దగ్గర వుంటే నాకు అంద చేయండి

శ్రీమతి జె ఈశ్వరీబాయి — కేంద్రమునకు ఎన్ని లెటర్స్ వ్రాశారు? ఎప్పుడు వ్రాశారు కారులో ఏమి దొరికాయని అడిగితే సమాధానమెందుకు చెప్పరు? చెప్పడానికి సిగ్గుగా వుందా?

శ్రీ జె వెంగళరావు —నా కెందుకు సిగ్గు చేసింది ఒకరు అడిగేది ఒకరు మధ్య నా కెందుకు సిగ్గు

శ్రీ యమ్ ఓంకార్ — రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన కేసులలో ఇంతకు ముందు ఇటువంటి జాప్యం ఎప్పుడయినా జరిగిందా?

శ్రీ జె వెంగళరావు — జాప్యం ఏమీ లేదండి ఇవన్నీ ప్రాసిక్యూషన్ కు ఎడాప్టు చేసి తీరాలి లేకపోతే లిగల్ గా స్టాండ్ కావు కాబట్టి ఆ స్టెప్స్ తీసుకుంటున్నాము

శ్రీ డి వెంకటేశం — ముఖ్యమంత్రిగారు అడిగేది ఒకరు చేసింది ఒకరు, మధ్య నాకెందుకు సిగ్గు అన్నారు ఎలిగేషన్స్ ఏమిటి అంటే సమాధానం చెప్పడం లేదు. సీనియర్ ఐ ఏ ఎస్ ఆఫీసర్స్ ప్రొటెక్టు చేస్తున్నారా అని వంకా సత్యనారాయణగారు అడిగితే లేదంటున్నారు డైరెక్టర్ ఆఫ్ యాంటి కరప్షన్ వారు హౌస్ సర్చ్ చేస్తామంటే అందుకు సి ఎస్ గారు పర్మిషన్ ఇవ్వలేదు ఇలాంటి విషయాలు అనేకం వున్నాయి ముఖ్యమంత్రిగారు ఎవేజివ్ సమాధానం ఇస్తే ఎట్లా? వారిపై పెట్టబడిన చార్జెస్ ఏమిటో చెప్పండి. మాకు రిపోర్టు ఇవ్వకపోతే ఇక్కడ మేమెందుకు?

శ్రీ జె వెంగళరావు — రిపోర్టు లేకపోయినా మీరు కథలు చెబుతున్నారు ఇప్పటి పరిస్థితులలో ఆ వివరాలు చెప్పడం మంచిది కాదు

## AUTO RICKSHAW CO-OPERATIVE SOCIETIES FOR HARIJANS

628—

*3964 Q —Sri G Bhupathi (Neralla) —Will the hon Minister for Co-operation be pleased to state

(a) whether there is any proposal to set up Auto Rickshaw Co-operative Societies for Harijans in the State , and

(b) if so the particulars of the places where these Co-operative Societies will be started and the benefits that will accrue to the members of those Co-operative Societies therefrom be placed on the Table of the House?

The Minister for Co-operation (Sri B Subba Rao) —(a) Auto Rickshaw Co-operative Societies are not organised on the basis of the community There are already harijans in such co operative societies

(b) Does not arise

శ్రీ జి భూపతి — అధ్యక్షా! ఇతర రాష్ట్రాలలో అటువంటి సహకార సంఘాలు 9-30 a m
చాలా అభివృద్ధి దశలో వున్నాయి హరిజనులకు లాభదాయకంగా వున్నాయి మన స్టేటులో కూడా అలాచేస్తే హరిజనులకు బాగుంటుంది, ఆ విషయం మంత్రి గారు చెబుతారా?

శ్రీ బి సుబ్బారావు — కుల ప్రాతిపదిక మీద రిజిష్టరు చేయడము లేదు హరిజనులు ముందుకు వచ్చి సొసైటి కావాలంటే ఆర్గనైజ్ చేయడం జరుగుతోంది విజయవాడలో అలా చేయడం జరిగింది ఎక్కడయినా ముందుకువచ్చి వారు కోరితే ప్రభుత్వము చేస్తుందిగాని ప్రభుత్వము సైడ్ నుండి మాత్రము కాస్ట్ బేసిస్ మీద ఆర్గనైజ్ చేయడం లేదు

శ్రీమతి జె ఈశ్వరీబాయి — మాకు సొసైటీస్ కావాలని హరిజనులు ఎంతమంది యింతవరకు అప్లికేషన్స్ పెట్టుకున్నారు, ఎన్ని రిజిష్టరు చేశారు?

శ్రీ బి సుబ్బారావు — విజయవాడలో హరిజనులకు సంబంధించి టి వి ఎస్ హరిజన ఆటోరిక్షా సొసైటి రిజిష్టరు కావాలని వస్తే రిజిష్టరు చేయడం జరిగింది అలాంటి ఆటోరిక్షా సొసైటీలలో హరిజన మెంబర్సు కూడా వున్నారు, ఆ సొసైటీలలో వారు వుండకూడదని లేదు మన స్టేటులో 33 సొసైటీలు వున్నాయి హరిజనులకు ప్రత్యేకించి విజయవాడలో వుంది

Smt J Eswari Bai — How many Harijan Societies are there in Andhra Pradesh?

మిస్టర్ స్పీకర్ — "హరిజన సొసైటీలు" అని చెప్పి లేవని చెబుతున్నారు.

శ్రీ యం ఓంకార్ — కుల ప్రాతిపదిక మీద సొసైటీలు ఏర్పాటు చేయ లేదు అన్నారు హరిజనులు బీదవారు ప్రిడామినెంటుగా వుంటున్నారు హన్మకొండలో సొసైటీ రిజిష్టరుఅయి రెండు సంవత్సరాలు అయింది, కాని ఒక ఆటో రాలేదు, ఆ విధంగా రానటువంటి సొసైటీలు యీ 33 లో ఎన్ని వున్నాయి?

శ్రీ బి సుబ్బారావు — రిజిష్టరు అయిన 33 సొసైటీలకు యివ్వబడినాయి

శ్రీ యం ఓంకార్ — హన్మకొండలో యివ్వలేదు, మీ వద్దకే మేము పదిసార్లు తిరిగాముగదా, నేను బాపనయ్యగారు వచ్చాము

మిస్టర్ స్పీకరు — మీరు వెళ్ళకుండా వుంటే వచ్చేది (నవ్వులు)

శ్రీ బి సుబ్బారావు — చూస్తాము, తప్పకుండా యిప్పిస్తాము

శ్రీ కె కె పి ఎస్ రాజు (ఎలమంచిలి) — అధ్యక్షా, ఆటో రిక్షా, సైకిల్ రిక్షా సొసైటీస్ వున్నాయి, ఆ సైకిల్ రిక్షాలను మెంబర్సుకు యిచ్చారు కాని లైసెన్స్ యివ్వడం లేదు పోలీసువారు వారిని బాధ పెడుతున్నారు, లైసెన్స్ లేదని లాక్కుంటున్నారు, కోఆపరేటివ్ సంస్థలో రిక్షా యిచ్చినప్పుడు లైసెన్స్ యివ్వడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ బి సుబ్బారావు — ఆ విధంగా యివ్వవలసినదని యినస్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) — ఏర్పాటు చేసినటువంటి సొసైటీలకు ప్రభుత్వము అందజేస్తున్న సహాయసహకారాలు ఏమిటో తెలియజేస్తారా?

శ్రీ బి. సుబ్బారావు — నూటికి పది రూపాయలు ప్రభుత్వము యిస్తుంది 85 శాతము బ్యాంకు యిస్తుంది

శ్రీ జె. దామోదరరావు — బ్యాంకు పైనుంచి పార్టీస్ తీసుకోవాలా లేక ప్రభుత్వమే చేస్తుందా?

శ్రీ బి. సుబ్బారావు — ప్రభుత్వము గ్యారంటీ యిస్తుంది కమర్షియల్ బ్యాంకులు యిస్తాయి

శ్రీ యం. ఆర్. దీన్ (విశాఖపట్నం) — టాక్సీ ఓనర్సుకు పెట్రోలు ధర పెరిగినందున గిట్టుబాటు కావడంలేదు. ఆటో రిక్షాలనే చాలా మంది కోరుతున్నారు. అందులో గ్రాడ్యుయేట్స్ సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీము క్రింద ఈ టాక్సీల బదులు ఆటో రిక్షాలు కావాలని కోరుతున్నారు. అలా యిస్తారా?

శ్రీ బి. సుబ్బారావు — ఇస్తారు

శ్రీ ఎ. అప్పన్నదొర (విజయనగరం) — కోఆపరేటివ్ సొసైటీస్ క్రింద సైకిలు రిక్షాలు తీసుకున్నవారికి లైసెన్సులు యివ్వాలని ఆర్డర్సు పాసు చేశామన్నారు. ఏ పోలీసు ఆఫీసరును అడిగినా అటువంటి ఆర్డర్సు లేవు అంటున్నారు. ఆ ఆర్డర్సు కాపీని టేబుల్ మీద పెట్టిస్తారా?

శ్రీ జె. వెంగళరావు — కావాలంటే పెట్టిస్తాను

## INCENTIVES FOR INTER-CASTE MARRIAGES

629—

*3452 (A)-Q -Sarvasri M R Appa Rao,(Nuzvid)K V S R Padmanabha Raju, (Srungavarapukota) Gantlana Suryanarayana (Payakraopet) and Kaza Ramanadham (Mudirepalli) —Will the hon Minister for Social Welfare be pleased to state

(a) whether the Government are aware that the Government of Maharshtra, Madras, Mysore and Kerala are giving incentives for inter-caste married couples, and

(b) whether the Government would consider the question of giving similar incentives to inter-caste married couple in our State?

The Minister for Social Welfare (Sri B Srirama murthy) —(a) Yes, Sir

(b) Yes, Sir The details are being worked out.

I would like to add that I will take the earliest opportunity to place before the House the details so worked out, before the current Session ends

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు —అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానంగా "కాదు" అని చెప్పారు ముఖ్యమంత్రిగారు చాలా ప్రోగ్రెసివ్ ఐడియాస్‌తో నిర్ణయం తీసుకున్నందుకు మహానందముగా వుంది వారు క్రయిటేరియాను నిర్ణయించేటప్పుడు మంత్రిగా వున్నతను ఇలాంటివారిని ఎవరినైనా వివాహము చేసుకుంటే ఉపముఖ్యమంత్రిగా ప్రమోషన్ యిచ్చేట్లు చూస్తారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి —అధ్యక్షా, ఆయనకు ఏమి ప్లాన్సు వున్నాయో నాకు తెలియదు

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు —నేను మంత్రిని గాదు మామూలు మెంబరును

శ్రీ జె వెంగళరావు —కావాలని ఆలోచన వుంటే తప్పు ఏమి లేదు

శ్రీ సి వి కె రావు —ఇంటర్ కాస్ట్ మేరేజి యిన్నర్ కాస్ట్ మేరేజి వుంది, మరి యింటర్ కాస్ట్ అతను యిన్నర్ కేస్టును చేసుకుంటే యింటర్ కేస్టు క్రింద వస్తుందా ? లేక యిన్నర్ కేస్టు క్రింద వస్తుందా ?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఇన్నర్ విషయము తెచ్చిపెట్టారు ఏమో నాకు తెలియదు

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా మనందరికి తెలుసు, మదరాసు ప్రభుత్వము యింటర్ కాస్టు మేరేజ్ చేసుకుంటే మూడు ఎకరాల ల్యాండు ఇస్తుంది, అంతేగాకుండా భార్యాభర్తలకు వుద్యోగము యిస్తున్నారు, డబ్బు కూడా యిస్తున్నారు, ఇక్కడ యింతవరకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి. ఎంత మందికి మీరు యిచ్చారు ?

శ్రీ బి శ్రీరామమూర్తి —మదరాసులో, హరిజనులను అవుట్ సైడ్ వారు చేసుకుంటే ఆ యింటర్ కేస్టు మేరేజ్ చేసుకున్నందుకు మూడు సెంట్లు భూమి యివ్వాలని అక్కడి ప్రభుత్వము నిర్ణయము తీసుకున్నది వారు కేవలము హరిజనుల విషయములోనే చేశారు హరిజనులనేగాకుండా బేక్‌వర్డు, ఫార్వర్డు ఏ యింటర్ కేస్ట్ మేరేజ్‌కైనా యివ్వాలనే మనము చేసుకుంటున్న నిర్ణయము ఎంతో ప్రోగ్రెసివ్‌గా వుంటుంది

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఇంతవరకు ఏమైనా అప్లికేషన్సు వచ్చాయా? ఎంత మందికి ఏమి యిచ్చారు ?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఇంకా నిర్ణయము తీసుకోలేదు జి ఓ జారీ కాలేదు కొంతమంది అదుర్దాతో మాకు ఏమి అయినా చేస్తున్నారా అని వ్రాసిన కాగితాలు వున్నాయి జి ఓ వచ్చిన తరువాత, రెట్రాస్పెక్టివ్‌గా యివ్వాలా ఎల్లా ఎఫెక్టు యివ్వాలనేది ఆలోచించడం జరుగుతుంది దీని కొరకు యీ సంవత్సరానికి అయిదు లక్షలు కేటాయించాలని ప్రభుత్వము అభిప్రాయ పడింది.

శ్రీ డి వెంకటేశం —అధ్యక్షా మంత్రిగారు సమాధానము చెబుతూ Broad lines are being worked out and will be placed on the Table before the end of the current Session అన్నారు చాలా సంతోషము బేక్‌వర్డు క్లాసెస్ దాదాపు 96 వున్నవి ఇప్పుడున్న పరిస్థితులలో వారు షెడ్యూల్డు కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్సుకు సంబంధించినవారిని యింటర్ కాస్టు మేరేజ్ చేసుకుంటే వీరిని కూడా షెడ్యూల్ట్ కాస్ట్, షెడ్యూల్డు ట్రైబ్స్ క్రింద తీసుకోడానికి అవకాశాలు వున్నాయా ?

శ్రీ జె వెంగళరావు —మీరు ఆ పొరపాటు చేయకండి, అలాంటిది గుర్తించడం జరుగదు

శ్రీ డి వెంకటేశం —షెడ్యూల్డు కాస్ట్సు, షెడ్యూల్డు ట్రైబ్సుకు సంబంధించినవారిని చేసుకున్నప్పుడు ఆ విధంగా పరిగణిస్తే లాభముగా వుంటుంది గదా

శ్రీ బి శ్రీరామమూర్తి —ఏ రకమయిన లాభాలున్నాయో అవన్ని దృష్టిలో పెట్టుకుని పరిష్కరించడం మంచిది కాదు

శ్రీ డి వెంకటేశం —లాభాలు కాదు ప్రేమపాశంవలన అటువంటివి

9 40 a m జరుగుతుంటాయి ఆ జాతిని ఏ జాతి క్రింద పరిగణిస్తారు? లాభాలు కాదు ప్రేమవల్ల జరుగు తుంటాయి మంత్రిగారికి ఇటువంటివి బాగా తెలుసు

శ్రీ బి శ్రీరామమూర్తి —నాకు తెలుసు అనుభవంవలన చెబుతున్నాను ఒక వివాహం ఇటువంటిది చేసుకోవాలంటె ఒక సాంఘిక కారణం కూడా ఉండాలి అటువంటి కారణాలు ఉంటె ప్రభుత్వం పరిశీలిస్తుంది

శ్రీ జి సూర్యనారాయణ —వర్ణాంతర వివాహముల విషయంలో ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశపెట్టగలచారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి —దీనికి ఒక బిల్లు అవరం లేదు అడ్మినిస్ట్రేటివ్ ఉత్తర్వుల ద్వారా ఇటువంటివి చేయవచ్చు

మిస్టర్ స్పీకర్ —ఇంటర్ కాస్టు మారేజి చేస్తున్నవారి కాస్టు డిఫరెంట్ కాస్టుగా ఉంటుందా ?

శ్రీ బి శ్రీరామమూర్తి — ఇంటర్ కాస్టు మారేజి చేసుకున్నవారి కాస్టు మారదు

శ్రీ యన్ అమరనాథరెడ్డి ,—ఒక ఫార్‌వర్డు కాస్టువారు ఒక షెడ్యూల్డు కాస్టు వారిని వివాహం చేసుకుంటె వారికి పుట్టిన బిడ్డ ఏ కాస్టుకు చెందినవారవుతారు ?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఇది చాలా ముఖ్యమయిన విషయం దాని పయిన ప్రభుత్వ అభిప్రాయం ఏమంటె ఏ కాస్టుకు ప్రావిజన్సు అడ్వాన్సు గా ఉంటాయో అటువంటి కాస్టుగా పరిగణించాలని లీగల్ యాస్పెక్టు కూడా పరిశీలించి చూడాలి,

శ్రీ వసంత నాగేశ్వరరావు —ఈ వర్ణాంతర వివాహము చేసుకున్నవారు నిరుద్యోగులుగా ఉండివివాహము చేసుకుంటె వారికి ప్రభుత్వ సర్వీసులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఇది కూడా చాలా ముఖ్యమయిన విషయమే. పరిశీలించవలసిన విషయం

శ్రీ కె సోమేశ్వరరావు (నిడుమోలు) —హరిజలను మారేజి చేసుకున్న వారి అప్లికేషనులు ఎన్ని ఉన్నాయి ? హరిజనులు ఫార్వర్డు కాస్టు వారు మారేజెస్ అప్లికేషన్సు ఎన్ని ఉన్నాయి ? వారికి ప్రభుత్వం చేసిన సదుపాయాలు ఏమి ? క్రిందటి సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు వర్ణాంతర వివాహములు చేసుకున్నవారికి ప్రభుత్వ సహాయము ప్రహకారము ఉంటుందని అన్నారు దాని పయిన దేశమంత వైడ్ పబ్లిసిటికూడా వచ్చింది ఇంతవరకూ ప్రభుత్వం అటువంటి వారికి చేసిన సహాయం ఏమిటి ?

శ్రీ బి శ్రీరామమూర్తి —అటువంటి ప్రయత్నం పూర్వపు మంత్రిగారు చేశారు వారు చెప్పిన మాట నిలబెట్టడానికే మేముకూడా ప్రయత్నం చేస్తున్నాం అటువంటి అప్లికేషన్సు ఎన్ని ఉన్నాయంటే చెప్పలేను సుమారు ఒక డజను వరకూ ఉండవచ్చు దీని విషయంలో జి వో జారి అయిన తరువాత పరిశీలించ వచ్చు

శ్రీ కోన ప్రభాకరరావు —1970 లో ఒక హరిజన యువకుడు యం.ఏ లిటరేచర్ సెకండ్ క్లాసు అతను ఒక బ్రాహ్మణ యువతిని యం యస్ సి బాటనీ అమెను వివాహం చేసుకున్నాడు వారికి ఇద్దరు పిల్లలు వారికి ఉద్యోగాలులేవు ఈ విషయం ప్రయిము మినిస్టరుగారికి మనవి చేసుకుంటే రాష్ట్రప్రభుత్వానికి వ్రాశారు వారికి సహాయం చేయమని ఇప్పటికి రెండున్నర సంవత్సరాలయినది వారు ఎంప్లాయిమెంటు ఆఫీసు చుట్టూ డి పి ఐ ఆఫీసుచుట్టూ కాళ్లు అరిగేలాగున తిరిగారు వారికిఏమయినా సహాయం చేశారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి — అటువంటి వారికి ఉద్యోగాలవిషయంలోనేకాదు ఇంకా అనేక విషయాలలో సహాయం చేయవలసి ఉంటుంది అవన్ని రేపు రాబోయే వివరాలలో పొందుపరుస్తాము

శ్రీ వి శ్రీకృష్ణ —ఇదంతా డ్రాప్ ఇన్ ఓసెన్గా ఉంది ఎడ్యుకేషను కరిక్యులమ్లోనే ఎడ్యుకేషను సిస్టములోనే మార్పు రావాలి ఇప్పటికి అప్లికేషను పెట్టుకుందామంటే ఏ కులము అనేది ఉంది యీ యిరాడికేషన్ ఆఫ్ కాస్ట్కు సైంటిఫిక్ బ్రాడ్లుక్ ఉండాలి సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషను మార్చడానికి ప్రయత్నం చేస్తారా ?

Sri B Sriramamurthy —I agree what this is a wider question There are various ratifications in the field of social life and therefore this has got to be tackled on a wider scale and efforts should be made The whole problem has to be considered in greater depth and olved I agree with the hon member

Sri V Srikrishna -Because it is a wider problem the Government at its level should take it up The irrationality of the caste system is nowhere in the whole country

Sri B Sriramamurthy -I said that I appreciate the point raised by the hon Member

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —వర్ణాంతర వివాహములు చేసుకున్న భార్యాభర్తలకు ఉద్యోగ సదుపాయాలు యితర సహాయం చేస్తారు ఇప్పుడు పది వరకూ మంత్రిపదవులు కాళీగా ఉన్నాయికదా వర్ణాంతర వివాహములు చేసుకున్న కొంతమంది శాసనసభ్యులకు ప్రమోషను ఇచ్చే అవకాశం ఉందా?

శ్రీ బి శ్రీరామమూర్తి —కాంగ్రెసులో చేరేవారికి యీ లిమిట్ ఉండరాదు

శ్రీ యం ఓంకార్ —ఈ ఇంటర్ కాస్ట్ మారేజెస్ చేసుకున్నవారికిచ్చే సదుపాయములకు ఏమయినా రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇస్తారా? ఇప్పుడు శ్రీకృష్ణ గారు చెప్పిన సూచన అమలుచేస్తే యీ సమస్య పరిష్కారం కావచ్చు మంత్రి గారు సమాధానం యిస్తారా?

మిస్టర్ స్పీకర్ —మీరు సజషను యిచ్చారు

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు —నా నేమ్ సేక్ కోన ప్రభాకరరావుగారు ఒక పర్టినెంటు క్వశ్చన్ వేశారు హరిజన యువకుడు బ్రాహ్మణ యువతిని వివాహం చేసుకోవడమంటె అది చాలా ప్రోగ్రెసివ్ మంత్రిగారు వారికి ఏమి సహాయం చేస్తారు అంటె ఉప్పు ఉందా అంటె చింతపండు ఉంది అన్నట్లుగా ఎవేసివ్ రిప్లయి ఇస్తున్నారు

9 50 శ్రీ బి శ్రీరామమూర్తి —ప్రశ్నకు సమాధానం చెప్పాను చెప్పవలసిన రీతిలోనే చెప్పాను ఒక నిర్ణయం జరిగిన తర్వాత ఎలాగ చేయాలో పరిశీలించవచ్చు

శ్రీ కోన ప్రభాకరరావు —అసలు కాన్స్టిట్యూషనులో డిఫికల్టీ ఉంది ఈ రెండు సంవత్సరాలనుంచి ఏమైనా ఇబ్బంది ఉంటే సరిచేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి శ్రీరామమూర్తి —ఒక హరిజను నాన్ హరిజన్ను వివాహము చేసుకున్నప్పుడు వారి పిల్లలకు హరిజనులకు ఉన్న హక్కులను యివ్వవచ్చా అనేది అడుగుతున్నారు ఈ పనికి సంబంధించి లీగల్ గా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి, అడ్డంకులు ఉన్నాయి కాన్స్టిట్యూషన్ను కూడా సవరించవలసిన పరిస్థితి రావచ్చు అందుచేత ఇప్పుడు పరిశీలన చేయడం మాత్రమే కాదు కేంద్రి ప్రభుత్వ స్థాయిలో ఈ సమస్య తీసుకోవాలి వారికి వ్రాయాలని అనుకున్నాం అది కూడా జరుగుతుంది ఈ నిర్ణయం జరిగేలోపల రిజర్వేషన్లలోను స్కాలర్ షిప్పులలోను తదితర సౌకర్యాలు అన్నీ కలుగజేయాలనే సంకల్పం ఉందని మనవి చేస్తున్నాను

శ్రీ వసంత నాగేశ్వరరావు — శ్రీ కోన ప్రభాకరరావు చెప్పినటువంటి యువతీ యువకులకు ఇచ్చే ఆలోచన ఉందా ?

శ్రీమతి జె ఈశ్వరీబాయి — అధ్యక్షా, మన మంత్రులు టాక్సేస్ అనౌన్సు చేసినప్పుడు కన్నీరు పెడుతూ బాధపడుతూ మాట్లాడుతూ ఉంటారు ఈ మినిస్టరుగారు మద్రాసులో ఇస్తున్నారు మేమూ ఇస్తామని అన్నారు కాని ఇంతవరకు జి ఒ పాస్ కాలేదు 12 అప్లికేషన్సు వచ్చిఉండవచ్చు అని కేర్ లెస్‌గా చెబుతున్నారు ఈ విధంగా ఎని చేస్తే ఎలాగ మీకు నిజంగా కాస్టిజమ్ పోవాలని ఉంటే దీనికి ఒక కమిటీ వేస్తారా ? ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి 1000 వర్ణాంతర వివాహాలు చేయడానికి ప్లాను ఉంటారా ?

శ్రీ బి శ్రీరామమూర్తి — పెళ్ళిళ్లు జరిపించే కార్యక్రమం వారు తీసుకుంటే మాకేమీ అభ్యంతరంలేదు, వారేమైనా కమిటి వేసుకుంటే మాకు అభ్యంతరం లేదు దానికి ఏమి ప్రోత్సాహం ఇమ్మంటారో చెబితే చేస్తాము, ఒక కేర్‌లెస్‌గా చెప్పింది ఏమీ కాదు, ఇది ఒక ఆదర్శం అని నేను జ్ఞాపకం చేస్తున్నాను.

శ్రీ సి వి కె రావు —అధ్యక్షా, దీనిలో ఒక క్లారిఫికేషను అడుగుతున్నాను వర్ణాంతర వివాహానికి మంత్రి పదవికి ముడివేశారు ఇందులోగౌరవ సభ్యులకు ఎన్ని సీట్లు, ప్రతిపక్షంనుంచి కాంగ్రెసులో చేరేవారికి ఎన్ని సీట్లు. పెండ్లి చేసుకున్న మగవారికి మంత్రిపదవా, పెళ్ళి చేసుకున్న ఆడవారికి మంత్రి పదవా ?

(జవాబు లేదు)

## MATTERS UNDER RULE 341

re. De-recognition of Medical College by the Indian Medical Council

Sri C V K Rao —Sir, I request the Chief Minister to make a statement, in view of the fact that the Indian Medical Council de-recognised Rangaraya Medical College, Kakinada, Kakatiya Medical College, Warangal, due to these two Medical Colleges having sub-standard educational facilities as they are under private management The Union Health Ministry having appointed two separate teams to go into these and others, request Government of Andhra Pradesh should take steps to take over these Colleges which are important and rescue them from private management anarchy

ఈ ప్రయివేటు మెడికల్ కాలేజీల వ్యవహారం గురించి గవర్నమెంటు దృష్టికి తీసుకొని వచ్చాను విపరీతమైన కేపిటేషన్ ఫీజు వసూలు చేయడం, అవినీతి విపరీతంగా పెరగడం, మిస్ మేనేజ్‌మెంటు ఉండడం, రాజకీయాలు ప్రవేశించడంవల్ల ఈ స్పెషలైజు కోర్సులో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దెబ్బ తింటూ వచ్చారు. అందుచేత వాటిని ప్రభుత్వం తీసుకుంటే మంచిదని చెప్పాను ప్రభుత్వం వాటిని స్వాధీనపరచుకోలేనటువంటి పరిస్థితులలో వాటిలో వ్యాపించినటువంటి అవినీతిని అరికడితే బాగుంటుందని కూడా చెప్పాను ప్రభుత్వం

వాగ్దానాలు చేస్తూ వచ్చింది అవి ఈనాడు డీ రికగ్నిషను అయిపోయాయి ఇప్పుడు రంగరాయ మెడికల్ కాలేజీ, కాకతీయ మెడికల్ కాలేజీలలో ట్రెయినింగు పొందిన విద్యార్థులయొక్క భవిష్యత్తుకూడా విపరీతంగా దెబ్బతిన్న గని చెబుతున్నాను దీనిపైన ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళి ఈ వ్యవహారమంతా చూస్తామని చెప్పారు ఈ బాధ్యత ప్రభుత్వం తీసుకోవడం మంచిదని నేను వారికి చెప్పాను ఇప్పుడు రెండు టీమ్స్ వస్తున్నాయి ఈ ఎడ్యుకేషను సిస్టమ్ ముఖ్యంగా మనిషి జీవితానికి సంబంధించినది డాక్టర్సు విషయంలో బహు జాగ్రత్తగా ట్రెయినింగ్ ఇవ్వాలి సరైనటువంటి మనుష్యులు ఈ వృత్తిలో రావాలి కాబట్టి ప్రభుత్వం వీటిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వం ఈనాడు ఇతర కాలేజీలకు ఏ స్టాండర్డ్సు నియమిస్తుందో అటువంటి స్టాండర్డ్సు నియమిస్తామనే హామీ సెంట్రల్ గవర్నమెంటుకు ఇవ్వడంద్వారా చేయాలని మనవిచేస్తున్నాను డబ్బు లేదనే సాకు ఉండవచ్చు డబ్బువిషయం సమస్యకాదు బాధ్యతనుంచి తప్పించుకొనడానికి ప్రభుత్వంవారు డబ్బు లేదని అనవచ్చును అటువంటి సాకు చెప్పవద్దని కూడా నేను కోరుతూ ఆ రెండు కాలేజీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని సక్రమమైన పద్ధతిలో పెట్టాలని చెబుతున్నాను

శ్రీ పి జనార్ధన రెడ్డి (కమలాపూర్) —అధ్యక్షా, అప్పుడు శ్రీ సి వి కె రావుగారు చెప్పినట్లు వీటిని స్వాధీనం చేసుకొనడానికి డబ్బుకూడా అవసరంలేదు వీటికి బిల్డింగ్సు ఉన్నాయి, లేబొరేటరీలు ఉన్నాయి, ఇప్పుడు వీటిలో మిస్ మేనేజ్‌మెంట్స్, అవినీతి పెరిగిపోయి ఉన్నాయి పైగా ఎన్ట్రెన్స్ ఎగ్జామినేషన్స్ పెట్టారు విద్యార్థులు వారి కాలేజీలలో కష్టపడి చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై వస్తూఉంటే మరల ఇక్కడ ఎన్ట్రెన్సు ఎగ్జామినేషన్సు పెడుతున్నారు ఇక్కడకూడా అవినీతికి పాల్పడుతున్నారు. ఈ కాలేజీలకు స్టాండర్డు లేదని ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిలువారు రికగ్నిషను చేసారు అందుచేత వీటిని ఇమ్మీడియట్‌గా గవర్నమెంటు టేక్ ఓవర్ చేయాలి ఈ మెడికల్ కాలేజీలే కాకుండా డిగ్రీ కాలేజీలను కూడా ప్రభుత్వం తీసుకొని స్టాండర్డ్సు పెంచాలని మనవిచేస్తున్నాను

10 00 a m శ్రీ కె రంగదాస్ (కొల్లాపూర్) ——అధ్యక్షా, మన రాష్ట్రములో ఉన్న మెడికల్ కాలేజస్ చాలా తక్కువ, చాలా ప్రయత్నంచేసి, శ్రమపడినతరువాత స్థాపించినటువంటి ఈ రెండు కాలేజస్‌ను అసలు గుర్తించకూడదనే పరిస్థితి కూడ ఇంతకుముందు వచ్చినప్పుడు ఈ ఫ్లోర్ మీద ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు, ఏ పరిస్థితిలలో కూడ వాటిని ఆవిధంగా గుర్తించకుండా ఉండే పరిస్థితి కాకుండా తప్పకుండా గుర్తించేటట్లు చేస్తామని, దీనికొరకు ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్ళి దీనిని సవరిస్తానని వారు సెలవిచ్చారు అందువల్ల ప్రభుత్వము వీటివిషయంలో సరియైన శ్రద్ధ తీసుకొంటుందని ఆనాడు భావించాము అయితే, ఈ రెండు కాలేజస్ విషయంతో కొంత దుమారము, ప్రత్యేకించి డొనేషన్సు అని, మరి కరప్షను ఉన్నదని ఏదో అంటున్నారు ఏది ఎట్లాఉన్నా ఈ రెండు కాలేజస్

ప్రభుత్వము తీసుకొని క్రమంగా నడిపించడం రాష్ట్రానికి చాలా అవసరం కాబట్టి ఈ విషయంలో మన మెడికల్ మినిస్టరుగారు సహజమైన పద్ధతిలో ఎప్పుడు లేదు, వచ్చినప్పుడు చూస్తాము అనే పద్ధతిలో కాకుండా ఉన్నదానిని పోగొట్టుకోకుండా తప్పకుండా వీటిని తీసుకొంటామని హామీ ఇస్తారని వారిని రిక్వెస్టుచేస్తున్నాను

* The Minister for Health and Medical (Sri K Rajamallu) – Sir, the two private medical colleges at Warangal and Kakinada have been admitting 150 students annually to the M B B S course The Medical Council of India during 1973-74 has recommended the reduction of the number of admissions from 150 to 100 in both the colleges keeping in view the report of the Inspection Committee of the Medical Council of India As the two colleges continued their admissions at 150 the Medical Council of India took a serious view and adopted a resolution at its meeting held in March 1974 to withdraw the recognition of the M B B S course of the Osmania and Andhra Universities in respect of the students being trained in these two private medical colleges The Government of India have called for the comments of the State Government The Government also appointed a Committee headed by Sri Gurudoss Joint Secretary to Government, H H & M A Department to go into this question among others and to suggest the necessary course of action to bring down the number of admissions keeping in view the facilities available in these colleges The committee *inter alia* recommended that the number of admissions should be reduced from 150 to 125 in 1974–75 and later to 100 in a phased manner The Committee also recommended that the State Government may address the Medical Council of India to continue the recognition of the colleges giving one more year's time The Committee also recommended that the taking over of these two colleges may be considered after an year or so depending upon the resources of the Government The report of the Committee is under examination of the Government In the meantime the Government have been requested to prevail upon the Medical Council of India not to give effect to their proposal to de-recognise the two private medical colleges in the State

శ్రీ సి వి కె రావు —ఇప్పుడు కనీసం సంవత్సరము అయినతరువాత గవర్నమెంటు ఈ కాలేజస్‌ను తీసుకోడానికి ఆలోచిస్తుందని చెప్పతారా ?

*శ్రీ కె రాజమల్లు —గవర్నమెంటు చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నది, ఏ విధంగానైనా ఈ ప్రయివేటు కాలేజీలను తీసుకోవాలని, కాని ఏదో సెషను మీద, సాకుమీద ఆధారపడి ఎక్కువ రోజులు చేయాలని అనుకోలేదు వీలైనంత త్వరలో రిసోర్సస్ సంపాదించుకొని తీసుకోవాలని ఆలోచన గవర్నమెంటుకు ఉన్నది.

(2) *re* Supply of rice to Fair - Price Shops in Chittoor District

Sri N Amarnath Reddy (Vayalpadu) —Mr Speaker, Sir, The motion reads take this The Civil supplies authorities of Chittoor District have imposed welfare cess of Rs 10- for every quintal of rice supplied to the fair price shops It is admitted on all hands that the issue price of rice has gone-high, affecting the low-income consu-

mers In view of the urgency and public importance of the matter, I request the hon Minister to reply to this motion of mine under Rule 341 and do the needful in the matter ' చిత్తూరు జిల్లాలో ఫెయిర్ ప్రయిజ్ షాప్సుకు బియ్యము కేటాయించడం జరిగింది ముఖ్యమంత్రిగారు చిత్తూరు జిల్లా పర్యటనలో అక్కడ ప్రజల పరిస్థితులు వారికి విన్నవించుకొనిన తరువాత అక్కడ ముఖ్యమంత్రిగారు బియ్యము కేటాయించమని ఆదేశములిచ్చిన తరువాత ఆ బియ్యము కేటాయించడం జరిగింది ఆ బియ్యము ఈ ఫెయిర్ ప్రయిజ్ షాప్సుద్వారా తీసుకొని సాధారణ ప్రజలు పేదవారు ఉపయోగించడం కోసం ఉద్దేశించబడింది ఆ విధంగా కేటాయించబడిన బియ్యముపైన డిస్ట్రిక్ట్ వెల్ ఫేర్ సెస్ అని చిత్తూరు కలెక్టర్ సర్క్యులర్ నంబరు ఎస్ 5-5805/74 ప్రకారం పతి క్వింటాలుకు 10 రూపాయలు చొప్పున వసూలుచేసి ఆ సెస్సు పేరుతో దానిని జమకట్టాలని ఆదేశము ఇవ్వడం జరిగింది దాని ఫలితంగా బియ్యము ధర పెంచబడి, ఆ ఫెయిర్ ప్రయిజ్ షాప్స హై ప్రయిజ్ షాప్సుగా తయారవుతున్నాయి మొదలే మూలిగే నక్కమీద తాడిపండు పడినట్లు, ఇప్పటికే హెచ్చుధరలతో బాధపడుతున్నటువంటి ప్రజలకు ధరలు తగ్గించవలసిన ఈ సమయంలో ఇంకా హెచ్చించుకుంటూపోవడం, ఈ సెస్సు వారిమీద ప్రయోగించటం జరుగుతున్నది ఇప్పటికే ప్రజలమీద చాలా భారముపడుతున్నది కనుక ప్రభుత్వంవారు వెంటనే ఆ జిల్లా అధికారులకు ఆ విధంగా ఆ సెస్సును వసూలు చేయకుండునట్లు ఉత్తరువులు ఇవ్వవలసిందిగా ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను

The Minister for Municipal Administration Sri Ch Subbarayudu (on Behalf of Chief Minister) —It is a fact that a decision was taken by the Collector, Chittoor to impose welfare cess of Rs 10/- on every quintal of rice This decision was given effect to from 1-6-74 onwards The decision was taken following an informal discussion with the Chairman Zilla Parishad, some M L As and other prominent non-officials of the district As some of the non-officials of the Chittoor District opposed it the Collector has decided to withdraw the cess from 1-7-74 onwards It is a very ill-advised step on the part of the Collector to have imposed the cess He is being asked to refund the collection made so far and to stop forthwith further collections He is also being asked to explain why he imposed the cess without any authority We have already taken necessary steps

గౌరవ సభ్యుడు —ఆ డబ్బు ఎట్లా వాపసు ఇవ్వగలుగుతారు ఎవరెవరికి ఎంత ఇవ్వాలి అనేది నిర్ణయించడం సాధ్యము కాదు కనుక ఆ మొత్తాన్ని ఇంకొక దానికి ఉపయోగించుకోవచ్చు

Sri Ch Subbarayudu —That will be looked into

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re URGENT NEED TO REDUCE THE PRICES OF CHEMICAL FERTILIZERS

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అధ్యక్షా, ఇటీవల రసాయనిక ఎరువులకు 75 శాతం నుంచి 90 శాతం వరకు ధరలు పెంచడం జరిగింది ఇది

చిన్న విషయం కాదు రైతుల మీద బ్రహ్మాండమైన భారాన్ని వేసినటువంటి పరిస్థితి ఏర్పడింది కేంద్ర ప్రభుత్వము ఇప్పటివరకు కూడ 400 కోట్ల రూపాయలు సబ్సిడీ క్రింద ఖర్చు పెడుతూ రావడం, ఉన్నట్లుండి ఆ సబ్సిడీని ఉపసంహరించడంతో ఈ ధర పెరిగిపోవడం జరిగిందని తెలుస్తున్నది మరి ఒకేసారి రైతు 75 శాతం నుంచి 90 శాతం హెచ్చు పెట్టి బస్తాలను కొనాలంటే అది చిన్న విషయం కాదు అందులోను మామూలుగా దొరికేచోట కంటే బ్లాక్ మార్కెట్ లో కొనాలంటే ఈ ధరలు పెరిగిన తరువాత యూరియా బస్తా, 300 రూపాయిలు, 350 రూ లు పెరిగిపోయింది కేవలం యూరియా, సల్ఫేట్ లాంటివే కాకుండా మిక్శ్చర్సు మీద కూడ ధరలు పెరిగిపోవడం జరిగింది కనుక కేంద్ర ప్రభుత్వము మీ ఒత్తిడి తెచ్చి, వారినుండి సబ్సిడీ సంపాదించి అయినా, లేక రాష్ట్ర ప్రభుత్వము కొంత సబ్సిడీ ఇచ్చి అయినా, వాటి ధరలను తగ్గించడానికి తీవ్రంగా కృషి చేయాలని కోరుతున్నాను

రవాణా మంత్రి (శ్రీ జె చొక్కారావు (ముఖ్యమంత్రి తరపున) — అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు తమ నోటీసులో ఎరువుల ధరలు పెరిగినందు వలన రైతులు కొనలేక ఇబ్బంది పడుతున్నారని జూన్ ఒకటవ తేదీకి ముందు వచ్చిన సరుకు కూడ అధిక ధరలకు అమ్ముచున్నారని, ఎరువుల పంపిణీ ఆపు చేయబడిందని, యీ విషయములు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసికొని వచ్చి ధరలు తగ్గించుటకు ప్రయత్నం చేయవలసిందని కోరినారు కేంద్ర ప్రభుత్వము జూన్ ఒకటవ తేదీనుండి పూల్ ఎరువులు, టోకు చిల్లర ధరలు పెంచినారు మరియు ఆ తేదీనుండి అమ్మోనియం సల్ఫేటు, యూరియా, క్యాల్షియం అమ్మోనియం నైట్రేటులకు చట్టబద్ధంగా యీ క్రింది చిల్లర ధరలు నిర్ణయింపబడినవి అమ్మోనియం సల్ఫేటు 100 కె జి బస్తా 590 రూ ల నుండి 925 రూ లకు పెంచారు టన్నుకు 335 రూ ల హెచ్చింపు 50 కె జి బస్తా 600 రూ ల నుండి 935 కు పెంచారు యూరియా—46 పర్సెంట్ నత్రజని—1050 రూ నుండి 2 వేలకు పెంచారు యూరియా 45 పర్సెంట్ నత్రజని రూ 1030 నుండి 1900 కు పెంచారు క్యాల్షియమ్ అమ్మోనియం నైట్రేట్ 25 పర్సెంట్ నత్రజని రూ 615 నుండి 1095 కు పెంచారు క్యాల్షియమ్ అమ్మోనియం నైట్రేట్ .6 పర్సెంట్ నత్రజని, రూ 645 నుండి 1145 కు పెంచారు ధరల పెంపుదల టన్ను ఒకటికి రూ 335 నుండి రూ 950 వరకు యున్నది ఇది 55 శాతము నుండి 90 శాతము వరకు కలదు యూరియా ధర 90 శాతము పెరిగినది ఈ విధమైన అధిక పెంపుదల రైతులకు ఆర్థిక ఇబ్బంది కలుగజేయు ననుట యదార్థమే. ఈ పెంపుదల వ్యవసాయ ఉత్పత్తి ప్రోగ్రాములకు కూడ నష్టం కలుగజేయవచ్చును ధరల పెంపుదలవల్ల కలుగు ఇబ్బందులను, వ్యత్యాస ములను వివరిస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు 14-6-74 వ తేదీన కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులకు లేఖ వ్రాసినారు దానిలో యీ క్రింది చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది 1—6—74 పూర్వమున్న ఎరువులు పూర్వపు ధరలకు అమ్మవలసినదిగా నిర్దేశిస్తూ ఉత్తరువులు జారీ చేయవలయును ఈ ధరల

పెంపుదలను పునఃపరిశీలన చేసి న్యాయమైన ధరలకు తగ్గించవలెను భవిష్యత్తులో యీ విధమైన ధరలు మార్పుచేయతలపెట్టినపుడు ముందుగా రాష్ట్ర ప్రభుత్వములను సంప్రదించి వారి అభిప్రాయములను పరిశీలించి చర్య తీసుకొనవలసిందిగా కోరడమైనది 20-6-74 తేదీన ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖా మంత్రిగారిచే ఏర్పాటు చేయబడిన సమావేశములో యీ విషయమును మధ్యతరహా నీటిపారుదల శాఖామాత్యులు చర్చించినారు పూల్ నుండి 1-6-74 తేదీకు పూర్వము సప్లయి కాబడిన ఎరువులను పూర్వపు రేట్లకే అమ్ముటకు కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులు అంగీకరించినారు నాన్ పూల్ ఎరువుల విషయంలో ఎలాంటి ఉత్తర్వులను ఇచ్చు అభిప్రాయము కేంద్ర ప్రభుత్వమునకు ఉన్నట్లు కనుపించటం లేదు రాష్ట్ర ప్రభుత్వమే వ్యాపారులను పూర్వపు రేట్లకే అమ్మునట్లు ప్రోత్సహించవలసినదని, అది సాధ్యము కానిచో న్యాయశాఖను సంప్రదించి చట్టరీత్యా ఎట్టి ఉత్తర్వులు జారీ చేయవచ్చునో ఆలోచించవలసినదిగా సలహా ఇవ్వబడినది 1-6-74కు పూర్వము ఉన్న పూల్ ఎరువులను పూర్వపు రేట్లకే అమ్మవలయునని అందరి కలెక్టర్లకు 21-6-74వ తేదీన టెలిగ్రాముద్వారా ఉత్తరువులు ఇవ్వబడినవి ఈ ఉత్తరువులు పంచదార మిల్లులకుకూడ తెలియపర్చవలసినదిగా కలెక్టర్సుకు ఉత్తర్వులు ఇవ్వబడినవి వ్యాపారస్థులు పూర్వపు ధరలపైననే అమ్మునట్లు చేయుటకు ఉత్పత్తిదారులతో ప్రయత్నములు జరుగుచున్నవి వారు నిర్ణయిము తీసుకొనువరకు నాన్ పూల్ ఎరువుల అమ్మకము ఆపవలసిందిగా 21-7-74వ తేదీ అందరి కలెక్టర్లకు టెలిగ్రాముద్వారా ఉత్తరువులు ఇవ్వబడినవి 22-6-74వ తేదీన వ్యవసాయశాఖ డైరెక్టరు ఉత్పత్తిదారులతో చర్చించినారు ఈ చర్చల పర్యవసానముగా ఉత్పత్తిదారులు తమ డీలర్లు 1-6-74కు పూర్వము వచ్చిన ఎరువులను పూర్వపు రేట్లపై విక్రయించునట్లు సలహా ఇచ్చుటకు అంగీకరించినారు ఈ నిర్ణయమును అందరి కలెక్టర్లకు తెలియజేస్తూ 22-6-74వ తేదీన వ్యవసాయశాఖ డైరెక్టర్‌గారు టెలిగ్రాముఇచ్చినారు వ్యాపారస్థులతో సంప్రదించి తగు చర్య తీసుకోవలసిందిగా కూడ కోరబడినారు. ఉత్పత్తిదారులతో జరుగు ప్రయత్నము విఫలమైనఎడల 1-6-74వ తేదీకిపూర్వము ఉన్న నాను పూల్ ఎరువులను, పూర్వపు ధరలకే అమ్మించుటకు చట్టరీత్యా తీసికొనవలసిన చర్యలను గురించికూడ ప్రభుత్వము ఆలోచించుచున్నది ఈ పైన తెలుపబడిన విధముగా 1-6-74కు పూర్వము ఉన్న ఎరువులను పూర్వపు ధరలకే అమ్మించుటకు తగిన చర్యలు తీసుకొనబడినవి. కేంద్ర ప్రభుత్వమును ప్రస్తుతపు ధరలకు తగ్గించవలసినదిగా కోరడమైనది

శ్రీ సి. వి కె రావు —అధ్యక్షా, ఈ ఎరువుల ధరలు చాలా అరాచకంగా, ఎక్కువగా పెరిగిపోయాయి మంత్రిగారు చాలా గ్రంథం చెప్పారు వడ్లగింజలో బియ్యంగింజ—అన్నట్లు పూల్ నుండి అమ్మే ఎరువులకు ఇంత ధర అని, నాన్ పూల్ ఎరువులకు ఇంత ధర అని నిర్ధారణ చేశారు ఏమైనా ఎరువుల ధరలు 50 పర్సెంట్ పెరిగినవన్నది వాస్తవము మీరు కలెక్టర్స్‌కు ఉత్తర్వులుయిచ్చారు కలెక్టర్స్‌కు ఉత్తర్వు లిచ్చామని చెప్పటమేనా మంత్రిగారు చెప్పే జవాబు?

అక్కడ కలెక్టర్ ఏమిచేస్తున్నారని తెలుసుకోవలసిన అవసరం వారికి లేదా? నిజానికి ఎరువుల రేట్లు తగ్గలేదు అక్కడ ఎరువులు తమ ఇష్టం వచ్చినట్లు, వారికి కావలసిన బంధువులకు మిత్రులకు ఇవ్వటం జరుగుతున్నది సామాన్య ప్రజలకు ఎరువులు ముట్టటం లేదు దానిపై నిష్పక్షపాతమైన విచారణ జరిపిస్తారా? ఎక్కడైతే లోపాలు ఉన్నవో, అక్కడ ఆ నియోజకవర్గ శాసనసభ్యుని సంప్రతించి తగిన చర్యలు తీసుకొంటారా? లేదా? భవిష్యత్తులో సరైన పద్ధతి ఏర్పాటు చేస్తారా? తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ అక్కడ పెద్ద భూస్వాములు నలుగురు కలిసి ఒక కమిటీ క్రింద ఏర్పడి తమ ఇష్టం వచ్చినవారికి ఎరువులు ఇచ్చుకొంటున్నారు, ఆ దిక్కు దివాణం లేని రైతులు ఎరువులు దొరకక మామీద పడుతున్నారు కలెక్టర్‌కు ఆదేశం ఇచ్చాము, సరిపోతుంది అని అంటే లాభం లేదు

శ్రీ జె వెంగళరావు —అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు ఇక్కడ ఉన్న సమస్య వేరు వారు మాట్లాడుతున్నది వేరు ఎవరో ఇష్టంవచ్చినట్లు తీసుకొంటున్నారు అని వారు చెబుతున్నది కేస్ లెస్ వారు చెప్పింది ఋజువు చేయగలిగితే యాక్షన్ తీసుకొంటాము

శ్రీ సి వి కె రావు —మిమ్మల్ని అధికారంలో పెట్టిన భూస్వాములు

శ్రీ జె వెంగళరావు —అధ్యక్షా, వారికి ఎరువుల సంగతి తెలియదు సెంట్ భూమి సంగతి తెలియదు ఊరికే ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే సరైనది కాదు ఇక్కడ సబ్‌జక్టు ఒకటి వారు మాట్లాడేది ఒకటి అధ్యక్షా, మీరు కంట్రోలు చేయకపోతే లాభం లేదు

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు —అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా కమిటీలో అందరు భూస్వాములు ఉన్నారని సి వి కె రావుగారు అంటున్నారు ఆ కమిటీలో నేను ఒక మెంబర్ని నేను భూస్వామిని కాదు ఆ కమిటీలో ఎం ఎల్ ఏలు ఉన్నారు సి వి కె రావుగారు అసలు ఇస్యూ తెలియకుండా మాట్లాడటం సరైనది కాదు, I raise an objection

(Interruptions)

శ్రీ సి వి కె రావు —అధ్యక్షా, నేను చెప్పింది వారికి హితవుగా లేకపోవచ్చును నేను నిజం చెప్పాను కనుక వారికి కోపం వచ్చింది

Sri Kudipudi Prabhakara Rao —I crave the indulgence of the Chair He is making aspersions against the Committee and member of the Committee

Sri C V K Rao —I stand by what I have said Biggest landlords they were there This gentleman is such a landlord It cannot be denied These are the landlords who were there, the Collector is hand in glove with them I stand by the charge I have levelled If they consider it wrong they can take a chance How is it they interrupt me while I am speaking out?

Sri J Vengal Rao —Sir, he is becoming uncontrollable

Sri C V K Rao —They own hundreds and thousands of acres and men, They keep Congressmen under their grip

10 20 a m Mr Speaker -It is all over, you please resume your seat

శ్రీ సి వి కె రావు —ముఖ్యమంత్రిగారు కలెక్టరులకు ఆదేశాలు యిచ్చామన్నారు కాదనను, కాని ఆ కలెక్టరులు సక్రమంగా అమలు చేయడంలేదు అమలు చేయడం లేదంటే సభ్యుడు ఏదో తెలియకుండా మాట్లాడుతున్నాడు అంటే పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయవచ్చు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవచ్చు But I am accusing the Government that they want to distribute it to the big land-lords and I stand by it

Sri M Narayana Reddy —Sir the substance of the call attention is to reduce the price of the chemical fertiliser ఈ ప్రభుత్వానికి ఈ ధరలు తగ్గించడానికి అధికారం ఉన్నదా లేదా అనేది వేరు కేంద్ర ప్రభుత్వం ధరలు నిర్ణయించవచ్చు సప్లయి తక్కువ ఉండడంవల్ల బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరలు 90 100 రూపాయలు ఉన్న యూరియా బాగ్ 260 రూపాయలకు బ్లాక్‌లో అమ్ముతున్నది ప్రైవేటు సెక్టార్‌లో నాన్‌పూల్ ఫర్టిలైజర్ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకొని సెంట్ పర్సెంట్ డిస్ట్రిబ్యూషన్ అధికారం ఉంచుకొనడానికి కేంద్ర ప్రభుత్వంతో డెలిగేషన్ ఆఫ్ పవర్స్ అండర్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్టు గాని లేక యితర ఉత్తరువు ద్వారా గాని ఆ అధికారం తీసుకోవాలని సూచిస్తున్నాను సింధేగారు రెండు మూడు రోజులలో హైదరాబాద్ వస్తున్నారని ఈ రోజు పత్రికలలో చదివాను. అది ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా అవసరం ఉన్నది ఫర్టిలైజర్ కన్‌సంప్షన్ ఎక్కువగా మన స్టేటులో ఉన్నప్పుడు రైస్ ప్రొక్యూర్‌మెంట్ కూడ సెంట్రల్ పూల్‌కు అన్ని రాష్ట్రాలకంటె మన రాష్ట్రం ఎక్కువగా యిచ్చినప్పుడు యిది అవసరం అని ఆ అధికారం తీసుకోవాలని సూచన మన రాష్ట్రంలో కెమికల్ ఫర్టిలైజర్ కన్‌సంప్షన్ తక్కువ చేయాలంటే యితర మెన్యూర్స్, కంపోస్ట్ మెన్యూర్, ఫిష్ మెన్యూర్ వాడే అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను ఫిష్ మెన్యూర్ మంగుళూరులో చాల పెద్ద ఎత్తున 50 సంవత్సరాల నుంచి తయారు అవుతున్నది దాని ధర 50 కె జి లు 50 రూపాయలకంటె తక్కువ ఉంటుంది Which is equally good అని మైసూరు రాష్ట్ర డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్, యితరులు సర్టిఫై చేశారు కంపోస్టు మెన్యూర్ విషయంలో గుజరాత్‌లో రీసర్చిజరిగివచ్చేసంవత్సరం ఫుల్ ప్రొడక్షన్ చేస్తామన్నారని పత్రికలో యిటీవల చదివాము కంపోస్టు మెన్యూర్ కూడ మన రాష్ట్రంలో ఫ్యాక్టరీ పెట్టి సిటిలో ఉండే కచడాతో తయారు చేయవచ్చు నాన్ కెమికల్ ఫెర్టిలైజర్ పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే చర్యలు తీసుకుంటే కెమికల్ ఫెర్టిలైజర్ కన్‌సంప్షన్ తక్కువ అవుతుంది సివిల్ సప్లయిస్ సెంట్రల్ పూల్‌కు ప్రొక్యూర్‌మెంట్‌కు పంపుతున్నాము రైస్ పైన కొంత కాలం నుంచి బోనసు లభిస్తున్నది కొన్నికోట్ల రూపాయల వరకు వచ్చేది అగ్రికల్చర్ ప్రొడక్షన్ సబ్సిడీ గాని ఆ ఉత్పత్తి పెరుగుదలకు దాని సహాయం కొరకు ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఆ ఎక్యుమలేటెడ్ ఫండ్స్, ఫర్టిలైజర్ సబ్సిడీ నాన్ కెమికల్ ఫర్టిలైజర్

ఉత్పత్తి కొరకు లెవి ప్రైసెస్ పెంచడానికి ఉపయోగించాలని సూచన కాస్టు ఆఫ్ కల్టివేషన్ ఎక్కువ అయిన దానికి లెవి ప్రైస్ అన్ పాడి షుగర్ కేన్ ఈ రెండు ప్రైసెస్ ఎక్కువ చేసే అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను

శ్రీ పి జనార్ధనరెడ్డి —అధ్యక్షా, ఫర్టిలైజర్ 90 పర్సెంటు నుంచి 100 పర్సెంటు వరకు ధరలు పెరగడం జరిగింది ధరలు పెరగడానికి కారణం ఏమిటి? అది ఎక్స్‌ప్లెయిన్ చేయాలి సెంట్రల్ గవర్నమెంటు నాన్‌పూల్ ఫర్టిలైజర్ మేనేజిమెంటుతో కొల్యూడ్ అయి ధరలు పెంచిందనే వాదన యున్నది నాప్తా ధర 8 పర్సెంటు పెరిగిందని వేరే వాళ్ళు చెపుతున్నారు ఇక్కడ సెంట్ పర్సెంటు పెరగడానికి దానికి వ్యత్యాసం ఉన్నది 29వ తేదీనాడు ప్రైస్ పెరిగిందని అనౌన్స్ కాగానే అంతకు ముందు రిలీజ్ అయిన బాగ్స్ మార్కెట్‌లో క్రొత్త ప్రైస్ 100 పర్సెంటు పెంచి అమ్ముకున్నారు 5, 6 రోజుల తదుపరి వెనుకటి ధరలకు యివ్వాలని స్టేట్ గవర్నమెంటు స్టేట్‌మెంటు యిచ్చినది ఆ రైతుల గతి ఏమి కావాలి? అన్యాయంగా లాభాలు లక్షలకు లక్షలు క్రొత్త ప్రైస్ మీద సంపాదించిన ఆ షావుకారులు వాపసు యిప్పించే ఏర్పాటు చేస్తారా? ఇదివరకటి అగ్రికల్చర్ మినిస్టర్ ద్వారా డిఫరెంట్ స్టేట్‌మెంట్సు వచ్చినాయి ఒకసారి ఆగ్రో యిండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేయిస్తాము మొత్తం ఫర్టిలైజర్, యింకోసారి డి సి ఎమ్. ఎస్ ద్వారా ఫెడరేషన్ ద్వారా పంచుతామని అన్నారు ఇప్పటికి ఆ నిర్ణయం జరగలేదు పాత స్టాక్ విషయంలో కలెక్టరులకు ఆదేశాలు యివ్వడం జరిగింది అన్నారు కాని ఆ ప్రైస్ మీద డిస్ట్రిక్టులో అమ్మడం లేదు రైతులు ఎరువులు వాడుకొనే రోజులు వచ్చాయి వర్షాలు పడ్డాయి పాత ప్రైస్‌కు పాత స్టాక్ ఎప్పుడు అమ్మిస్తారు? ప్రైస్ పెంచిన దానికి కారణం ఏమిటి? దానికి రేషనల్ ఏమిటో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

* శ్రీ కె సోమేశ్వరరావు —అధ్యక్షా ఈ నోటీసు యిచ్చే నాటికి పాత రేట్స్ అమ్మాలని యున్నది పంచాదార ఫ్యాక్టరీ 1-6-1974 పూర్వం కొనుగోలు చేసినటువంటివి అన్నీ ఫ్యాక్టరీ ఓనర్స్‌కు రిలీజ్ యివ్వకుండా డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గాని ప్రభుత్వం గాని డిలే చేసి ఒకటవ తేదీ తరువాత వచ్చిన క్రొత్త రేట్స్ ప్రకారం అమ్మమని చెప్పినారు రైతులు వెళ్లి ఫ్యాక్టరీ వారిని అడిగినా కూడా యిప్పుడు ఉన్న రేట్స్ ప్రకారం అమ్మమని డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ నుంచి ఆర్డర్స్ ఉన్నాయని చాలమందిని యిబ్బంది పెట్టారు చిత్తూరు, తణుకు వంటి ఫ్యాక్టరీలలో పాత రేట్స్‌కు అమ్మడం జరిగింది ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో యీ నోటీసు 10-30 a m యిచ్చాము తరువాత, మళ్లీ మేము 1-6-74కి పూర్వం వున్న రేటుకు అమ్మమని చెప్పామని అన్నారు ఇప్పటి రేటు ప్రకారం చూస్తే, పెద్ద రైతు చిన్న రైతు అనే తారతమ్యం లేకుండా ఎవరూ కొనుక్కొనలేని పరిస్థితి వుంది చాలా విపరీతంగా రేట్లు పెరిగిపోయినవి తరువాత, కార్డ్సు సిస్టమ్ ప్రకారం

పంచాలనే నిర్ణయం తీసుకున్నామన్నారు ఇప్పటికే సీజన్ వచ్చేసింది ఈ సమయంలో రైతుకు యివి చాలా అవసరం ఈ విషయాన్ని మన ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, దీనిని ఏదో ఒక రూపంలో సెటిల్ చేయకపోతే ప్రొడక్షన్ చాలా దెబ్బతినే పరిస్థితి వుంది కాబట్టి, వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో కలెక్టర్సు అందరికీ టెలిగ్రామ్స్ యిచ్చాము 21–6–74 వ తేదీన నాన్‌పూల్ సరుకును పంచవద్దు నిలపమని అన్నారు ఇప్పుడు సెకెండ్ క్రాప్, పాడి క్రాప్ వుంది, డ్రైక్రాప్స్ బోలెడు వున్నాయి, సీడ్ ప్రొడక్షన్ ప్లాట్స్ వున్నాయి వీటన్నింటికీ యివ్వకుండా నిలిపివేస్తే చాలా ప్రమాదికరమైన పరిస్థితి వస్తుంది ఎందుకు యిటువంటి నిర్ణయం తీసుకుని కలెక్టర్లందరకూ టెలిగ్రాములు యిచ్చారో తెలియడం లేదు, ఇంకొక విషయం కూడా మంత్రిగారు తమ సమాధానంలో ప్రస్తావించలేదు అది సబ్సిడీ విషయం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ యిస్తూ వచ్చింది రూ 400 కోట్లు మొత్తం దేశానికంతటికీ దానిని ఉపసంహరించుకుంది ఇప్పుడు యీ రాష్ట్రానికి సంబంధించినంతవరకూ కొంత కేంద్రం, కొంత రాష్ట్రం సబ్సిడీ భరించి, ధర పెరగకుండా చూసే మార్గమేమైనా వుందా ? అనేది తెలుప వలసివుంది ఈ ధర పెరగడమే గాకుండా, బ్లాకుమార్కెట్‌లో యింకా ఎక్కువ పెరిగిందనే దానికి కారణం—ఇక్కడ నుంచి సరుకు విడుదల కాలేదు. ఆగ్రో–ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారికి పూల్ సరుకు అప్పజెప్పారు, మార్కెటింగ్ ఫెడరేషన్ వారికి నాన్–పూల్ సరుకు అప్పజెప్పారు ఇద్దరు అధ్యక్షులూ యీ శాసనసభలోనే వున్నారు ఇక్కడ నుంచి సరుకు విడుదల కాలేదు కాబట్టి, అక్కడ బ్లాక్‌మార్కెట్‌లో కొనవలసిన పరిస్థితి వస్తున్నది ఆ ఇద్దరు అధ్యక్షులతో వెంటనే ప్రభుత్వం సంప్రదించి, పూల్ సరుకు, నాన్‌పూల్ సరుకు వెంటనే విడుదల చేయగలిగితే బాగుంటుందని కోరుతున్నాను

శ్రీ జె చొక్కారావు —అధ్యక్షా ధరలను విపరీతంగా కేంద్రప్రభుత్వం పెంచింది దీనికి రాష్ట్రప్రభుత్వానికికూడా ఎంతో బాధ కలిగింది మన ముఖ్యమంత్రిగారు వెంటనే కేంద్రప్రభుత్వానికి వ్రాయడం, ఈవిధంగా ధరలు పెంచేటప్పుడు రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించకుండా చేయడం సరియైనపద్ధతి కాదని కోరడం జరిగింది అంతేకాదు 1-6-74 నుంచి కేంద్రప్రభుత్వం తనకు వున్న ధరలను పెంచే అధికారాన్ని వుపయోగించి, ధరలను పెంచుతున్నట్లు ప్రకటించినప్పుడు. పాతస్టాకును పాతరేటుకి అమ్మించేశక్తి రాష్ట్రప్రభుత్వానికి లేకపోవడం, అందులో పూల్‌కు సంబంధించి. అంతకుముందు రిలీజు అయినదానిని ఎక్కువధరకు అమ్మి, దాని డిఫరెన్స్‌కూడా కేంద్రప్రభుత్వానికి చెల్లించమని వారు కోరినప్పుడు, మన ముఖ్యమంత్రిగారు ఎంతో గట్టిజవాబు వ్రాయడంతో, ఎంతో వత్తిడి తేవడంతో కేంద్రప్రభుత్వం ఒప్పుకుని పూల్ వరకువున్న స్టాకుఅంతాకూడా పాతరేట్లప్రకారం అమ్మవలసినదని ఆ అధికారం సాధించాము. అది ఎంతో పెద్దవిషయమని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. నాన్‌పూల్‌కు సంబంధించి

అదికూడా కేంద్రప్రభుత్వాన్ని ఉత్తర్వులు యివ్వమని, వారు జారీచేసిన నోటిఫికేషన్‌లో మార్పుతెమ్మని కోరాము వారు వాలంటీర్‌గా పర్‌స్యూచేసి సాధించమని అన్నారు దానికికూడా ప్రయత్నం జరుగుతున్నది ఇప్పుడే గౌరవసభ్యులు శ్రీనివాసుల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, 21 వ తేదీన నాన్‌పూల్ స్టాకుఅమ్మకం స్టాప్‌చేయమని చెప్పడం ఎందుకు జరిగింది ? ఈనాడు రైతులకు పంపిణీ త్వరగా జరగాలన్న విషయం ప్రభుత్వానికి తెలియనిదికాదు ఆరోజున స్టాప్ చేయమని వెంటనే మాన్యుఫాక్చరర్స్‌ను పిలిచి వారిని ఒప్పించి, పాతస్టాకు అంతా పాత రేటుప్రకారము వారికి సంబంధించిన డీలర్సుకు వారినే ఆదేశాలు యివ్వమని కోరడం, వారు ఆదేశాలు యిచ్చినతరువాత, ఆ 22వ తేదీన ఈమాట ఒప్పుకున్న తరువాత, ఆదేరోజున అందరు కలెక్టర్సుకు వైర్‌లెస్ ద్వారా చెప్పడం జరిగింది. డీలర్సు అందరినీ మీరు పర్‌స్యూచేసి పాతరేటు ప్రకారం అమ్మించాలని చెప్పడంజరిగింది అన్నిటికంటెముందు గౌరవసభ్యులు నారాయణరెడ్డిగారు చెప్పినట్లుగా, ఈ కంట్రోలు, ఈ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యివ్వమని కేంద్రప్రభుత్వానికి ఒకసారి కాదు, ఉత్తరాల ద్వారా నే కాదు కీ శే సుబ్బారెడ్డిగారు ఉపముఖ్యమంత్రిగారు మన ముఖ్యమంత్రిగారు రెండుమూడుసార్లు వెళ్లి మాట్లాడి వత్తిడిచేసినప్పటికికూడా కేంద్రప్రభుత్వం ఆ అధికారాన్ని రాష్ట్రప్రభుత్వానికి యివ్వనప్పుడు, డిఫెన్స్ ఆఫ్ ఇండియా అధికారాన్ని తీసుకుని, ఈ రాష్ట్రంలో నూటికి నూరు పర్సెంట్ ఈ గవర్నమెంటు పాలసీ ప్రకారంగానే అమ్మించాలని, రాష్ట్ర ప్రభుత్వం మీఅందరియొక్క సహకారంతో ఎంతోపెద్దచర్య తీసుకున్నదనిమాత్రం నేనుమీకు మనవిజేస్తున్నాను

ఇకపోతే, ఇప్పుడు మన రాష్ట్రానికి వస్తున్న కోటా తక్కువ అని, దానిని పెంచడంకొరకు మన ముఖ్యమంత్రిగారు పదే పదే వత్తిడిచేయడం, దానితో సుమారు 8 వేలకంటె కొద్దిగా ఎక్కువ నైట్రోజన్ కోటాను పెంచుకోగలిగాము అంతటితో తృప్తిపడి వూరుకోలేదు ఇంకా మన అవసరం ఎక్కువగావున్నది ఆంధ్రప్రదేశ్ వ్యవసాయికరాష్ట్రం ఈ రాష్ట్రానికి కోటా, ఎలాట్‌మెంట్‌లో లోపం జరగకూడదని కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించడంకొరకు ఎన్నోరకాలుగా హెచ్చరిస్తున్నాంకూడా. అందుకుగాను శక్తివంచనలేకుండా ప్రయత్నం జరుగుతున్నది గతసంవత్సరం ఎరువులు తక్కువగావుండి, బ్లాక్‌మార్కెట్‌లో ఎక్కువగా పెరిగి, రైతులపై హెచ్చుగా భారంపడి నానా బాధలకూ గురికావడం జరిగింది గత శాసనసభలో గౌరవసభ్యులు కాంగ్రెసు పక్షసభ్యులుగాని, ప్రతిపక్ష సభ్యులుగాని సూచనలు యివ్వడంజరిగింది ఆసూచనలమేరకు హండ్రెడ్ పర్సెంట్ పంపిణీ చేయిస్తూ, జిల్లా కమిటీస్‌పెట్టి సమితి కమిటీస్‌పెట్టి, గ్రామగ్రామానికి కార్డ్సుయిచ్చి పంపకం చేయాలనే విధానం రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం జరిగింది ఇది సులభమైన విషయం కాదు విమర్శలతో సరిపోదు ఈ విధానాన్ని అమలుచేయడంలో ప్రభుత్వం నిమిష నిమిషానికీ ఏ చర్యలు 10 40 a m. తీసుకోవాలో ఆ చర్యలు తీసుకుంటోంది

Sri C V K Rao —That is a falsehood ప్రతి నిమిషమూ చర్య తీసుకొంటుంటే మరి యీ గొడవంతా ఎందుకు వస్తుంది ?

శ్రీ జె చొక్కారావు —వారు నేను చెప్పేది పూర్తిగా వినాలి సి వి కె రావుగారు ఏ సలహా చెప్పినా, ఏది రాంగ్ అన్నా— ఏది రాంగో, ఏది రైటో యీ సభ తెలపవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను గౌరవ సభ్యులు ఏ పక్షంవారైనా కేవలం విమర్శించడం కాదు నేను మీతో కూడా సవినయంగా మనవిచేస్తున్నాను ఏది రైటో, ఏది రాంగో యీ సభ తెలుపవలసిందిగా ప్రార్థిస్తున్నాను

శ్రీ సి వి కె రావు —నేను యీ ఛాలెంజి తీసుకొంటున్నాను

శ్రీ జె చొక్కారావు —కార్డులు యివ్వలేదు ఇది సులభమైన విషయం కాదు. నాకు తెలుసు, ఎన్ని లక్షల మందో రైతులున్నారు, ఎంతో మందికి పంపకం జరగాలి జిల్లా కమిటీలున్నారు భూస్వాములు ఉన్నారు—ప్రతి గౌరవసభ్యులు కూడా వారికి సంబంధించిన సమితిలలో సభ్యులే కదా జిల్లాలలో ఎలాటు అయినదీ, సమితులలో ఎలాటు అయినదీ

శ్రీ ఎం ఓంకార్ —మేము యీ అసెంబ్లీకి వచ్చేవరకూ మా దగ్గర కమిటీయే ఫారం కాలేదు

శ్రీ ఎ హనుమంతరావు (కొవ్వూరు) —మంత్రిగారు యిచ్చిన ఆర్డర్సు చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ యీనాటికి కూడా అమలు చేయలేదు యూరియా బస్తా ఒక్కంటికీ 104 రూ ల చొప్పున వసూలు చేస్తున్నారు

శ్రీ జె చొక్కారావు —ఆర్డర్సు ఉన్నాయి తప్పులు చేసిన వారిమీద చర్య తీసుకోడానికి వెనుకాడము కానీ, కేవలం ప్రభుత్వ పరిపాలనతోనే యివన్నీ సాధించలేము ఇంత క్లిష్ట సమస్య ఉన్నప్పుడు అన్ని పక్షాల ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించి, కొంత బరువు మోసి నిర్వహించుకోవలసిన అవసరమున్నది ఈనాడు ప్రభుత్వం చేస్తున్నది, అధికారుల మీద బాధ్యత ఉన్నది బాధ్యత తప్పితే వారిమీద కఠిన చర్యలు తీసుకుంటాను కానీ యీ విషయంలో గౌరవసభ్యులే కాదు, మొత్తం రైతాంగమంతా కూడా సహకరించవలసిన అవసరమున్నది పై దేశాలనుంచి నాఫ్తా రాకపోతే—ఎరువులు రాకపోతే, ఫర్టిలైజర్సు తగ్గినప్పుడు ఆల్టర్నేటివు ఏర్పాటు చేసుకోకుండా ఉండడం మంచిది కాదు పంచాయతీ సమితులకు ఎరువులు వచ్చినప్పుడు—మొత్తం జాతి అంతా నిలబడి ఎదుర్కొని ఉత్పత్తి పెంచవలసిన క్లిష్ట సమస్య యిది అని మనవి చేస్తున్నాను

శ్రీ యం నాగిరెడ్డి —నేఫ్తా కొరత అయితే ఎకరానికి రెండు బస్తాలు యిచ్చే బదులు ఒక బస్తాయే యివ్వవచ్చు, కానీ వంద రూపాయలది మూడు వందల రూపాయలు ఎందుకు అవుతుంది ? దీనికి కారణం ప్రభుత్వం అసమర్థత కాదా ?

శ్రీ జె చొక్కారావు — యీనాడు పంచడానికి, కార్డు సిస్టం—పంచాయతి సమితులలో ఒక్కడ లీడర్‌షిప్‌కు అప్పచెప్పడం జరిగింది

మిస్టర్ స్పీకర్ — శ్రీనివాసులురెడ్డిగారు రెయిజ్ చేసిన ముఖ్యమైన పాయింట్సుమీద మీ జవాబు రాలేదు 1-6-1974 నుండి 21-6-1974 వరకూ నాన్‌పూల్ ఫర్టిలైజరు రివైజ్డు రేట్సు ప్రకారం మన స్టేటులో అమ్మబడిందా? ఇప్పుడు దానిని స్టాప్ చేశారా? ఈ మధ్యలో హాయ్యర్ రేటుకు అమ్మివుంటే వారి విషయం ఏ విధంగా సాల్వ్ చేయబోతున్నారు?

శ్రీ జె చొక్కారావు —కాల్ ఎటెన్షను తీర్మానం ఉన్నప్పుడు ఎవరు మాట్లాడినా అప్ టు ది పాయింటు—ప్రభుత్వం సమాధానం యిస్తుంది మాకు కూడా మీరు ప్రొటెక్షను యివ్వాలి

శ్రీ ఎం నాగిరెడ్డి —ఆన్సర్ టు ది పాయింటు కూడా ఉండాలి కదా

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి — నావి రెండు పాయింట్సు ఒకటి సబ్సిడీ విషయం రెండవది తమరు యిప్పుడే చెప్పారు కలెక్టరులకు ఎప్పుడు పంపించారు ఎప్పుడు పరిష్కారమవుతుంది, మరల రైతుకు ఎప్పుడు ఇస్తారనేది కూడా చెప్పాలి వారు

శ్రీ జె చొక్కారావు —సబ్సిడీ విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నామని మరల మనవి చేస్తున్నాను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ యివ్వ లేనప్పుడు —యిది చాలా పెద్ద సమస్య ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమైతే చాలా సంతోషం రాష్ట్ర ప్రభుత్వం వనరుల గురించి బడ్జెటులో చెప్పడం జరిగింది దేనికి తగ్గించి దీనికి కేటాయించమంటారో గౌరవ సభ్యులు చెబితే తప్పకుండా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది ఆ విధంగా స్పెసిఫిక్‌గా సజషన్ యివ్వాలని కోరుతున్నాను మొదటి జూన్ తరువాత కేంద్ర ప్రభుత్వం రివైజ్డు రేట్సుమీద నిర్ణయం చేసిన తరువాత 8 వ తేదీవరకూ పాత రేట్సుమీద అమ్మాలన్నప్పటికి చాలావరకూ రివైజ్డు రేట్సుమీద అమ్ముకున్నారు అది అపాలంటే, మనకు లీగల్‌గా ఏమీ అధికారం లేదు త్రిశేషులు సుబ్బారెడ్డి గారున్నప్పుడు పాత రేట్సుకు అమ్మించాలని ఫైలుమీద వ్రాయడం కూడా జరిగింది 8 వ తేదీన సుబ్బారెడ్డిగారి అంత్యక్రియలు జరిగిన తరువాత వెంటనే 9 వ తేదీన యిక్కడ మాట్లాడి నాన్‌పూల్‌ది అమ్మకుండా ఉంచాలని నిర్ణయం తీసుకోబడింది, 9 వ తేదీన యీ విషయం చర్చించి 10 వ తేదీన మాన్యు ఫాక్చరర్సును పిలిచి మాట్లాడడం జరిగింది వారు పట్టణలో చాలా మంది లేరు ఒకరిద్దరుంటే వారిని పిలిచి, ఏదో అధికారం దొరికిందని అధికలాభాలు సంపాదించాలని డీలర్సు చేసే పద్ధతి మంచిది కాదని చెప్పడం జరిగింది ఎంత చెప్పినప్పటికీ వారు ఒప్పుకోలేదు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాయడం జరిగింది గౌరవ సభ్యులు శ్రీనివాసురెడ్డిగారు చెప్పినట్లు సీజను కనుక రైతులు దెబ్బతినకుండా ఒక కండిషనుగా పెట్టి రివైజు అయితే డబ్బు

వాపస్ చేయాలని ఆ మేరకు ఆదేశాలు యివ్వడం జరిగింది ఫూల్ ఫర్టిలైజర్సు వరకు సాధించాము, అది అందరికి పాతరేటే నాన్ ఫూల్ విషయంలో మాన్యు ఫాక్చరర్సను ఒప్పించుకున్నాము కలెక్టరులనందరికీ డీలర్సుతో గట్టిగా సంప్రదించి అమలు చేయమని చెప్పాము అమలు చేయపోతే కఠినమయిన విషయంగా తీసుకొని లీగల్ స్టెప్స్ తీసుకోడానికి తీవ్రంగా ఆలోచిస్తున్నాము అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మరొక తీవ్రమైన చర్య కూడా ప్రభుత్వం తీసుకొంటుందని మనవి చేస్తున్నాను

10-50 a m శ్రీ సి వి కె రావు — ఇప్పటికి మూడు 'తీవ్రాలు' ఐపోయాయి

శ్రీ కె సోమేశ్వరరావు — 21 వ తారీఖు నాటికి ఉత్తరువులు ఇచ్చామని అన్నారు శ్రీనివాసులురెడ్డి గారు చెప్పినట్లుగా, చిత్తూరు, తణుకు ఫాక్టరీలు పాతరేట్లకే అమ్మారు చాగలు ఫ్యాక్టరీ కూడా ఉందట మిగతా ఫ్యాక్టరీలు క్రొత్త రేట్ల ప్రకారం అమ్మారు. ఇది నిజం కాదా? అగ్రికల్చరల్ డైరక్టరు ఏమి చేసారు?

శ్రీ జె చొక్కారావు — ఏవైనా చక్కెర ఫాక్టరీలు క్రొత్త రేట్లకు అమ్మినా పాత రేట్లకే పైసలు ఇవ్వవలసిందని కలెక్టర్లకు వ్రాసాము ఏ ఫ్యాక్టరీ అయినా సరిగా వ్యవహరించకపోతే ప్రభుత్వమే ఫర్టిలైజరును తీసుకుంటుంది దీనికి సంబంధించి కొంత వుయ్యూరు ఫ్యాక్టరీకు కూడా ఉంది నేటి ఉదయమే కృష్ణా కలెక్టరుతో మాట్లాడాను. పాత రేట్లకే అమ్మించడం జరుగుతోంది ఇదివరకే అమ్మించిన దానికి ఏఏ రైతులకు అమ్మారో ఆ లెక్కలను బట్టి కలెక్టరు కఠినంగా వ్యవహరించి వాపసు ఇప్పించాలని చూస్తున్నాం ఈ రోజు కో-ఆపరేటివ్ రిజిస్ట్రారుగారితో మాట్లాడదలచాను కో-ఆపరేటివ్ చక్కెర ఫాక్టరీలు ఈ తప్పులు చేయకూడదని, చేస్తే కఠినమైన చర్య తీసుకోబడుతుందని చెబుతున్నాను ప్రవేటు డీలర్ల విషయం ఎట్లా డీల్ చేయాలో మీ ద్వారా అందరి సహకారం కోరుతున్నాను

శ్రీ బి వెంకటరెడ్డి (నంద్యాల) — కర్నూలు జిల్లాలో క్రొత్త రేట్లకు ఇస్తున్నారు పాత రేట్లకు ఇవ్వడం లేదు 1? వ తారీఖున కలెక్టరునుంచి వచ్చిన టెలిగ్రాం మాకు బి డి వో చూపించాడు స్టాండింగ్ కమిటీ మీటింగ్ అవుతుండగా పాత స్టాకు ఐనా క్రొత్త రేట్లకు అమ్మాలని టెలిగ్రాం తెచ్చి చూపించాడు ఇంతవరకు ఏ డీలరు పాత రేట్లకు ఇవ్వడం లేదు వెంటనే చర్య తీసుకుంటారా? క్రొత్త రేట్లకు తీసుకున్న రైతులకు డబ్బు వాపసు ఇప్పిస్తారా?

శ్రీ ఎమ్ ఓంకార్ — ఆ ఆర్డరును నేను కూడా చూచాను నిజమే.

శ్రీ ఏ. హనుమంతరావు .— చాగల్లులో కూడా జరిగింది.

శ్రీ జె చొక్కారావు — నేను చెప్పాను 21 నాడు ఉత్తర్వులు ఇచ్చామని వారు అడిగిన దానికి నా సమాధానం ఇంకేమీ లేదు స్పెసిఫిక్

పాయింటు చెబితే నేను ప్రయత్నం చేస్తాను పూల్‌కు సంబంధించి అమలు అవుతున్నది ప్రవేటు డీలరుకు సంబంధించిన దానిలో ప్రభుత్వం—

మిస్టర్ స్పీకర్ — వెంకటరెడ్డి గారు చెప్పింది ఏమిటంటే 18 న రివైజ్డ్ రేట్ల ప్రకారం అమ్మాలని ఆర్డరు వచ్చిందని

శ్రీ జె చొక్కారావు — మొదట ఇచ్చాంగదా చెప్పాను దా నాకు అధికారం వచ్చింది ఏనాడు? కేంద్రప్రభుత్వంతో సాధించక ముందు ఎట్లా వాయాలి?

మిస్టర్ స్పీకర్ —అప్పుడే ఎందుకు ఫ్రీజ్ చేయలేదు? 21వ తారీఖున ఇచ్చింది ఆ రోజునే ఎందుకు చేయలేదు? When the Chief Minister has written to the Government of India why did you not freeze the entire stock ?

శ్రీ జె చొక్కారావు —స్టాప్ చేయగాలంటే శ్రీనివాసులురెడ్డి గారు ఏమన్నారో చూసారుగదా పూల్ విషయంలో తగాదా ఉండదు ప్రభుత్వానికి సంబంధించినది కనుక ఎవరికి రిఫండ్ చేయాలన్నా చేస్తాం ప్రవేటు డీలర్ల విషయంలో ప్రయత్నం జరుగుతోంది

(2) re Government's decision to form a State Level Corporation to procure paddy

Sri M Narayana Reddy — Sir, with regard to the decision of the Government to form a State level Corporation, I may point out that, at the moment, there are two organisations one is the Food Corporation of India for procurement of rice and also for the supply of rice to the fair price shops, and the other the Co operative agencies for the collection of paddy from the cultivators On account of these two parallel organisations with respect to rice and paddy separately, there is a lot of inconvenience and hardship caused to the cultivators Also the cost of procurement has very much gone up on account of too many overhead charges incurred by the F C I while welcoming the decision af the Government to create a Corporation of their own for the purpose of procurement as well as distribution, I would only seek information as to whether the Government would avoid the levy of those charges which were made by F C I so for, thereby adding to the distribution prices to the consumer For this purpose, I may recall the arrangements made by the then Hyderabad Government Some of the arrangements made by the then Hyderabad Commercial Corporation would be more useful to this Corporation, Sir, One is the then Corporation used to procure locally and keep the stock at every taluk and Firka Headquarters, to avoid unnecessary movement charges Transport to the deficit areas involves sometimes supplies over and above the local requirements and the re-transport of surplus to other places where more quantity is required involves again transport charges Under the then Hyderabad arrangement these unnecessary charges on transport are easily avoided The second is since the State Co operation can reduce lot of overhead charges giving relief to the consumer on one side, there is enough scope for adding to the levy price, having

నిదే బడ్జెటును ఆమోదించడానికి అవకాశం లేదు అమోదించితే అది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధము ఔతుంది అందువల్ల ప్రభుత్వం ఈ స్టేజి మేటు నుంచి బయిట పడడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుంరో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను

Sri J Vengal Rao —Th provision requiring the presentation of the budget in only directory and the rules for the conduct of business clearly lay down that a properly convened meeting cannot be postponed The adjournment of the meeting by the Chairman is clearly in violation of the rules The budget was not passed having been rejected by the majority of the members The Government can pass the budget under Section 55 of the Act according to which if the budget is not sanctioned the Secretary shall submit the budget to the Government who shall approve the budget Therefor the Government have examined the budget estimates for 1974-75 for Zilla Parishad, Nellore sent by the Secretary and oreders approving the budget have been issued In this connection it may be stated that in order to see that the administration of the Zilla Parishad does not come to a standstill, general instructions are issued in April, 1972 that inevitable expenditure like payment of salaries to staff and other expenditure on works for which funds are provided in the budget can be incurred in anticipation of sanction to the budget In Government Memo dated 6-5-74 the attention of the Collector, Nellore was invited to these instructions As the Government have considered the budget estimate and accorded their approval there is no need to place it again before the general body of the Zilla Parishad for consideration

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —ఇప్పటికి యిటువంటి ప్రిసిడెంటు మనరాష్ట్రంలోనే కాదు బహుశా యితర రాష్ట్రాలలో కూడా ఎక్కడా లేదు మామూలుగా బడ్జెటు మీద ప్రభుత్వం శాసన సభలో వోడిపోయినా కూడా మనీ బిల్సు కాబట్టి వెంటనే రాజీనామా చేసే సంప్రదాయం ఉంది అక్కడ చాలా మైనారిటీతో చైర్మను ఉండి బడ్జెటును నెగ్గించుకో లేక వాక్ ఔట్ చేయడం అనేది యిరెగ్యులర్ అని ముఖ్యమంత్రి గారు అది చట్ట వ్యతిరేకం అని చెబుతున్నారు మెజారిటీ సభ్యులు బడ్జెటును తిరస్కరించినట్లు ఒప్పుకోంటున్నారు ఆపరిస్థితులలో అక్కడ ఉన్నటువంటి చైర్మను గారిని, మెజారిటీ సభ్యులు విశ్వాసాన్ని కోల్పోయినటువంటి చైర్మను గారిని, అట్లాగే కంటిన్యూ చేస్తూ ప్రభుత్వం బడ్జెటు పాసు చేసుకుంటూ పోవాలంటే ప్రజాస్వామ్యానికి విరుద్ధముగా ఉంటుంది సూపర్ సీడ్ చేసినప్పుడే యిక్కడ బడ్జెటు ఆమోదించి ఉంటే బాగుండేది మూడు మీటింగులు జనరల్ బాడీవోట్ డౌను చేసిన తరువాత సూపర్ సీడ్ చేసి యిక్కడ బడ్జెటును ఆమోదించిన సందర్భాలున్నాయి సమితులకు సంబంధించి పంచాయత్ రాజ్య వ్యవహారాలలో ఆరి తేరిన వ్యక్తి ఏ పరిస్థితులలోనూ కూడా పూర్తిగా మంచి చర్యతీసుకుంటారని మంచి డెసిషన్ తీసుకుంటారని, ప్రజలకు ఆమోద యోగ్యమైన చర్యతీసుకుంటారని రూల్సుకు భిన్నంగా చేయరని పునరాలోచన చేయాలని కోరుతున్నాను

శ్రీ జె వెంగళరావు —రూలుకు వ్యతిరేకంగా చేసినది ఏమీ లేదు. జిల్లా పరిషత్తు ఆక్టులో ఒక సెక్షను పెట్టము. ఎప్పుడైనా సరే బడ్జెటు రిజెక్టు అయితే అడ్మినిస్ట్రేషను స్టాండ్-స్టిల్ అవుతుంది. స్టాఫ్‌కు శాలరీస్‌కు అవకాశం లేదు. వర్క్సుకి పేమెంటు ఉండదు. ఆ యిబ్బందిని తొలగించడానికి ఆక్టులో ప్రొవిజను ఉంది. పర్‌సీడ్ వెయడం నో కాన్‌ఫిడెన్సు మోషను రావడం తరువాత విషయం. ఇమీడియేటుగా అక్కడ అడ్మినిస్ట్రేషను స్టాండ్-స్టిల్ కాకుండా ఏదు ఆక్టులోనే పెట్టడం. నెల్లూరు జిల్లా మాత్రమే కాదు. రాష్ట్రంలో గత 5 సంవత్సరాల నుంచి యిట్లాంటి సంఘటనలలో యిదే చర్య తీసుకోవడం జరిగింది. ఇందులో పక్షపాతంలేదు. అన్‌డెమాక్రాటిక్ ఏమీ లేదు. చైర్మనుకి మెజారిటీ లేకపోతే నో కాన్ఫిడెన్సులో దిగిపోతాడు. జిల్లాపరిషత్తు అడ్మినిస్ట్రేషను దెబ్బతినకుండా సిబ్బంది జీతాలకు యిబ్బంది లేకుండా ఆక్టులో ఉన్న సెక్షను ప్రకారం చర్య తీసుకోబడింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి —ప్రతి తీర్మానముకు డజిల్లాపరిషత్తులో ఓడిపోతున్నది. బడ్జెటుతో సహా అన్ని ఓడిపోతున్నవి. వాటిని అక్కడ తమా దిస్తూ దానిని అట్లా కంటిన్యూ చేయడము వల్ల అక్కడ కార్యక్రమాలు ఎట్లా సాగడానికి వీలుంటుంది? నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టనంతమాత్రాన ప్రభుత్వము చూస్తూ ఊరుకోనడమేనా? అక్కడ తీర్మానాలు ఆమోదించబడాలా అక్కరలేదా? 11 10 a m

శ్రీ జె వెంగళరావు —డెడ్ లాక్ ఎస్తే ప్రభుత్వము ఏమీ చర్య తీసుకోనాలో ఆలోచిస్తుంది.

## re Indiscriminate arrest and beating of the people in different villages in Gannavaram Taluk

*శ్రీ యమ్ ఓంకార్ —అధ్యక్షా, గన్నవరం ప్రాంతములో జరుగుతున్న పోలీసు అత్యాచారాలను గురించి చాల హృదయావేదనతో వివరించక తప్పదు. ఏప్రిల్ 28వ తేదినాడు వుయ్యూరు నియోజకవర్గపు ఉప ఎన్నిక ఫలితమును ప్రకటించారు. సుమారు గం 2 30 లకు ఫలితము ప్రకటితమైనది. గెలిచిన సభ్యునికి సన్మాన సభ, విజయోత్సవ సభ జరపుటకు ఏర్పాటు జరుగుతోంది. ఇంకొక 5 నిమిషాలలో ఎక్కడివారక్కడకు వెళ్లిపోయే పరిస్థితి వుంది. 3 గంటల సమయములో ముఖ్యమంత్రిగారు కారులో ఎక్కడినుంచో వస్తూవున్నారు. వారి రాక గురించి అక్కడ ఎవరికి కూడ తెలియదు. వారికి దారి ఇప్పించే నిమిత్తము సి అర్ పి అక్కడున్న జనముపైన పడి విచక్షణారహితముగా లాఠీచార్జి చేయడము మొదలు పెట్టారు. ఆ మార్గముగుండా వారు వస్తారని ఎవరికి తెలియదు. అందువల్ల దారి వుంచలేదు. అయినప్పటికి శ్రీమన్నారాయణగారి అబ్బాయి సాగర్ దారి ఇవ్వాలని జనమును సర్దుతూవుంటే ఆ సాగర్‌నే పోలీసులు తన్నడము మొదలుపెట్టారు. వేదికపైనవున్న శ్రీమన్నారాయణగారు, జేజేరావుగారు, మానికొండ సుబ్బారావు గారుఎక్కడికక్కడ జనమును సర్దుబాటు చేస్తూ వుయ్యూరువైపుకు ఊరేగింపును

మళ్లీస్తూవుంటే ఈలోపల ముఖ్యమంత్రిగారు ట్రావెలర్స్ బంగళా వైపుకు వెళ్ళారు వారు అచట పోలీసు అధికారులకు ఏమి ఆజ్ఞలిచ్చారో వారి అంతరంగిక విషయము అప్పటికే ఊరేగింపు వెళ్లిపోయింది కాని పోలీసులు వెంటనే విచ్చలవిడిగా ఎన్నించిన ప్రతి వారి మీద పడి లాఠీ ఛార్జి చేశారు విజయా ఇన్‌స్టిట్యూట్‌లో దూరి మేనేజరున, విద్యార్థులను కొట్టారు మెయిన్ రోడ్ కి ఇరుప్రక్కలావున్న యాదవులు రజకుల ఇళ్ళలో దూరి స్త్రీలు, పురుషులు పిల్లలు వృద్ధులు, అందరిని విచక్షణారహితముగా చితకకొట్టారు సినీమాహాలు దాకా కొట్టుకుంటూ వెళ్ళడం జరిగింది డాక్టరు రాయుడుగారి ఇంటివద్దవున్న వారి చిన్నబ్బాయిని కొట్టారు సందులు, గొందులు వదలలేదు 300 మందివరకు లాఠీ దెబ్బలు తిన్నారు ఎందరిని పట్టుకున్నారో తెలియదు వారి లెక్కప్రకారమే, అరవై మందిని పోలిస్ లాక్ అప్‌లోకి తీసుకుని విపరీతముగా కొట్టారు తీవ్రముగా గాయాలు తగిలిన 12 మందిని హాస్పటల్‌లోకూడ చేర్చారని వారే బహిరంగముగా ప్రకటించడం జరిగింది ఆరాత్రి గడిచినది 30 వ తారీఖునాడు ఉదయము ఇళ్ళలోవున్న సూరపనేని సుబ్రహ్మణ్యం, గోర్టి జేజేరావు, ఇంకా కొందరిని అరెస్టుచేశారు పోలీసు లాక్ అప్‌లో పెట్టారు వారు పెట్టిన చిత్రహింస చెప్పడానికికాదు పోలీసు అనుసరించిన చిత్రహింసలు చెబితే హృదయము అరుక్కుపోతుంది, మోకాళ్ళమీద, మోచేతులపైన కొట్టడము బోర్లగిలా పడుకోబెట్టి పైన పోలీసుఎక్కి నిలుచుండి, అరికాళ్ళను పైకి ఎత్తించి కొట్టడము జరిగింది అరచేతులను వెళ్ళకిలా ఉండునట్లుచాచి, అర చేతు లమీద ఫుట్‌బాల్‌లాగ, బూటుకాళ్లతో యిష్టమువచ్చినట్లుతన్నారు చివరకుబట్టలువిప్పి బీజాలు లేపి బూటుకాళ్ళతో యిష్టము వచ్చినట్లు తొక్కారు నరాల మీద కొట్టడముచేశారు దానితో నపుంసకత్వముకూడ ఏర్పడే అవకాశమువుంది శరీరమంతా హూనం హూనం చేశారు ఈవిధంగా చావకుండా బ్రతకకుండా వుండేవిధంగా శరీరంఅంతా నొప్పిపుట్టేవిధంగా చితక గొట్టేరు నీరు ఇవ్వరు తిండిపెట్టరు దెబ్బలవల్ల కొంతమందికి ఫ్రాక్చర్స్ అయినవి మధ్యయుగమునాటి అనాగరికులుకూడ కూయని బూతుకూతలు కూశారు వారు నేర్పిన నాగరికత ఇదేఅయి వుంటుంది వరుసగా మే 4 వ తేదీవరకు ప్రత్యేకించి చుట్టుప్రక్కల వున్న గ్రామాలపైనపడి వారు వీరు అనే తేడాలేకుండా కాంగ్రెసు వ్యక్తిని వ్యతిరేకించిన ప్రతివానిపైన దాడిచేయడం జరిగింది 30 ఏప్రిల్‌నుంచి మేనెల 4 వ తేదీవరకు ప్రత్యేకముగా మార్క్సిస్ట్ పార్టీపై దాడులు జరుగుతున్నప్పటికి, ఇండిపెండెంటు వ్యక్తిని బలపబచిన ప్రతివారిమీదకూడ జరిగింది 4 వ తేదీ తరువాత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్ట్‌లని లక్ష్యముగా పెట్టుకొని విపరీతమైన దాడులుచేశారు ఇప్పటికి 3 సార్లు ఒకదాని తరువాత ఇంకొకటి అక్యూజ్డ్ లిస్టు పంపుతున్నారు ఛార్జిషీట్ ఫైల్ చేయలేదు గ్రామాలకు గ్రామాల జనాన్ని తీసుకురావడము, కొట్టడము చూస్తూ వుంటే నైజాము కాలపు రోజులు

గుర్తు వస్తున్నవి గ్రామాలలోని భూస్వాములు పోలీసులతో ముందుగానే మాట్లాడి వుంటారు ప్రజలందరినీ తీసికొనివెళ్ళి బాదమంటారు తాము రాగానే మా జనం అని చెప్పగానే వదలమంటారు ఇక్కడ కూడా సరిగా అట్లాగే జరుగుతోంది భూస్వాములు, కాంగ్రెసు నాయకులు ముందుగా పోలీసులకు చెప్పి, పట్టి తెప్పించి కొట్టడం తరువాత వారికి ఏమీ తెలియనట్లు పోలీసుదగ్గరకు వచ్చి "వీరు మా జనము వీరిని వదలండి" అంటే "వీరు మీ జనమా" అని వారిని వదిలిపెట్టడము జరుగుతున్నది ఇప్పటికీ 25 మందమీ కేసులున్నవి ముఖ్యమంత్రిం గాని, పోలీసుకుగాని ఎవరికి దెబ్బ తగిలినది లేదు తల పగిలినది లేదు అనే ఇతర కేసులతోపాటు హత్యాప్రయత్నముఅని సెక్షను 307 క్రిందకూడ కేసులు పెట్టారు అక్కడున్న కాంగ్రెసు నాయకులు భూస్వాములు మాకు ముఖ్యమంత్రి ఆజ్ఞ యిచ్చారు అని చెబుతున్నారు మేము ఏమి చేసినప్పటికి ఫరవా లేదు అని చెబుతున్నారు పోలీసు లాక్ అప్‌లో పెట్టినవారిని 24 గంటలలోపల మజిస్ట్రేటు ముందు హాజరు పరచవలసివుంది కాని రోజుల వారాలతరబడి వుంచేస్తున్నారు మేజిస్ట్రేటు ముందు హాజరు పరచకుండా పోలీసువారే లోపలకు పోయి సంతకము చేయించుకొని రావడము జరుగుతున్నది ఖైదీలు తమపై జరిగిన అత్యాచారాలను మేజిస్ట్రేటుకు చెప్పుకునే అవకాశం యివ్వడం లేదు కొన్ని రోజులవరకు గన్నవరం సబ్ జైలులోనే వుంచి తరువాత మిగతా సబ్ జైల్స్‌కి పంపించారు అనుకోండి ఇంతవరకు నా కిక్కిరిసిన పరిస్థితిలో ఒకరిపై మరి ఒకరు ఉండే విధంగా పడవేసి వుంచారు రాజకీయ కక్ష అల్పబుద్ధి రూపములో ఒకటో రెండు ఉదాహరణలు చెబుతాను గన్నవరంలో రోడ్ ప్రక్కన పూరి గుడిసెలు చిన్న బడ్డీ కొట్లు పెట్టుకొన్నారు పేదలు వాటిని తీసివేసుమంటే తీసివేస్తారు కాని ఏమీ చెప్పకుండా రోడ్ రోలర్ తీసుకువచ్చి అదంతా ధ్వంసము చేశారు తాలూకా ఆఫీసు వద్ద బస్ స్టాండ్ వుంటే జే జే రావుగారి హోటల్ వుంటే, వారిని నష్టపరచడానికి ఆ బస్‌స్టాండ్ అక్కడనుంచి మార్చివేసి ప్రజలకు అసౌకర్యము కలుగచేశారు జేజేరావుగారి ఇంట్లో పోస్టాఫీస్ ఉద్దేశం వుంటే దానిని కాన్సిల్ చేయించడానికి ప్రయత్నము జరుగుతున్నది సమీపములోవున్న కేసరపల్లిలో పాకలను మొత్తం పీకి వేయించారు, వారి దాడులకు గురైన గ్రామాలు తెంపల్లి, గన్నవరం, బుద్ధవరం, కొండపావులూరు, అల్లాపురం, వుయ్యూరు, వులూరు, జగినిపల్లి, కేసరపల్లి, తెన్నేరుపాడు గుణదల దావాజీగూడెం అమునాలపల్లి, అజ్జంపూడి పెనమలూరు పురుషోత్తపట్నం, చిక్కవరం, విజయవాడ బందరు, ఏలూరు, కంకిపాడు గుడిపాడు కడవకొల్లు, కృష్ణాపురం సావరగూడెం, కొండపావు వగైరా గ్రామాలలో అంతులేకుండా రాజకీయ కక్షతో దాడులు చేస్తున్నారు ఇప్పుడు యీ దాడుల net result ఏమిటి ? కూలీలను తక్కువ కూలికి పని చేయండి లేకపోతే వీపు పగులుతుందని అక్కడున్న భూస్వాములు అంటున్నారు కొన్ని వాదనలు చేస్తున్నారు ఇందిరాగాంధిగారు వచ్చినపుడు రాళ్లు రువ్వారు ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు

రాళ్ళు రువ్వారు" అని ఏవేవో చెబుతున్నారు అటువంటి వాటిని మేము సమర్థించేవారము కాదు అటువంటివి మేము మొదటినుండి ఖండిస్తూ ఉంటాము కాని ఆ పని ఎవ్వరు చేసారు ? "నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష" అని మాపై దాడులకు, వారు తయారుచేసిన వారే వారి కార్యక్రమాలతో అసంతృప్తిచెంది అనేకరకాలుగా డిమాన్‌స్ట్రేషన్స్‌లో పాల్గొంటున్నారు వేలాది జనం అనేక రకాలవారు ఉన్నారు ఎవరో చేసినదానికి మేము బాధ్యులమవుతామా ? అదేగనుక అయితే మరి మార్చి 11 వ తేదీనాడు పొట్టిపాడులో పాకలపాటి వెంకటరత్నం అనే మా కార్యకర్తను హత్యచేశారు ఆ ప్రకారం కాంగ్రెసు పార్టీని ఎందుకు నిషేధించలేదు ? చివరకు ఇప్పుడు గెలిచినటువంటి అభ్యర్థి తల కాయ పగలగొట్టారు ఆయన కారును ధ్వంసంచేసి కొట్టారు ఆయన చేతులకు దెబ్బలు తగిలినాయి ఆ రకమైన దౌర్జన్యం చేసింది అఫిషియల్ క్యాండిడేట్ తరఫున వున్నవారు కాదా ? వారిమీద యీ దాడులు ఎందుకు చేయడంలేదు ఆంధ్ర తెలంగాణా ఉద్యమాలలో బహిరంగమయినటువంటి ప్రకటనలు చేశారు ఆ రకంగా చెప్పినట్లయితే మొత్తం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌నే నిషేధించవలసిన పరిస్థితి వుండేది ఆ పనులు ఏమీ చేయలేదు ఒకరి ప్రాణాలకు ఒక విలువ, ఒక సంస్థకు ఒక విలువ మరొక ప్రాణానికి ముఖ్యంగా ప్రతిపక్షములకు సంబంధించినవారి ప్రాణాలకు, వారి యొక్క సంస్థలకు యీ రకమైనటువంటి అన్యాయాలా ? ఈ అన్యాయాలు ఉన్నాయనే సంగతి మేము చెప్పడమేగాదు, వాటిని చివరకు ఎంతమంది ఖండించారు ? ఇతరులకు, చూసేవారలకు, అన్యాయముగా వుంది—తూమాటి బాలకోటేశ్వరరావు అనే ఆంధ్రప్రాంతపు సోషలిస్టు కార్యదర్శి, బి వెంకటేశ్వరరెడ్డి అనే జాయింటు సెక్రటరీ, రాష్ట్రీ స్వతంత్ర పార్టీ విజయవాడ న్యాయవాదులు ఎం వి రామమూర్తి, జనతంత్ర సమాజ్ దొప్పిపాటి మురళీమోహన్, యువ న్యాయవాదుల సమితి, ఆంధ్రప్రాంతపు ఎస్ ఎస్ పి వారు కూడా మే 1 నాడు తాతినేని మురహరిరావుగారి అధ్యక్షతన సమావేశమై ఖండించారు ఆ తరువాత యింకా అనేకమంది యీ రకంగా ఖండించారు కేవలం మేము చేసింది కాదు, అధ్యక్షా మొన్న నేను రాష్ట్ర కమిటి సమావేశానికి వెళ్ళినప్పుడు అందాక వెళ్ళి పరిస్థితి పరిశీలిస్తే చివరకు తేలింది ఏమంటే అనేకమందికి, యీ రోజు ఎవరయినా మీ తరఫున వెళ్ళి చూస్తే తెలుస్తుంది 127 మందిలో 60, 70 మందికి తగ్గకుండా వంటిమీద వాతలు యిప్పటికీ ఉన్నాయన్నమాట ఫ్రాక్చర్స్ యిప్పటికి కండ్లార అగుపడుతున్నాయి చివరకు మాతో మాట్లాడటానికి జంకారు పళనియప్ప నంజప్ప ఖాసీం రజ్వీల కాలంలో ఏ దృష్టాంతాలు, పరిస్థితులు, ఉన్నాయో అవే పరిస్థితులు కండ్లార అగుపడుతునట్లు నాకు అనిపించింది ముఖ్యముగా యీ విషయములో ముఖ్యమంత్రిగారికి మనవి చేసేదేమంటే రోజు రోజుకు మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ సంక్షోభమును పరిష్కరించడానికి యీ రకమైన దాడులు మా మీద చేయడం

కాదా కమ్యూనిస్టులను వేరు చేసే దాడులు ఫాసిజానికి నాందివాచకాలు అవుతాయి చివరకు ఫాసిజం వైపు—పోలీసు స్టేటు నిర్మాణం అయిపోతుంది ఇప్పటికే పోలీసు స్టేటు ఏర్పడింది పోలీసు రూలు యాక్చువల్లీ యీజ్ గోయింగ్ ఆన్ నౌ దానిని పర్పెట్యూయేట్ చేయదలచుకుంటున్నారు ఇప్పటికైనా నిజముగా మీకు యీ సంఘటనతో ఎంత సంబంధము వుందో చెప్పవలసిన బాధ్యత మీది కాని మీ పేర్లు మాత్రము అక్కడ వున్న అధికారులు మీ అనుయాయులు చెబుతున్నారు మీరే చేయించుచున్నారని అయినా మిమ్ములను డిమాండు చేసే దేమంటే పోలీసు రిప్రెషన్‌ను వెంటనే ఆపండి రాత్రి కూడా నాకు టెలిఫోనిక్ కాల్ వచ్చింది పోలీసు రిప్రెషన్—స్టిల్ యిట్ యీజ్ గోయింగ్ ఆన్ దేర్—దాని మీద న్యాయ విచారణ జరిపించండి కేసులను వుపసంహరించుకోండి, ఈ రకంగా పోలీసు రిప్రషన్‌ను ఆపాలని మనవి చేసుకుంటున్నాను

*శ్రీ కె రంగారావు (వుయ్యూరు) —అధ్యక్షా, ఓంకారు గారు గన్నవరములో ఏలివ తేది సంఘటనలు చాలా వివరించారు. వాటితో చాలావరకు ఏకీభవించవలసి వుంటుంది. పోటీ ఎంతో తీవ్రముగా జరిగింది అందువల్ల మేన్ రోడ్డు మీద, ఏలూరు నుండి బెజవాడకు వచ్చే రోడ్డుమీద అనేక వేల మంది గుమిగూడారు అటువంటప్పుడు కూడా ఓడిపోయిన అభ్యర్థి తాలూకు కొందరు మనుష్యులు వుండవచ్చు ఎటువంటి దుర్ఘటన జరగకుండా కావలా, పోలీసు చాలావరకు శ్రద్ధ తీసుకున్నారు ఆ ప్రక్కన బేకన్ ఫ్యాక్టరీలో కలక్టరుగారు వున్నారు పోలింగు, కౌంటింగ్ అప్పుడు కూడా, కలక్టరుగారు ఎస్ పి గారు నాలుగు సార్లు అక్కడికి రావడం అయింది చుట్టూ మూగిన జనాన్నికూడా అదుపులోపెట్టారు ఓంకారు గారు చెప్పినట్లు ఏదో ముఖ్యమంత్రిగారి పేరు చెప్పుకొని గౌరవప్రతిష్టలకు భంగకరంగా అక్కడ వ్యవహరిస్తున్నారు ఆ విషయము నేను బాధ్యతా రహితంగా చెప్పడం లేదు అంతేగాకుండా పంచాయతీ సమితి కోఆప్షన్ మెంబరు స్థానానికి ఎలక్షన్ వచ్చింది మొన్న 7వ తేదీన ఆ రోజున కూడా మేము పోటీ చేద్దామనుకున్నాము ఆ సమితిలో మెజారిటీ వుందని రుజువు చేయదలచుకున్నాము కాని దానిలో కొందరు ప్రతినిధులను రాకుండా చేసి, పోలీసులిస్టులో కొందరినిచేర్చి, వారందరిని అక్కడికి వస్తే అరెస్ట్ చేస్తామని భయపెట్టడముతో మేమందరముకూడా ఆ ఎలక్షనులో పాల్గొనలేదు వాటి అన్నింటికంటె ముఖ్యమైంది ఏమంటే మొట్టమొదట 29 వ తేదీనాడు యీ సంఘటన జరిగినప్పుడు 30 వ తేదీలోపల మనకు వర్తమానం అందింది 105 వుంటారు, 110 వుంటారు మాకు వ్యతిరేకంగా చేసినవారు అని, లిస్టులో పెడుతున్నామన్నారు, న్యాయంగా పోలీసు సెక్షను ఏమిటి? ఎంతమంది వున్నారో వారికి తెలియదు దానికి మమ్ములను 18 వ తేదీ అంటే 50 రోజుల తరువాత పెట్టిన కేసులా వారు ఏ పేర్లు అయితే ఆ 30 వ తేదీన చెప్పారో మా ప్రత్యర్థులు, నిజముగా అవే పేర్లు దానిలో ఉన్నాయి దానినిబట్టి, పోలీసువారు విచారణ చేయలేదు, చేయకుండా ఎవరో చెప్పినట్లు వారి పార్టీ బలముకోరకు

ఏదో పెట్టినట్లు తెలుస్తున్నది మనది ప్రజాస్వామ్య రాజ్యము, శ్రేయో రాజ్యము, యివి అన్ని చెప్పుకుంటూ వుంటాము, 307 వ సెక్షన్ పెట్టారంటే ఏదో నేరము చేయవలసి వుంటుంది, నేరానికి ఏదో ఒకటివుండాలి అది పూర్తిగా రాజకీయ నేరము, అందులో ముఖ్యమంత్రిగారిని హత్యచేస్తారంటే చాలావిచారకరమైన విషయం, అది ఎవరుసహించరానిది ముఖ్యమంత్రిగారువచ్చి సంవత్సరము కాలేదు ఆ ప్రాంతాలలో వారుపుట్టి పెరిగారు, అంత మందిని కూడా ఎరుగుదురు, వారియందు ఎంత గౌరవం, అభిమానము ప్రజలకు వుందో వారికి తెలుసు ఇది ప్రజాస్వామ్య దేశము అన్నప్పుడు ఎక్కడైన ప్రజాప్రభుత్వాన్ని అధికారమునుండి తొలగించడానికి హత్యా ప్రయత్నము చేస్తారా? ఎవరన్నా హత్య చేసి అధికారములోకి వచ్చారా? ఈ కేసులు అన్ని పెట్టడంలో కూడా ఒక రాజకీయ పార్టీ గాదు, కాంగ్రెస్ వున్నారు, కమ్యూనిస్టులు వున్నారు, రాజీపార్టీవారు వున్నారు ఎవరికి అధికారం రావాలని ఆకాంక్ష లేదు, ఎవరిని అవమానం చేయాలని లేదు, అందువల్ల దీనికి ఏమి మోటివ్ లేదు రాజకీయ మోటివ్ లేదు మోటివల్లా వున్నది-సి యం గారి గౌరవప్రతిష్టలు పాడు చేయడానికి వారు కృషిచేస్తున్నారు వారందరు ప్రజలలోకి వెళ్ళి వారి సమస్యలు ఏమిటో తెలుసుకొని పరిష్కారము చేసి వారి అభిమానము చూరగొనే బదులు రాజకీయ కక్షతో ఓడిపోయారనే దృష్టితో యిలాంటి ఫాల్స్ కేసులు పెట్టడంలో ప్రజలలో కాంగ్రెస్‌కు గాని ముఖ్యమంత్రిగారికిగాని వ్యతిరేక అభిప్రాయము కలుగజేయడం అంత మంచిదిగాదు ఈ వ్యతిరేకతను ప్రజలలో కలుగజేయడం వల్ల మంత్రిగారి ప్రతిష్ట పోతుంది తప్ప వారికి ఏమి వచ్చేది కాదు ప్రజలలో బలం రాదు, అందువల్ల ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఈ కేసులు అన్ని వుపసంహరించుకొని ప్రజలలో మంచి అభిప్రాయము కలుగచేస్తారని, వారి కార్యకర్తలు కూడా పూర్తిగా ప్రజలలోకి వెళ్ళి కృషి చేసి వారిఅభిమానాన్ని చూరగొని ఆ విధంగా తమ పార్టీని బలం చేయాలితప్ప యిటువంటి ఫాల్స్ కేసులు పెట్టి పార్టీ ప్రతిష్ట పాడు చేయవద్దని వారి కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తారని ముఖ్యమంత్రిగారిని మరొకసారి ప్రార్థిస్తూ ఈ కేసులు వుపసంహరించవలసినదిగా కోరుతున్నాను

శ్రీ సి వి కె రావు ——అధ్యక్షమహాశయా, ఈ శాసనసభ ప్రాంగణము నుండి సుమారు 7 సంవత్సరాల నుండి నేను ఎలుగెత్తి చాటుతున్నాను ప్రజాస్వామ్య హక్కు కాపాడే బాధ్యత అధికారులపైన వున్నది, అందరిపైన వున్నది అది వేరే ప్రతిపక్ష దృక్పథముతో గాని సంకుచిత దృక్పథముతో గాని అన్నది గాదు అని యిప్పుడు అధికారములో వున్నటువంటి నాయకులను తిరిగి హెచ్చరిస్తున్నాను నిజానికి అది ఎన్నికకు సంబంధించిన వ్యవహారము, ఎన్నికలలో గెలిచారు అధికారములో వున్న పార్టీ సంతృప్తికరంగా గెలిచింది, ఆఖరుకు ఒక చోటఓడిపోయింది ఓడిపోయిన తరువాత, యిదా అతనికి మీరు యిచ్చేటటువంటి ప్రజలకు చూపించేటటువంటి గౌరవము, మర్యాద, ఇకపోతే శాసనసభ అనేది

లేకపోతే మాబోటివారు యిద్దరు ముగ్గురు యిక్కడ లేకపోతే మీ విషయము కూడా ప్రజలకు తెలిసేది కాదుగదా అన్నింటికి కూడా కంట్రోలేనా? పత్రికల కంట్రోలు, అభ్యర్థుల కంట్రోలు, శాసనసభ కంట్రోలు, ఇక ప్రాణాలు కూడా కంట్రోలేనా అని అడుగుతున్నాను పోటీ చేసినటువంటి క్యాండిడేట్ రంగారావుగారు యిప్పుడు మాట్లాడారు, ఆయన బుర్ర పగులగొట్టారు, ఆ మనిషి యొక్క వుపన్యాసము మీరు విన్నారు, ఎంత సౌమ్యమైన వ్యక్తి, ఆ మనిషిని గౌరవించవలసింది అన్నమాట ఆ మనిషిని సపోర్టు చేయవ సింది అన్న మాట. కాని అది చేయకుండా బలం వుంది కదా అని విర్రవీగి అక్కడ వ్యవహారం చేశారు, ఓడిపోయారు, ఆ మనిషి తలపగులగొట్టారు. నిజానికి చంపాలని ప్రయత్నము చేశారా లేదా అని అడుగుతున్నాను ముఖ్యమంత్రి గారిని ముఖ్యమంత్రిగా వచ్చారని సంతోషిస్తున్నాను యిప్పుడు సంతోషిస్తున్నాను ఎందుకంటే మార్పు కావాలి పరిస్థితులు కరుడుగట్టిపోయినవి ఆ మార్పు కొరకు ధైర్యముతో స్థైర్యముతో, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతున్నాను. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అంటే అక్కడ రంగారావుగారు రాకుండా ఆపి చంపాలని పూనుకున్న మనుష్యుల మీద చర్యలు తీసుకున్నారా అని అడుగుతున్నాను హత్యానేరము క్రింద తీసుకున్నారా లేదా అని అడుగుతున్నాను లేదు, ఇకపోతే ముఖ్యమంత్రిగారిని హత్య చేయాలని పూనుకున్నారు అన్నారు వారు మిమ్ములను హత్య చేసేవారా? మీకు తెలుసు, 11 30 a m
మిమ్ములను ప్రజలు గౌరవిస్తారు, మేము ఎంత ప్రతిపక్షములో వుండి మీ ఆట కట్టించాలని విమర్శిస్తున్నప్పటికి ప్రజలు గౌరవిస్తున్నారు, అటువంటి సందర్భములో అక్కడ మిమ్ములను హత్య చేస్తారని తెలివితక్కువ పోలీసు, తెలివితక్కువ కలెక్టరు, వారి చేతిలో కీలుబొమ్మ అయ్యే ముఖ్యమంత్రిగారి గౌరవము ఏమిటి అని అడుగుతున్నాను వాస్తవంగా చూచినట్లయితే ముఖ్యమంత్రి గారు ప్రజల ఆలోచనను దృష్టిలో పెట్టుకొని ప్రబలకు రక్షణ యివ్వాలి, ఇక్కడకు వచ్చిన రంగారావుగారిని మీరు మీ మిత్రుడిగా చూడవలసింది ప్రతిపక్షములో వుండవచ్చు, ప్రతిపక్షములో వున్నంత మాత్రానా అది మీ యొక్క అధికారానికి ఛాలెంజి గాదు వెర్రిబాగుల పార్టీ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, ఏమి చేసింది? అక్కడకు పోయి బ్రహ్మాండమైన వుపన్యాసము ఇచ్చారు, మార్క్సిస్టులు మీకు విరోధులు. కాని నిజానికి విరోధులు మీలోనే ఉన్నారు, ఎంతమంది ఉన్నారో మీకు తెలుసును అధ్యక్షా, మీకు కూడా తెలుసు, "మార్క్సిస్టులు విరోధులు, సి వి కె రావు విరోధి", ఇట్లా చెప్పే కలెక్టరును, పోలీసుకు సర్వాధికారాలు ఇచ్చినట్లయితే ప్రజాస్వామ్యం ఎట్లా మన్నుతుంది? 125 మంది మీద కేసులు పెట్టి హత్యానేరం మోపితే నవ్వరా? 60 మందిని కొట్టి హింసించారు, పేపరులో ఎక్కడయినా వచ్చిందా అంటే లేదు, రానివ్వరు, పేపర్ల మీద కంట్రోలు మీకేవుంది అడ్వర్టయిజ్‌మెంటు మీ చేతిలో వుంది నేను, రూలు 341 క్రింద అక్రమము అన్యాయము అని విషయం తీసుకువస్తే చెప్పుకునే పరిస్థితి లేదు అయితే వాస్తవంగా

ముఖ్యమంత్రి గారి బాధ్యత అనడము లేదు, కొత్తగా వచ్చారు, ఉక్కు చట్టములో తన స్థానాన్ని సర్దుకోవాలి, కాని వెనుకాల వున్న మనుష్యులు ఈ అవకాశాన్ని తీసుకొని ముఖ్యమంత్రి గారిని అగౌరవపర్చారు, తెలివితక్కువ ఉద్యోగులు, పోలీసు, కలెక్టరు—వీరు ఇవి చేస్తున్నారు ఈ విషయములో మీరు జాగ్రత్తగా మెదలుకోవలసి వుంటుంది ధర్మం,న్యాయం స్థాపించాలి తక్షణమే 125 మందిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను ఏపోలీసు వాడు ఎవరినికొట్టాడో, దానికి కారణము అయినవారిని శిక్షించవలసి వుంటుంది ఏదో ఇక్కడ ఇచ్చే వుపన్యాసాలు గాదు, ఈ పరిపాలన యొక్క గౌరవము కాపాడాలి అందుకని ఇది ముఖ్యమంత్రిగారికి బ్రహ్మాండమైన పరీక్ష తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, అందరు మెంబర్సు చెప్పారు అన్యాయం అని మీరు ఎలక్షన్‌లో ఇన్ని పోటీలు చేశారు, అన్నిచోట్ల మీరే గెలిచారు మీరు గెలిచిన చోట మిమ్ములను కొట్టడానికి రాలేదు గదా, ఒక్క ఇండిపెండెంటు అక్కడి నుండి వచ్చాడు దానికి మీకు బాధగా వుందా ? తలకాయ పగలగొట్టాలనుకున్నారా ? ప్రాణం తీయాలనుకున్నారా ? కేసులు పెట్టారు, ఇది ప్రజాస్వామ్యం, న్యాయం వుండాలి మిమ్ములను కొట్టడానికి వచ్చారంటే, ఆ విధంగా జరుగుతాయి ఇందిరాగాంధి పైన రాళ్లు వేశారు అన్నిటిని వప్పుకొని భరించాలి, మనలను కొట్టడానికి వచ్చారు గాబట్టి వారిని కూడా కొట్టి చంపుతామంటే, అది గాదు, మహాత్మాగాంధి గారు ఎంతో సేవ చేశారు కొంతమంది ఆయనను చంపడానికి వెళ్ళారు ఆ విధంగా చంపారు అన్యాయంగా అక్కడ పోలీసులు ప్రజల ఇండ్లలోకి దూరి స్త్రీలను కూడా కొట్టడమా ? పోలీసులు ఇంత దౌర్జన్యం ఎందుకు చేశారు ? దానికి కారణం అయిన పోలీసు వారిని సస్పెండు చేయాలి, న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను 125 మంది పైన కేసులు పెట్టారు ఎలక్షన్సు సందర్భములో-ఆంధ్ర తెలంగాణ ఎజిటేషన్సు మనము చూశాము, ఆ సందర్భములో ఎంతో మంది పైన కేసులు పెట్టడం జరిగింది ఆ కేసులు అన్నీ విత్‌డ్రా చేసుకున్నాము అలాగే ఈ 125 కేసులను కూడా విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను

శ్రీ జె వెంగళరావు —అధ్యక్షా, ఇప్పుడే ప్రజాస్వామ్యం గురించి ధర్మ ప్రతిష్టాపన గురించి నాకు సి వి కె రావు గారు, ఓంకార్ గారు, శ్రీమతి ఈశ్వరీబాయి గారు చెప్పారు గన్నవరం గురించి నేను చెప్పనక్కరలేదు, మీకు తెలుసు మీరు కృష్ణాజిల్లాకు చెందిన వారు పోతే ఈ కేసును గురించి అసలు మాట్లాడదలచుకోలేదు, కోర్టులో వుంది సబ్‌జ్యూడీస్ అవుతుంది పోలీసు డిపార్టుమెంటు వారు ఏదో చేశారని పోలీసు మీద చార్జ్ చేస్తున్నారు పోలీసులు, వారి డ్యూటీ సంవత్సర కాలము నుండి గన్నవరములో సక్రమంగా చేయడము లేదని అక్కడి ప్రజలు అంటున్నారు గన్నవరం వెళ్లి వచ్చి నాతో మాట్లాడమని ఈశ్వరీబాయి గారికి చెబుతున్నాను, ఎన్నికలకు, ఈ సంఘటనకు సంబంధంలేదు,

వారికి రంగారావు గారి మీద దయ వుంది రంగారావు గారు ఎప్పుడయినా మాదిక్కు వచ్చే వారే, వారి పైన మీకంటే మాకు ఎక్కువ అభిమానం వుంది అసలు అసెంబ్లీలో విషయము వచ్చింది గాబట్టి, అక్కడ మార్క్సిస్టు పార్టీ వారి విధానము, వారు చేసే కిరాతక చర్యలను, గన్నవరం ప్రాంతములో ఎంత, తీవ్రంగా వున్నాయో, ఒకసారి యీ అసెంబ్లి ముందుకు తీసుకురాక తప్పదు గన్నవరం చుట్టుపట్ల వున్నటువంటి 40, 50 గ్రామాలలో, రైతులు రాత్రింబగళ్లు నిద్ర పోవడంలేదు గం, సంవత్సరం కాలమునుండి

(Interruption by Sri M Omkar)

నీకేమి తెలుసునయ్యా, నీవు నర్సంపేటకు సంబంధించినవాడివి, గన్నవరం సంగతి నాకు బాగా తెలుసు 5 వ తరగతినుండి స్కూల్ ఫైనల్ వరకు నేను అక్కడే చదువుకున్నాను వీరు ఆ గ్రామాలలో అరాచక పరిస్థితులు కల్పించి రైతుల యిండ్లు కుప్పలు తగలబెట్టి ధాన్యం దోచుకొని తీవ్రమైన కార్యక్రమాలు చేస్తుంటే గన్నవరములో ప్రభుత్వము కండ్లు మూసుకొని నడిచింది కనీసం కలక్టరుగాని, ఎస్ పి గాని, తహసిల్దారుగాని, ఎస్ ఐ గాని ప్రజలను రక్షించ లేని స్థితిలో అక్కడి పరిస్థితులు వుంటుంటే, వారు అంతటితో ఆగలేదు, ప్రధాన మంత్రిగారు అక్కడికి వస్తె ప్రధానమంత్రిగారి కారుమీద రాళ్ళు వేసేంతటి తల పొగురు పరిస్థితికి వచ్చింది కమ్యూనిస్టుపార్టీ యొక్క అభివృద్ధి నిరోధక విధానము ఏ విధంగా వుంది అంటే, మనము ప్రధానమంత్రిని రాష్ట్రానికి ఆహ్వానించి తీసుకు వస్తే పంచ కోట్ల రూపాయల ప్రాజక్టు విజయవాడవద్ద శంఖుస్థాపనకొరకు తీసుకు వస్తే, గన్నవరం ఏరోడ్రోంలో కలుసుకుంటామంటే ప్రశాంతంగా వుండండి అని చెప్పి పంపితే గన్నవరం ఏరోడ్రోంలోనుండి ప్రధానమంత్రి కారు బయటకు వెళ్ళిన తరువాత వారు చేసినటువంటి వికృత కార్యక్రమాలు తమకు తెలుసు, మీకు చూశారు అధ్యక్షా ఆనాడు ప్రధానమంత్రి కారుమీద రాళ్ళు వేయడము, కర్రలతో పెట్టి కొట్టడం, ఎంత అరాచక పరిస్థితులు ఎంత అనాగరికంగా ప్రవర్తించారంటే, అయినా చాలా ప్రశాంతంగా వుండడము మంచిది అని వూరు కొని ఆనాడు ప్రధాన మంత్రిగారిని ప్రశాంతంగా తిరిగి పంపించాలి అని ఎవరిమీద లాఠీచార్జి జరుపవద్దని పోలీసు డిపార్టుమెంటుకు యిన్స్ట్రక్షన్సు యిచ్చి ఎంతో ఓపికతో ప్రవర్తించడం జరిగింది వారిజోలికి పోవద్దు, వారి ఖర్మ వారి పాపం పండిననాడే అనుభవిస్తారులే అని వూరుకోవడం జరిగింది. అది అంతటితో ఆగ లేదు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి యింతమంది పోలీసు అధికారులు వున్నతాధి కారులు వున్నా లెక్కలేకుండా "కొట్టాము, మమ్ములను ఏమి చేయలేకపోయారు, యిది పిరికి ప్రభుత్వం, ఏమి చేయలేదు" అనీ ధీమా, తలపొగురుతనం వచ్చింది అందువల్ల ముఖ్యమంత్రి వెళ్ళితే ముఖ్యమంత్రి కారుమీద రాళ్ళు వేయడం, గ్రామాలలో ఎవరైనా సాక్ష్యం చెప్పడానికి వస్తే వారి యిండ్లు తగలబెట్టడం, యీ కార్యక్రమంచేసే మనుష్యులు ప్రజాస్వామ్యం గురించి నాకు చెబుతున్నారు,

(Interruption by Sri M Omkar)

ఆయనకు ఏమి తెలుసు, ఆయన పార్టీ ఏమి పాడితే అదే పాడుతాడు నిన్న సుందరయ్యగారు వచ్చి మాట్లాడారు

11 40 a m సుందరయ్యగారు నా వద్దకు, నా చాంబరులోకి వచ్చి చెప్పారు బాపనయ్యగారు కూడా వచ్చి చెప్పారు సుందరయ్యగారువచ్చి ముఖ్యమంత్రిగారి కారుపైన ప్రధానమంత్రిగారి కారుపైన రాళ్ళు వేయడం చాలా తప్పు పని చాలా పొరపాటు చేశారు అని వారిని క్షమించమని కేసులు ఉపసంహరించమని చెప్పినారు సుందరయ్యగారు అఖిలభారత నాయకులు వారిని నేను వ్యక్తిగతంగా గౌరవిస్తాను, వారు వచ్చి తప్పు చేశారు కేసులు ఉపసంహరించమని అడిగారు ఇంతకుముందు గన్నవరంలో ప్రజలు ఎంతో ప్రశాంతముగా హాయిగా ఉండేవారు ఏ పార్టీ అయినా సరే ఇటువంటి అనాగరికమయిన పనులు చేస్తే సహించను ఇటువంటి పరిస్థితివస్తే పాతాళానికి అణచివేస్తాను గన్నవరంలో ప్రజలు యీనాడు ఎంతో బాధగా ఉన్నారు హవుస్ కమిటీవేసి విచారణ జరిపిస్తే నిజంఅంతా తెలుస్తుంది అక్కడ శ్రీమన్నారాయణ గారని ఒక దౌర్జన్యపరుడు ఉన్నారు వారు పోలీసుల రైఫిల్సు లాగుకుని వారవేసినారు ఇట్లాగ ఉంటె ప్రభుత్వం కళ్ళుమూసుకుని ఊరుకోదు ఆఫీసర్సుకు మా ఆర్డర్సు స్ట్రిక్టుగా ఉన్నాయి ప్రభుత్వం అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోదు రంగారావుగారిపైన నాకు ఏమీ కక్షలేదు ప్రజాభిప్రాయముపైన వారు గెలవవచ్చు ఇది అక్కడ కాదు జరుగత ఇది సరోజిని ఆనందరావుగారి కాన్‌స్టిట్యుయన్సీ లోనిది నాకు గన్నవరం గురించి బాగా తెలుసు అక్కడ నేను ఐదవ క్లాసునుంచి స్కూలు ఫైనల్ వరకూ చదివాను ఇట్లాంటివి ఇక సాగనివ్వము కావాలంటె అక్కడకు వెళ్ళి సభ్యులు చూచి నిజం చెప్పండి కేసులు విషయం నేను ఏమీ మాట్లాడను

శ్రీ యం ఓంకార్ —అధ్యక్షా, ప్రధానమయిన విషయం ఏమంటే

చైర్మన్ —వారి సమాధానంపైన మీ క్లారిఫికేషను అడగండి అంతేకాని ఉపన్యాసం వద్దు

*శ్రీ యం ఓంకార్ —వారి సమాధానంపైనే చెబుతాను వారుచెప్పిన దానినిబట్టి గన్నవరంలో పోలీసులు ఇప్పటివరకు చేస్తున్నది అంతా పొలిటికల్ బాక్ గ్రౌండుతోనే వారి ఇన్‌స్ట్రక్షను ప్రకారం జరుగుతోంది అక్కడ జరుగుతున్న ప్రతిదానికి వారి ఆమోదం ఉంది మేమంతా పేదలతో కలసి కూలిరేట్లు పెరగాలని, పేదలకు కిలో బియ్యము రూపాయకు ఇవ్వాలని ఆందోళన చేస్తే అక్కడున్న భూస్వాములకు కోపం వచ్చింది అక్కడి భూస్వాములంతా వారికి రైతులు, వారు ముఖ్యమంత్రిగారికి కావలసినవారు కమ్యూనిస్టుపార్టీని అణుస్తాము, అణగద్రొక్కుతాము అంటున్నారు, ఇటువంటి ప్రగల్భాలు చెప్పడం మంచిదికాదు పళనియప్పన్, నంజప్ప, కాశిం రజ్వీలు ఇలాగే అన్నారు

శ్రీ జె వెంగళరావు —ఈశ్వరీబాయిగారూ, సి వి కె రావుగారు, వినండి వారే రైతులనుంచి బియ్యం తీసుకుని బీదలకు పంచుతారట

శ్రీ యం ఓంకార్ —పోలీసు దాడి ముందు మా పార్టీపైననే ఆరంభమైనప్పటికి అది అంతటితో ఆగదు అంతటికి ప్రజాతంత్రశక్తులకు వ్యతిరేకంగా విస్తరిస్తుంది పోలీసు రుచి ఎలాగుంటుందో మొన్ననే మంత్రి చల్లా సుబ్బారాయుడు గారు చెప్పారు పోలీసు లాఠిచార్జి రుచి చేప్పేరు, కడపలో జరిగిన పోలీసు చర్యల గురించి ఇది భస్మాసురహస్తము ముఖ్యమంత్రిగారిని హౌవుస్ కమిటి వేయమనండి విచారణ జరపించమనండి అంతవరకు కేసులు ఉపసంహరించమనండి

శ్రీ సి వి కె రావు —ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు కారు పయిన రాళ్లు వేశారు అప్పుడే కేసులు పెట్టాలి ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు కారు పైన రాళ్లు వేశారు అప్పుడే కేసులు పెట్టాలి రైతులను అవమానం చేస్తున్నారంటే ఎందుకు చేస్తున్నారు? అధికారం ఉందికదా అని బెదిరిస్తే ఎలాగ? ఎడ్మినిస్ట్రేషను ఇలాగ ఉంటె పోలీసులు ఇటువంటి డ్మినిస్ట్రేషన్‌లో ఆక్రింది వారి నుంచి లాటి లాగుకొని అందరనూ కొడతారు అవసరమైతే హౌవుస్ కమిటి వేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు ఆ ప్రకారంగా విచారణ చేయించండి అప్పటివరకూ కేసులు ఉపసంహరించమనండి ఒక నెలలో హౌవుస్ కమిటివేయండి

శ్రీ జె వెంగళరావు —అవసరం లేదులెండి మీరుకూడా అలాగ అంటె ఎలాగ?

## PAPERS LAID ON THE TABLE

### Notification in G O Ms No 288 P R (Sam -I) Dept, dt 5-9-73 making rules to A P Gram Panchayats Act, 1964

Sri J Vengala Rao —I beg to lay on the Table a copy of the notification issued in G O Ms No 288, P R (Sam -I) Department dated 5-9- 973 with which certain rules have been made under Section 217 (2) (viii) (ix) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and which has been published at pages 2-3 of Rules supplement to Part VII of the Andhra Pradesh Gazette dated 25-10-1973 as required under sub-section (5) of Section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964

### Notifications in G O Ms No 727, Industries & Commerce (T S ) Dept dt 16-8-73 under A P Relief Undertakings (Special Provisions) Act, 1971

Sri J Vengala Rao —I beg to lay on the Table a copy of the Notifica ions issued in G O Ms No 727 Industries and Commerce (T S ), dated 16th August 1973 under sections 3 (1) and 4 (1) of the Andhra Pradesh Relief Undertakings (Special provisions) Act, 1971 as required under Section 6 of the said Act

### Amendment to A P Public Service Commission Regulation, 1963.

Sri J Vengala Rao —I beg to lay on the Table in compliance with the requirements of Clause (5) of article 320 of the Constitution of India, the amendment to the Andhra Pradesh Public Service Commission Regulations 1963 made under the proviso to Clause (3) of

that article and published in the Notification issued in G O Ms No 72, General Administration (Services A) Department, dated 30-1-1974

Adhoc Regulation to A P Public Service Commission Regulations 1963

Sri J Vengal Rao —I beg to lay on the Table in compliance with the requirements of Clause (5) of article 320 of the Constitution of India the Ad hoc Regulation to the Andhra Pradesh Public Service Commission Regulations 1963, made under the proviso the Clause (3) of that Article and published in the Notification issued in G O Ms No 111, General Administration (Service-A ) Department, dated 18 2-1974

Mr Chairman —Papers laid on the Table

## PAPER PLACED ON THE TABLE

Decisions of the Business Advisory committee dated 25 -73

Sri J Vengala Rao,—I beg to place on the Table a copy of the Report on the decision of the Business Advisory Committee taken at its meeting held on 25th June, 1974

Report

The Business Advisory Committee at its meeting held on 25th June, 1974 decided that the House should sit in the evening also (at 4-00 P M ) on 27th June, 1974 to take up for consideration and passing of the Andhra Pradesh University Act (Amendment) Bill, 1974

Mr Chairman —Paper placed on the Table

శ్రీ సి వి కె రావు —బిజినెస్ అడ్వాయిజరి కమిటి డెసిషను ప్రకారంగా 27 వ తేదీ సాయంకాలం నాలుగు గంటలకు అసంబ్లీ సమావేశం తిరిగి ఉంటుం గన్నారు మనం ఆగస్టు 17 వరకూ కూర్చుంటూముకదా ఇప్పుడు తిరిగి 27 న నాలుగు గంట కు ఎందుకు? మరొక రోజుకు ఫిక్స్ చేసుకోవచ్చు కదా

శ్రీ జె వెంగళరావు —ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీ ఆక్టుకు చిన్న అమెండు మెంటు కావాలి లేకపోతే ఇబ్బంది వస్తుంది అర్ధగంట చాలును అడ్మిషనుకు ఇబ్బంది వస్తుంది అర్జంటుగా అమెండుమెంటు కావాలి

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1974-75 GENERAL DISCUSSION -Contd

11 50 a m, Sri A Sriramulu —Sir after 20 years of planned development the planners and rulers of this country have come to the dead end of a blind lane They are confronted with a huge and serious economic crisis, not finding a solution and a way out of this crisis They are now in search of scapegoats and they are also trying to find some excuses for the erroneous policies pursued over a period of nearly 20 years If one looks at the picture of our economy it is simply alarming I don't know how our Chief Minister in his Budget speech has so casually dealt with the problem of high prices Prices in India have risen by nearly 47% over the past 24 months, and alongside unemployment also has increased by 33 5% during 1973 alone We have nearly 76 lakhs of unemployed persons in the streets of this country and in our own State 5 lakhs of men and women are roaming about the streets, highly frustrated, not finding jobs and most of them have been educated at a huge cost The Government has made

investment of running educational institutions Against this background let us look at the slogan given by the Prime Minister 'produce more, otherwise you will perish' We have produced more We have increased production Prices also have increased This is a paradoxical phenomena Perhaps our Prime Minister will have to give a new slogan like 'produce and also perish' Look at the figures of foodgrain production It has gone by 112 million tonnes Yet, we are trying to import from other countries Oil seeds production has increased from 6 lakhs tonnes last year to 85 lakhs this year Similarly the sugar production has increased to 43 5 lakhs tonnes as against 38 lakhs last year I am only quoting few illustrative examples and not going into the details We can certainly go on quoting for the 15 minutes but the time at our disposal is very limited and so I am giving some illustrative examples There is an increase in production and alongside there is increase in prices What is the reason ? It is very obvious There is a sort of conspiracy going on in this country between the Rulers and the handful of persons who are holding the entire nation to ransom For example there is black money We have black money in this country to the tune of Rs 10,000 crores A parallel economy is being run Mr Y B Chavan is officially the finance Minister while somebody else is running a parallel economy and thereby ruining the entire country Tax evasion has almost become a cancer in our economy It is about Rs 600 crores per annum There is faked currency Various sources are estimating the faked currency at various levels Some sources say it is of the order of Rs 4,000 crores and some say it is of the order of Rs 5 000 crores Nobody knows what exactly is the total value of the faked currency i e notes being printed in private presses like Coimbatore and other places. Even our State also has started the Small Scale Industry of printing currency notes Unfortunately Government is looking at it as a silent spectator To add to this confusion the Government of India is thinking of deficit financing, while our State Government is thinking of deficit budgeting Both are equally dangerous If deficit financing can add to growth certainly it is welcome but unfortunately deficit financing is continuing to be deficit financing without corresponding growth without corresponding increase in production Deficit financing for the Fourth FiveYears Plan was estimated to be of the order of Rs 1,200 crores If you stop at 1,200 crores there is posibility for recovery of your economy Unfortunately by the time we completed the Fourth year of the Fourth Five Year Plan the total deficit financing i e the paper money that is pumped into the market came to 1961 crores This is evident Monopolists, hoarders, blackmarketeers—all these people are perhaps prompters behind the curtain and our stage actors are simply reacting to whatever clue is given by the prompters Against this background if you look at the way at which foreign companies have been developing in India, even to day there are foreign monopolists in addition to Indian monopolists For example Colgate Palmolive price of tooth paste has gone up from Rs 1-25 to Rs 2-75 After all the tax element is 50 paise The Central Government feels by putting excess levy of 50 paise nothing is going to happen. Perhaps the Central Government thinks that toothpastes, soap etc are a luxury In this

wonderful country everything is a luxury Perhaps human life is the cheapest thing as far as our Rulers are concerned Colgate palmolive has declared dividends for every one rupee that is invested in Colgate Palmolive the investor or the shareholder gets Rs 486 Similarly, Coca-cola has also declared dividents For every rupee, they are giving Rs 156 This is how we have allowed things And against this background the Budget at the S ate level has no significance I must say it is meaningless Even to discuss this Budget is a waste of time, a colossal waste of energy and it is not worth the paper on which the Budget has been printed After all what is the status of a State Government? It is something like a bigged Municipality Our Chief Minister is the Chairman of a bigger Municipality and the le ers of our economy our price mechanism, our planning and entire process is being controlled by the Government of India and our Chief Minister like the Chairman of a Municipality will have to be running between Delhi and Hyderabad to secure 10 or 15 crores That is why I consider discussion of the Budget in the State Assembly is a colossal waste of time, because, a Budget is presented and we are asked to speak and we are obliged to do it This meaningless Budget, I must say, has been very casually prepared The speeches of our Finance Minister and the Chief Minister if I am permitted to say, have been highly callous and careless I chargesheet these people and in support of this particular charge I quote a paragraph from the Budget speech of Sri N Ramachandra Reddy, the Finance Minister It was made while proposing a Vote on Accuont A similar paragraph related to the same subject appears also in the speech of our Chief Minister

"In respect of Nagarjunasagar Project the Plan provision for 1974-75 is Rs 5 crores Besides this the Planning Commission have agreed to provide additional Central assistance of 10 crores outside the Plan with which additional irrigation potential of 61,200 hectares could be created by June, 1975"

And now our Chief Minister says

"For the Nagarjunasagar Project the allotment is only five rupees of crores Th Planning Commission had proposed to provide additional Central Assistance of Rs 10 crores outside the Plan and this matter is being pursued with them"

Sir, I want to know what exactly is the meaning of the previous paragraph and the present paragraph Atleast the Chief Minister could have expressed a small regrêt stating that the Planning Commission has not been able to comply with the request or Chief Minister could have atleast added two sentences to tell the Members that some change has taken place Unfortunately the Chief Minister and his colleagues are not in the habit of respecting the House They think with impunity they can go on flouting everything They also think that they need show a scant respect to the House This is a matter of privilege This is highly misleading I Can't understand as to how Budget documents presented to the Members can contain such discrepancies Just two months ago you said 'the Planning Commission has agreed' and now you say 'the Planning Commission had proposed' How is this to be explained? I want the Chief Minister to

clearly explain this particular point and also explain the callousness with which the budget speech has been prepared Let us go into a few allocations in the Budget, though it is not necessary, atleast to establish the class character of the Government as to why a particular type of allocations are being made

For the Governor s medical expenses, a sum of Rs 71,000 has been provided towards the medical expenses of the Governor Should we have such a sickly Governor? I can't understand As against this, the medical Budget for the entire people of the State is Rs 20 crores. We are getting a per capita expenditure of Rs 4 and as against this we are spending Rs 71,000 on one individual and his family Similarly an I A S officer of this Government (I think he has retired) went abroad for treatment He was given Rs 35,000 for his expenses, while the claim of a clerk of the Treasuries department when he had applied for reimbursement of Rs 67 which was genuinely spent by him was disallowed More amusing is the item known as the 'Contract Allowance' of Rs 1,16,700 There is no audit at all on this amount Some special pattern is there for the Governor In my view, Governor is an idler There is no place for a Governor in a democratic set-up, for maintaining an idler and a big idle establishment, an expenditure which is charged and not voted—that expenditure is not even liable to audit, is something fantastic something a democratic set up cannot imagine, something a socialist Government can never comprehend This is a highly feudalistic, out-dated and outrageous institution, I must say While that is so, black marke- 12 00 noon teers, hoarders and adulterators are released from jail so that they can spend time with their families on Ugadi Day and the revolutionary writers who hold certain beliefs and who are capable of writing and producing something were detained under MISA in the year 1971 The High Court has almost passed strictures against the Government and said that holding certain beliefs is not a crime and an offence and it does not offend the provisions of Maintenance of Internal Security Act and they had to be released Now cases are foisted against them and the charge of conspiracy has been levelled against the progressive revolutionary writers Conspirators, hoarders, black-marketeers and adulterators have now become the best friends of the Government while the real well-wishers are now groaning behind the bars and this is the class character of the Government This Government can never be a socialist Government, it is a semi-feudalistic, semi-capitalistic and confusionist Government nothing more and nothing less

Sri Vanka Satyanarayana —It is predominantly feudalistic

Sri A Sriramulu —My friend is prompting me- it is predominantly feudalistic Perhaps it is correctly a confusionist government because they do not know what to do, where to go; they are only trying to find excuses

Now, Sir, some allotments have been made. More amusing is the way the administration also has been equally callous along with the ministers who have been making speeches in this House For example I have got a book "Review of the State Plan and Economic Trends" I find allotments made under various heads have not been spent. Every time we go to the Chief Minister with the demand

that public works should be done, immediately the reply comes that there is no money and moneys that are provided are not spent That is the incompetence and inefficiency of the administration which our Chief Minister is heading But he is promising day in and day out-160 promises have been made by the Chief Minister. I have estimated the cost of these promises made by the Chief Minister ever since he took charge and the total comes to Rs 1600 crores Rs 1600 crores will be necessary to implement all the promises made by the Chief Minister Not one is getting reflected in the budget, not one got reflected in the budget speech Even the meagre amounts allotted for various purposes have not been spent I quote a few examples of the callous way in which our implementation machinery has been functioning without let or hindrance

| Head of account | Allotment (in lakhs) Rs | Expenditure (in lakhs) Rs |
|---|---|---|
| Agriculture production | 143-66 | 81-90 This means only 57% of of the allotment was utilised |
| Minor Irrigation | 180 | 144 |
| Major & Mediun Irrigation | 456 | 319 |
| Industries. | 67 | 13 |

The Chief Minister is promising rapid industrialisation I do not know how he is going to do this with that bureaucratic set-up known as the Directorate of Industries where nothing happens except issuing of permits The money that has been allotted for giving incentives to entrepreneurs is remaining unspent-how industrialisation can be achieved God knows Then regarding welfare of scheduled Castes and Scheduled Tribes and Backward classes-which has become a pet subject of discussion in this House-the allotment is Rs 69 lakhs but only 29 lakhs have been spent This needs explanation because as I understand from the language contained in the booklet issued to me, these are the amounts which are not spent.

Coming to the other aspect-special assistance-our Chief Minister says that he has been able to secure Rs 90 crores and I very much wonder whether in the coming session he would add another paragraph saying that the central Government had promised to give and "we are pursuing idea" Even that is a doubtful matter I suggest there is no point in demanding lumpsum assistance from the Government This State cannot be given a specialised and privileged treatment There is backwardness in every State In fact India is a backward country What is wanted is to work out suitable schemes and plans and assistance must be secured against the plan schemes that we have, the reasonableness of the plan and the feasibility of a particular project must be worked out Without doing that, tall promises of Rs 90 crores, 100 crores and 200 crores have been made In this Rs 90 crores a wonderful ratio has been accepted, i e, 5,3 2, I do not know wherefrom this ratio has

come If you take the population figures, Andhra is 50% in the State How Andhra can only get 20% I am unable to understand I do not know how the Andhra Legislators and the Development Committee for Andhra have given their consent for 20% while 50% is the population of the Andhra region. People may say Andhra is forward I do not know - a few taluks of Andhra may be forward a few communities may be having millionaires but the common masses continue to be as backward as their counterparts either in Karimnagar or Nalagonda I will quote a few examples to establish point that Andhra also is equally backward, if not more backward For example let us take a few indices.

Hospitals in Andhra area 142, Telangana 120, Rayalaseema 46 Hospital bed strength - Andhra area, 7997 Telangana 9759 Rayalaseema 3664 I am giving figures, excluding Hyderabad Hyderabad has become a buffer zone so that people can come here freely and fight This is a buffer zone

High Schools - Andhra 1185, Telangana 1000 Rayalaseema 548 Villages Electrified - Andhra 3537 Telangana 3042, Rayalassema 1732 I want to know how Andhra can be denied 50% share in the Central assistance Is this assistance meant only for distribution among certain regions That is not the wise way That is a highly dangerous way and if the government should pursue this dangerous way, they will be inviting another huge mass agitation and they will not be able to face such an agitation I am warning this Government to be a little careful in regard to the allocation of this Central assistance

Coming to the administration—because it is a very important factor—whatever the budget that may be passed here, whatever be the statements made by the Chif Minister and members, ultimately the end product you can obtain only through the administrative machinery How badly this machinery is being handled I cannot explain Our Government has developed a curious craze for setting up corporations-for everything there is a corporation-Dairy Development Corporation, Fishnries Corporation, Industrial Infrastructure Corporation Scheduled Castes Finance Corporation Leather Industrial Corporation Irrigation Development Corporation, Backward Classes Corporations, State Bureau of Public Enterprises—these are all the new corporations created I would suggest two more corporations, one for Public Health and Medicine and another for Education and finally get rid of this entire responsibility Have only Police and Revenue—collect money and maintain law and order, give the money to the corporations, corporations are autonomous and retired and rejected fellows or who have been rejected by the people will be brought and rehabilitated as Chairmen, Vice-Chairmen and so on and so forth these corporations They will carry on and have a jolly good day for 2 or 3 years and ultimately here is the Revenue Department to collect money and there is Police to give protection This Government through corporations I am not able to understand A socialist government does not believe in these corporations A socialist government beleaves in running the whole thing departmentally and if the departmental machinery is corrupt it is Government's responsibility Our Chief Minister has eben making tall promises to end corruption. I want to task him

because he is not available here—what is the concrete action he has taken during the past 7 monts to root out corruption I know the A C B has made enquiry against 10 I A S officers and 7 I P S officers and nothing is being heard about this enquiry

12-10 p m Is not the Government shielding these people? If the Government is sincere why does it not immediately punish or take some deterrent action against some of the top bosses, not against these small clerks and typists who take two or five rupees Corruption at the top level must be dealt with

Sri G Raja Ram —Even without an enquiry?

Sri A Sriramulu — Yes, We can do it We have done it, Chairman Sir, without enquiry I will show the provision-Art 311 (2) (c) of the Constitution is there If that power of the Governor is utilised anybody can be removed Like that only Mr Emos, Telangana N G O s President and Mr R B Ramakrishna Rao Andhra N G Os President have been removed from service without a show cause notice, without a charge, even without telling them that they have been removed That is an extraordinary power conferred on the Governor This power, the framers of the Constitution perhaps wanted, should be utilised against such anti social elements highly corrupt and incompetent officers Unfortunately to-day that provision is being utilised against honest, legitimate trade unions and workers That is again the class character of the Government Whatever power is vested in the Governor, that power would not be utilised for the welfare and growth of the society and it is being utilised to put down growth to encourage reaction and to encourage monopoly and to encourage exploitation If the Government is competent let it utilise Art 311 (2) (c) and remove all these people That is a dead wood It is useless What type of administration it is going to give and what changes it is going to bring about I very much wonder That will be in the series of gramphone records and they are being placed for the past 25 years by every Chief Minister So, this is a very important question

I very much wonder about the bonafides of our Government to to tone up administration It is only a sort of routine talk It is only a sort of a lullaby, a sort of a sedative for any Chief Minister, whenever there is dispute, commotion or agitation If the Chief Minister is really sincere and honest I would put only one small example for toning up the administration For example, there are Heads of Department—The Director of Medical Services, the Chief Engineer, Public Works, etc. Suppose a proposal is sent by the Director of Medical Services to the Secretariat, who examines this proposal? A clerk at the Secretariat level who does not know about medicine goes on examining it I have a concrete case, Sir, when the Director of Medical Services sent a proposal to the Secretariat for sanctioning of two stretcher boys. In the Finance Department a clerk raised the query "in view of the poor finances, can't the Director of Medical Services manage with one stretcher boy?" It means that he does not know that more than 1 stretcher boy is required for carrying the stretcher It is meaingless to raise such queries when proposal of technical heads of departments are being scrutinised at the Secretariat level Long time ago, the Administrative

Reforms Committee headed by Sri Ramachandra Reddy recommends that Heads of Departments should be vested with these powers, so as to obviate waste of time I am putting this finally as a sort of a test card Instead of merely asking us to offer highly constructive suggestions to streamline the entire administrative set up let the Government implement this simple suggestion finally, Sir, this budget is not worth the paper on which it is printed

(Mr Deputy Speaker in the Chair)

Sri M R Appa Rao (Nuzvid) — Sir, while supporting the Budget presented by the Chief Minister I want to make a few suggestions The budget itself shows the serious financial difficulties in which we are placed now There is a deficit of more than Rs 20 crores Whatever money is available as the Chief Minister stated recently in his speech will be made available only for continuing the projects which are already in execution There is no money for takeing up new projects or anything new The only go for us now is to start some special Institutions like Corporations or some Projects so that we can get money from the Central Government, from the Banks, or from Internations Institutions for these projects or corporations That is why the Chief Minister is thinking of starting permanent corporations My friend just now remarked " why are so many corporations being started Is it only to accommodate some useless or retired peope" That is not the main intention The intention is to get aid from sources which are available to the Government Compared to the Central Aid or International aid secured by other State Governments like Tamilnadu, West Bengal, U P we are receiving very little outside aid So this is the only solution, and I suggest one or two good projects which can be considered

One is Nagarjunasagar Left Bank Canal expansion He said only Rs 5 crores is available and Rs 10 crores he is trying to get I am sure that with his good offices he will secure Rs 15 crores and within two or three years it will extend to the Krishna District by which we can cultivate additional extent of 2 lakhs of acres and give more foodgrains to the poor Besides there is another project Polavaram Barrage on the Godavary This project is essential for the development of Visakhapatnam port and also backward districts Left Bank Canal cultivates Visakhapatnam and East Godavari backward area and right canal also cultivates West Godavari and Krishna areas where irrigation is not available now These two projects are very essential and I request the Chief Minister to make some provision at least a token provision for the Polavaram Project in this budget

Coming to the food production the position of the chemical manures is very difficult and our Government is trying to get more and also trying to get alternative manures like fish manure or green manure as stated by Sri M Narayana Reddy and the system of distribution of manures is going to be streamlined But we must get more because Andhra Pradesh is the State where largest manures are used It is a surplus State Whatever manures are supplied, It will reflect in more production Now the problem of prices in the lean period up to September is there Rice

is being sold at Rs 2 per K G Under these circumstances, more fair price shops are necessary for all areas—atleast two villages must have one shop Otherwise there will be lot of difficulty for poor people we should therefore immediately take action to start more fair price shops

Coming to the field of education, we are hoping that the Central University would be started here and too many contradictory statements are there and finally it may end that it will be started next year But it is better to start the University in July or August this year With atleast one or two Arts subjects and see that a fully grown University is started next year If you want a fully grown University to start next year some efforts should be made even from now on So it is a matter wherein the Chief Minister must take special interest and urge upon the Central Government to start the University

Apart from this, two more Universities are necessary, one at Warangal and the other at Guntur (Nagarjuna University) If these two Universities in these two areas are started, the additional expenditure will not be more than Rs 5 or Rs 6 lakhs When these Universities are started, then only we can cater to the needs of the Students By starting these Universities we will qualify ourselves to get aid from the University Grants Commission of more than Rs 15 to Rs 20 lakhs which we are losing now So I request the Chief Minister to take steps for starting these two Universities Thank you

శ్రీ కె ప్రభాకరరావు —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌ను ఆమోదిస్తూ కొన్ని సలహాలు చెప్పదలచుకొన్నాను మన రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు ప్రారంభించి మొదలు అనుకొన్నటువంటి తేదీలోపల అవి కంప్లీట్ చేయకపోగా, ఎన్నో సంవత్సరాలు పొడిగించటంవల్ల ఇదివరకు వేసిన ఎస్టిమేట్స్ రివైజ్ చేయటంతో అనేకరెట్లు పెరగటంవల్ల రాష్ట్రప్రభుత్వం డబ్బు వృథా అవుతున్నదనే ప్రజాభిప్రాయం మనకు వినవస్తున్నది కాబట్టి ఇటువంటి పరిస్థితులలో ఏ ప్రాజెక్టులయితే ఇప్పుడు ప్రోగ్రెస్‌లో ఉన్నవో వాటిపైననే కాన్‌సన్‌ట్రేట్ చేసి, వాటిని పూర్తిచేసి, వాటి రిజల్ట్స్ వచ్చేటట్లు ప్రభుత్వం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను కొత్త ప్రాజెక్టులమాట 3, 4 సంవత్సరములపాటు తలపెట్టకుండా ఉన్నటువంటి అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తిచేస్తే వాటియొక్క రిజల్ట్స్‌తో మన
12-20 Noon రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుంది కాబట్టి కొత్తఫౌండేషన్ స్టోన్స్ వేయకుండా ఉన్నవాటిని కంప్లీట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను పోచంపాడు ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, గోదావరి బరాజ్, శ్రీశైలం ప్రాజెక్టు ఎంత త్వరితగతిని కంప్లీట్‌చేస్తే అంత క్విక్‌రిజల్ట్స్ రావడానికి అవకాశం ఉంటుంది వాటిని వదిలివేసి కొత్తవాటిని మొదలుపెట్టినట్లయితే ఖర్చు విపరీతంగా పెరుగుతుంది 1970 వ సంవత్సరంలో గోదావరి బరాజ్ మొట్టమొదట 29 కోట్ల రూపాయలు ఎస్టిమేషన్ వేస్తే తరువాత రివైజ్డ్ ఎస్టిమేషన్ 37 3 కోట్ల రూపాయలకు పెరిగింది ఆ బరాజ్ 5 సంవత్సరాలలో కంప్లీట్ చేయాలని అనుకొన్నారు

మూడు సంవత్సరాలు అయ్యేటప్పటికి 10 కోట్ల రూపాయలవరకు పెరిగిపోయింది అంటే యింకా యిది కంప్లీట్ చేయడానికి నాలుగైదు సంవత్సరాలు పడుతుంది అనుకుంటే అప్పటికి ఇంకో 10 కోట్ల రూపాయలు ఖర్చు పెరుగుతుందంటే ఆశ్చర్యం లేదు సిమెంట్ ప్రైస్ స్టీల్ ప్రైస్ పెరిగిపోవడంలో ఇంకా ఖర్చు పెరుగుతుంది గోదావరి బరాజ్ 5 సంవత్సరాలలో కంప్లీట్ అయినట్లయితే ప్రమాదములు లోను కావడానికి అవకాశం ఉన్నదని చెపితే ఈనాటివరకు ప్రభుత్వం 3 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టింది 2 10 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం యివ్వబడింది దాని రిక్వయిర్ మెంట్స్ 5 కోట్ల రూపాయలు ఉండడంతో కొద్దిడబ్బు యివ్వడంవల్ల ప్రోగ్రెస్ అంత ఎక్కువ కనిపించకుండా పోతోంది గోదావరి బరాజ్ క్విక్ గా కంప్లీట్ చేసినట్లయితే ప్రమాదాన్ని రక్షించడమే కాకుండా 13 లక్షల ఎకరాలు కల్టివేషన్ అవుతుంది ప్రాక్టికల్ గా దాని యొక్క ఫ్రూట్స్ అనుభవిస్తున్నప్పుడు—ప్రమాదంనుంచి రక్షించుకోడానికి ప్లాన్ లో ప్రొవిజన్ చూపించినట్లయితే వరల్డు బ్యాంక్ వారు అసిస్టెన్స్ యివ్వడానికి ముందుకు వస్తున్నారని చీఫ్ ఇంజనీర్స్ చెపుతున్నారు గోదావరి బరాజ్ ప్రమాదంలో ఉన్నది కాబట్టి దానికి టాప్ ప్రయారిటీ యిచ్చి ఎక్కువ ఫండ్స్ యాలొకేట్ చేయించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ రైస్, షుగర్, గోధుమ ప్రస్తుతం ఉన్నటువంటి డిస్ట్రిబ్యూషన్ మెకానిజం సక్రమంగా ఉన్నట్లు లేదు పాప్యులేషన్ బేసిస్, ప్రొరేటా బేసిస్ లో కాకుండా యిన్ డిస్ క్రిమినేట్ గా జరుగుతున్నది పాప్యులేషన్ బేసిస్ లో, ప్రొరేటా బేసిస్ లో జరగలేదని కలెక్టరు దృష్టికి తీసుకువచ్చినప్పటికీకూడ రెక్టిఫై చేయలేదు తూర్పు గోదావరి జిల్లా పాప్యులేషన్ 35 లక్షలు పశ్చిమ గోదావరి జిల్లా జనాభా 30 లక్షలు, విశాఖపట్టణం జిల్లా జనాభా 30 లక్షల లోపు యున్నది కాని మా కంటె అధికమైన కోటా వారికి రావడం జరుగుచున్నది మాకు గోధుమ పిండిగాని, పంచదారగాని యివ్వడంలేదని గ్రామాలలో ఉండే ప్రజలు విమర్శ చేయడం జరుగుతోంది ముఖ్యమంత్రిగారి దృష్టికి, బోర్డు మెంబరుగారి దృష్టికి తీసుకువచ్చి కొన్ని నెలలు అయింది ఈ రోజువరకు యాక్షన్ తీసుకోలేదు ప్రజలలో నిరుత్సాహాన్ని, నిస్పృహను కలుగజేస్తున్నది కాబట్టి డిస్ట్రిబ్యూషన్ స్కీమ్ రేషనలైజ్ చేయాలని కోరుతున్నాను ప్రతి జిల్లాలో ఫెయిర్ ప్రైస్ షాప్ పెడతామని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు డెల్టా ఏరియాస్ లో ఫెయిర్ ప్రైస్ షాప్స్ అంత ఎంకరేజింగ్ గా పెట్టడం జరగలేదు డెల్టా ఏరియాస్ లో ఫర్టయిల్ ఏరియాస్ అనే పొరపాటు అభిప్రాయం ఆఫీసర్సు దృష్టిలో యున్నది డెల్టా ఏరియాలో పేద రైతులు ఉన్నారు లేబర్ ప్రాబ్లెమ్ ఎక్కువయున్నది గోదావరి సెంట్రల్ డెల్టా ఏరియాలో ఉన్నటువంటి 6 నియోజకవర్గాలలో మూడు నియోజకవర్గాలు రిజర్వుడ్ నియోజకవర్గాలు అయినాయంటే అక్కడవున్న పాప్యులేషన్ ఏమిటో తెలుస్తుంది బాక్ వర్డు క్లాసెస్, షెడ్యూల్డు క్లాసెస్, హారిజనులు, వర్కింగ్ క్లాస్ పాప్యులేషన్ బేసిస్ లో అక్కడ కూడ ప్రత్యేకమైన ప్రాతిపాదిక మీద ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఏర్పాటు చేయకపోయినట్లయితే మా జిల్లాలోనే, తూర్పు గోదావరి జిల్లాలో

కరువు వచ్చే ప్రమాదంయున్నది ఎక్కువ రైస్ మోబిలైజ్ చేసి ఫెయిర్ ప్రైస్ షాపులకు అందించాలి అక్కడ రైస్ సప్లయి సెల్లరులు యివ్వకపోయినట్లయితే ఆయన కూడ ఏమి చెయలేని పరిస్థితిలో ఉంటాడు కాబట్టి ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను రైస్ ప్రైస్ విషయంలో గతంలో లో పోవాయి అమ్మనివ్వనని స్లోగన్ రెయిజ్ చేశాము ఆ రోజులు పోయాయి కొంత రెండు రూపాయలు అయినా అమ్మించాల్సిన పరిస్థితి వచ్చినది బఫర్ స్టాక్సు పంప్ చేసి ప్రైస్ కంట్రోల్ చేయవలసిన అవసరం యున్నది హోర్డు చేసిన వారి దగ్గర తీసుకొని స్టాక్సు రిలీజ్ చేయడం అవసరమని చెప్పారు తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ఉండే పెద్ద రైతుల దగ్గర, మధ్య తరగతి రైతుల దగ్గర ఈ నాటివరకు ఉన్న నిలవలు సీల్ చేయడం జరిగింది రైతులు కూలీలకు డబ్బు బదులు ధాన్యం యిచ్చే అలవాటు యున్నది ఊడ్పులలో హార్వెస్టు టైములో కైండ్ లో యిచ్చే అలవాటు యున్నది అటు వంటి పరిస్థితులు లో అగ్రికల్చర్ ఆపరేషన్సు జరిపిన ధాన్యం వారు తినడానికి ధాన్యం, పాలేరులకు యిచ్చే ధాన్యం ఉంచి మిగతాది తీసుకోండి గాని సీల్ చేసిపెడితే యిబ్బంది వస్తుంది ట్రాన్స్‌ప్లాంటేషన్ కు యిబ్బంది వస్తుంది కనుక అగ్రికల్చర్ రిక్వాయిర్ మెంట్స్ కు కావలసినది ఉంచి మిగతాది అమ్ముకో డానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను

ఫర్టిలైజర్స్ విషయంలో మన రాష్ట్రానికి వచ్చేటటువంటి కోటా అబ్ నార్మల్ గా తక్కువగా యున్నది మన ప్రక్కన ఉన్న మద్రాసు రాష్ట్రం మన కన్న ఏకరేజ్ సగం ఉన్నాగాని ఫర్టిలైజర్ రెట్టింపు వస్తున్నది మన ఆఫీసర్స్ సక్రమంగా కేంద్రప్రభుత్వ దృష్టికి మనకు కావలసిన రిక్వాయిర్ మెంట్స్ తీసుకు రావడంలేదనేది మన ఆఫీసర్స్ ఒప్పుకుంటున్నారు ఉప ముఖ్యమంత్రి సుబ్బారెడ్డి గారు కేంద్ర ప్రభుత్వానికి అప్రెయిజ్ చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వంవారికి కావలసిన రిక్వాయిర్ మెంట్స్ అడుగుతున్నారుతప్పితే మనకు కావలసిన రిక్వాయిర్ మెంట్స్ యివ్వడం లేదు మూడులక్షల టన్నుల ఫర్టిలైజర్స్ కావాలి అంటే 1 34 లక్షల టన్నులు యివ్వడం జరిగింది అని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు ఇంకొక 80 వేల టన్నులు వస్తుందని చెపుతున్నారు పండించే మన స్టేట్ కే యివ్వడానికి వెనుకాడుతున్నప్పుడు, యిదివరకు ఉన్న అలాట్ మెంట్ సిస్టమ్ రాంగ్ అని చూపించినప్పుడు, డాగ్ మాటిక్ యాటిట్యూడ్ తో ఉన్నప్పుడు దానిని రెక్టిఫై చేయడం లేదని మన ప్రభుత్వం తీవ్రమైన ఆక్షేపణ తెలపడమే కాకుండా మన పార్లమెంటు సభ్యులు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఈ ఫాక్ట్సు అప్రైజ్ చేసి వారంతా ప్రివెయిల్ చేసి మనకు కావలసిన రిక్వాయిర్ మెంట్స్ సంపాదించే లాగా ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను

అలాట్ మెంట్ ఆఫ్ డెవలప్ మెంట్ ఫండ్స్, కోస్తా ప్రాంతంలోఉండే ప్రజలలో వారికి అన్యాయం జరిగినట్లుగా భావం కలుగుతున్నది రాష్ట్రంలో అండర్ డెవలప్‌డ్ ఏరియాస్ అన్నీ ఒకే కేటగిరీలో ఉన్నప్పుడు కొంత మందికి ఒక ప్రాతిపదిక మీద చేసినట్లయితే అసంతృప్తి కలుగుతుంది

తూర్పు గోదావరి జిల్లాలో ప్లానింగ్ మీషన్‌వారు చేసిన అలాట్‌మెంట్ సక్రమంగా లేదు అని అక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు ఏకగ్రీవంగా మన స్టేట్ గవర్నమెంటుకు పంపించడం జరిగింది పద్ధతి న్యాయమైన అభిప్రాయం కాదు వాక్స్ పాప్యులికి డెమొక్రసీలో వాక్స్ పాప్యులికి విలువ యిచ్చి తీరాలి కేంద్రప్రభుత్వంమీద ప్రెషర్ అయి ఆ పొషన్ మార్చి ఎక్కువ ఫండ్స్ ఇచ్చి అందరికి సమానంగా ఎచ్చేటట్లు చేయాలి కేవలం మన నిస్సహాయత 12-30 p m తెలియజేయడం, మనమేం చేస్తాం ప్లానింగ్ - మీషన్‌వారు ఈ విధంగా చేశారు అనడంవలన లాభం లేదు వారు ఒకవేళ పొరపాటు చేస్తే దానిని సరిదిద్ది వలసిన బాధ్యత మనపై వుంది ఆ విషయం వారి దృష్టికి తీసుకురావాలి మా జిల్లా గురించి ప్రత్యేకంగా చెప్పవలసినది—మా సెంట్రల్ డెల్టాలోని రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైనది అనే పంటలు పండించే ఏరియా అక్కడ పండిన పంటలకు ట్రంక్‌రోడ్డువరకు, యితర ప్రాంతాలకు మోబిలైజ్ చేయాలంటే రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి సెంట్రల్ డెల్టాలో రోడ్లను కంప్లీట్‌గా నెగ్లెక్ట్ చేశారు అది లూజ్ సాయిల్ కావడంవల్ల, సింక్ అయి బస్సులు వెళ్ళలేని పరిస్థితి వుంది ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రాతిపదికపై సెంట్రల్ డెల్టా ఏరియాలోని రోడ్లను డెవలప్ చేయడానికి స్పెషల్ ఫండ్స్ యివ్వకపోతే వాటి పరిస్థితి ఏ మాత్రం బాగుపడదు రెగ్యులర్‌గా యిచ్చే ఎలాట్‌మెంట్ గోతులు పూడ్చడానికి కూడా సరిపోవడం లేదు ప్రజలు అసంతృప్తి చెంది వున్నారు మేము ఎన్ని పన్నులు కట్టినా ఓవర్ హెడ్ చార్జెస్‌కు తప్ప, డెవలప్‌మెంటల్ యాక్టివిటీకి ఖర్చు పెట్టడం లేదు అని బాధపడుతున్నారు వారి అసంతృప్తి తొలగించడానికి సెంట్రల్ డెల్టా ఏరియాలోని రోడ్స్‌ను డెవలప్ చేయడానికి ఒక ప్రత్యేక ప్రాతిపదికపై స్పెషల్ ఫండ్స్‌ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను

ఆఖరుగా ఒక విషయం చెప్పాలి ఇండస్ట్రీస్ డెవలప్ చేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన ఇంటరెస్టు చూపిస్తున్నారుగాని, యీ సందర్భంలో నేను ప్రభుత్వానికిచ్చే సలహా ఏమిటంటే—ముఖ్యంగా, మన రాష్ట్రంలో వుండే ఎంటర్‌ప్రెన్యూర్స్ ఏవరైతే ఏ ఏ జిల్లాలలో ఇండస్ట్రీస్ పెట్టడానికి నేమ్స్ రిజిష్టర్ చేశారో వారిని ఇండస్ట్రియల్ టూర్ కండక్టుచేసి పంజాబ్ హరియానా ప్రాంతాలకు తీసికెళ్ళి అక్కడి ఇండస్ట్రీస్‌ను చూపిస్తే బాగుంటుంది సీయింగ్ యీజ్ బిలీవింగ్ అక్కడ వుండే ఇండస్ట్రీస్‌ను చూసిన తరువాత, వారికి నచ్చిన ఇండస్ట్రీస్‌ను వారు పెట్టడానికి అవకాశం ఉంటుంది వారికి ప్రాక్టికల్ నాలెడ్జి వస్తుంది ఇండస్ట్రియల్ టూర్ కండక్ట్ చేయడంవలన తప్పు లేదు పైగా వాటివలన చాలా ప్రయోజనం ఉంటుంది ఇటీజ్ ఫర్ ది బెనిఫిట్ ఆఫ్ ది స్టేట్ కాబట్టి, యీ విషయం వెంటనే ఆలోచించి, నార్త్ ఇండియా టూర్స్ ఏర్పాటు చేయాలని మనవిజేస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) — అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన యీ దివాళాకోరు బడ్జెట్ రు 20 కోట్లలోటుతో ప్రారంభ

మయింది అర్థికంగా మనదేశం ఎదుర్కొంటున్న యీ సంక్షోభ సమయంలో లోటుబడ్జెటుగాక, మిగులు బడ్జెటు వస్తుందనే ఆశ ఎవరికీ లేదు ఈ నాడు మన రాష్ట్రంలో, ప్రభుత్వ యంత్రాంగంలో జరుగుతున్న దుబారాను తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైంది అందుకు ఉదాహరణ మన గవర్నరుగారు వున్నారు ఇది పూర్తిగా నామమాత్రపు పదవి. వారికి పని ఏమీ లేదు, సంతకాలు పెట్టే పని తప్ప అలాంటి పదవిని రద్దు చేయడంద్వారా సుమారు ఏడుకోట్ల రూపాయలు మిగిలి మన రాష్ట్రాని ఉపయోగపడడానికి అవకాశం వుంది అటువంటిది రద్దు చేయడం వల్ల మన ఆదాయం పెరగడానికి కూడా అవకాశం ఏర్పడుతుంది గవర్నరు పదవిని రద్దు చేయడం అవసరం అట్లాగే రెవిన్యూబోర్డు కూడా వుంది రెవిన్యూబోర్డు చేసే పని చేయడాని సెక్రెటేరియెట్ వుంది మళ్లీ ప్రత్యేకంగా రెవిన్యూబోర్డు ఎందుకు? దీనికిగాను 18 కోట్ల రూపాయిలు ఖర్చు అవుతున్నది దీనిని రద్దు చేసినట్లయితే మన రాష్ట్ర ఆదాయం పెరగడానికి అవకాశం ఉంటుంది అందువలన రెవిన్యూబోర్డును రద్దు చేయడం అవసరం అట్లాగే టాక్సెస్ వసూళ్ల విషయం కూడా వున్నది సేల్సుటాక్సు పెంచుకొంటూ పోతున్నారేగాని, సక్రమంగా ఆ వసూళ్లు జరుగుతున్నవా, లేదా? సేల్సు టాక్సు అధికారులు సక్రమంగా వసూలు చేస్తున్నారా, లేదా? అనేది చూడడాని యంత్రాంగం లేదు సేల్సుటాక్సు అధికారులు వ్యాపారస్థులతో లావాదేవీలు పెట్టుకోవడం వారికి అందే నజరానాలు సంవత్సరాలతరబడి ముడుతూ వుండడం, యీ విధంగా జరుగుతూవుండడంవలన సేల్సుటాక్సు వసూళ్లలో సగం భాగం ప్రభుత్వ ఖజానాకు రాకుండా పోతున్నది అందువలన, యీ వసూళ్ల సక్రమంగా జరిపించడానికి, సక్రమంగా అధికారులు వసూళ్లు జరుపుతున్నది లేనిదీ చూసి పరిస్థితిని చక్కదిద్దడానికి యంత్రాంగం కావాలి తద్వారా యిందులో జరుగుతున్న దుబారాను కూడా అరికట్టడానికి ప్రయత్నించాలి

అట్లాగే ధరలు విపరీతంగా యీ నాడు పెరిగిపోతున్నాయి దీనివలన దేశంలోను, మన రాష్ట్రంలోను తీవ్రమైన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి ఇవాళ, ఉప్పు మినహాయిస్తే తక్కిన నిత్యావసరవస్తువుల ధరలన్నీ పెరిగిపోయాయి ఏవీ కూడా సామాన్యుడికి అందుబాటులోలేవు దీనివలన ఏమి జరుగుతుంది? ధరలు పెరుగుతున్నవి కాబట్టి, దానికి అనుగుణంగా కరువు భత్యం పెంచమని ఉద్యోగులు ఆందోళన చేయడం ఆందోళన చేస్తున్నారు కాబట్టి కరువు భత్యం కొంత పెంచామని ప్రభుత్వం అనడం, కరువుభత్యం కొద్దిగా పెరిగితే తిరిగి మరింతగా ధరలు పెరగడం యీ విధంగా జరుగుతున్నది ఇది ఒక పద్ధతి అయిపోయింది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి ప్రజలు యివాళ ఎంతో బాధపడుతున్నారు ఈ పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయవలసిన అవసరమున్నది

అట్లాగే, ఎరువుల సమస్య వున్నది మనది వ్యవసాయక రాష్ట్రం. మనం తరుగు రాష్ట్రాలయిన కేరళ మొదలయిన రాష్ట్రాలకు బియ్యం సప్లయి చేస్తున్నాం ఈ సందర్భంలో ఎరువుల ధరలు పెరగడం వలన ఆహారధాన్యాల యొక్క పంట దిగుబడి తగ్గే ప్రమాదం వుంది రూ 50 లున్న యూరియా బస్తా రూ 108 లు

పెట్టి కొని పంట పండించే పరిస్థితిలో యీనాడు రైతులే [illegible] పై పైకుకు ఎరువులు కొనడం జరిగేపనికాదు. పెరిగిన ధాన్యం యొక్క ఉత్పత్తి [illegible] ప్రమాదం వుంది. రాష్ట్ర [illegible] కేంద్ర [illegible] పోట్లాడి అయినా [illegible] దీనికి ఒక రహస్య [illegible] యింకా [illegible] యీ [illegible] వారి ధాన్యం ఉత్పత్తి బాగా [illegible] ప్రమాదమున్నదని మనవిచేస్తున్నాను. అలాగే లెవీ విధింపు విషయం కూడా వుంది 1973లో [illegible] చిన్న రైతును మినహాయించి, ఆ పైనవున్న రైతులకు [illegible] పెట్టి లెవీ విధించి వసూళ్ళు చేశారు. తాలీ వచ్చేటప్పటికి [illegible] తీసుకు రాకుండానే, ఒక జి.ఓ. ద్వారా రెండున్నర ఎకరాల మినహాయింపును ఎత్తివేసి ఎకరం సాగుచేసిన రైతు కూడా లెవీ చెల్లించాలని [illegible], పేదరైతు [illegible] పరిస్థితి వచ్చేశారు. అందుచేత యీ లెవీ విధానం [illegible] మనవిజేస్తున్నాను. అట్టడుగున వున్న రైతు ఎన్నో బాధలు గురి అవుతున్నారు. ఈ లెవీ విధానంలో మార్పు తీసుకురావాలి. [illegible] వున్నవారిని మినహాయించి, ఎక్కువవారికి గ్రేడెడ్ స్కీమ్ ప్రకారం లెవీ విధించడానికి పూనుకొంటే ప్రొక్యూర్‌మెంట్ పరిస్థితి కూడా బాగుపడడానికి అవకాశముంటుందని మనవిజేస్తున్నాను. ఈ సంవత్సరం లెవీ వసూళ్ళు సంబంధించి వ్యవహారం చూస్తే — చాలాభాగం రైతాంగం లెవీ ధాన్యం చెల్లించలేదు. ఎందుకంటే, లెవీకి ఏజంటుగా వున్న మిల్లర్సు వద్దకు వెళ్ళి క్వింటాలుకు రూ. 15,20 చొప్పున అదనంగా డబ్బు కట్టించి లెవీ ముట్టినట్లు రశీదు యిచ్చిన పద్ధతి వుంది. ఈ పద్ధతిని మార్చవలసిన అవసరం వుంది. నాగార్జునసాగరు ఉన్నది. అంజనేయుని 12-40 p m తోకవలె దీనిఖర్చు పెరుగుతుంది. రు 90 కోట్లనుంచి 200-300 కోట్లు అయినా యీ ప్రాజెక్టు పూర్తయ్యే పరిస్థితి లేదు. మా తాలూకాలో 25 గ్రామాలు మునిగిపోయాయి. నాగార్జునసాగరు పవర్ హౌస్ నిర్మాణమయినా జరిగితే మా తాలూకాలోని గ్రామాలు కొంత బాగుపడడానికి అవకాశం ఉంటుంది. అక్కడి ప్రజలు యీ ఆశతో ఉంటే పవర్ హౌస్ పూర్తయ్యే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం బడ్జెటులో దీనికోసం సుమారు రు 5 కోట్లు పెట్టారు. రు 5–10 కోట్లు యిట్లా పెట్టించుకుంటూ పోతే యీ సమస్య పరిష్కారం కాదు. అందువల్ల యీ పవర్ హౌస్ నిర్మాణం త్వరగా పూర్తిచేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. నా నియోజకవర్గంలో దిండి ప్రాజెక్టు ఉన్నది. అది 15 వేల ఎకరాల ఆయకట్టుగల ప్రాజెక్టు. రెండు సంవత్సరాలుగా సరైన వర్షాలు లేక ఎండిపోతున్నది. అది పూరు పూడుకు పోయింది. ఆ డాముపైన మూడు అడుగుల షట్టర్సు వేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఉన్నది. దానిపైన ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ఆ షట్టర్సు వేయకపోతే 15 వేల ఎకరాల ఆయకట్టుకూడ దెబ్బతినే ప్రమాదమున్నది. షట్టర్సు వేయాలంటే ఇప్పుడు పునాదులను పెంచవలసిన అవసరంలేదు, యిదివరకు దీనిని దృష్టిలో పెట్టుకొనే పునాదులు వేశారు, సర్వేకూడజరిగింది. అందువల్ల షట్టర్సు వేయించడానికి ప్రభుత్వం పూనుకోవలసిన అవసరమున్నది.

మైనంపల్లి వాగు ఉన్నది, దేవరకొండకు నాలుగు మైళ్ళపైన దానికి కాజ్ వే కానీ, బ్రిడ్జి కాని లేదు దానిమీద ప్రతిరోజూ పది ఆర్ టి సి బస్సులైనా నడుస్తున్నాయి శ్రీశైలం, అమ్రాబాదు వనపర్తి పోయే బస్సులు అట్లాగే వెళ్ళాలి వర్షాకాలంవస్తే ఇవతల ఒకబస్సు, అవతల ఒక బస్సు ఉండాలి దాని వల్ల ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు దేవరకొండ తాలూకాలో రైతాంగం పండించిన ధాన్యాన్ని మార్కెటుకు తీసుకుపోవాలంటే బండ్లు ఆ వాగులోంచే వెళ్ళాలి ఆ వాగుపైన కాజ్ వే నిర్మాణంకోసం బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పటినుంచి ప్రతిపాదనలు వస్తున్నాయి ఒక సందర్భంలో రు 3 లక్షల ఎస్టిమేటు అయింది, దానిని రివైజు చేస్తే రు 4లక్షలు అయింది, తరువాత రు 5 లక్షలు అయింది అన్నారు ప్రతిదానికి ధరలు పెరిగిపోతున్నాయి ఆ కాజ్ వే నిర్మాణాన్ని ప్రభుత్వం అశ్రద్ధ చేస్తున్నది, అది లేకపోవడంవల్ల ఆర్ టి సి బస్సులకుకూడా స్ప్రింగులు విరిగిపోవడం, టైరులు నష్టం కావడం జరుగుతోంది వెంటనే దీని నిర్మాణానికి పూనుకోవాలని కోరుతున్నాను

మా తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించారు, పారిశ్రామికంగా వెనుకబడ్డ తాలూకాగా కూడా ప్రకటించారు అక్కడ లక్షా ఎనభై వేల ఎకరాలలో ఆముదపు పంట పండుతోంది మా చుట్టుప్రక్కలకూడా ఆముదపు పంట విస్తారంగా ఉన్నది వెంగళరావుగారు పరిశ్రమల మంత్రిగా ఉండగానూ, ముఖ్యమంత్రి అయినాక కూడా అక్కడ ఒక కాస్టర్ ప్లాంట్ పెడతామని వాగ్దానం చేశారు కానీ దానికి సంబంధించిన చర్యలు ఇంతవరకూ తీసుకోవడం జరగలేదు అక్కడ కాస్టర్ ప్లాంటు పెట్టడం వల్ల అక్కడ పారిశ్రామికంగా వెనుకబడినతనాన్ని తొలగించడానికి వీలవుతుంది చదువుకున్న వారికి ఉద్యోగ వసతి కలిగించడానికి కూడా తోడ్పడుతుంది కాబట్టి అందుకు పూనుకోవాలని కోరుతుతున్నాను

హరిజనుల యిండ్ల స్థలాల విషయంలో మా జిల్లాలో 70 వేల మంది హరి జనులు 7 లక్షల రూపాయల మేరు మొత్తం దాఖలు చేశారు ఆ 70 వేలమందిలో కొన్ని వందల మందికయినా ఇండ్ల నిర్మాణం చేసే పరిస్థితులలో ఈ ప్రభుత్వం లేదు కాబట్టి ఆ మేరు మొత్తమైనా వాపసు చేయడానికి ప్రభుత్వం ఆర్డరులు యిస్తే వారి పది రూపాయలు వారికి వచ్చాయనే సంతృప్తి అయినా ఉంటుంది వెంటనే యిందుకు పూనుకోవాలని కోరుతూ నేను విరమిస్తున్నాను

శ్రీమతి వి శ్రీరాజ్యలక్ష్మమ్మ (జగ్గయ్యపేట) — అధ్యక్షా! ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెటును బలపరుస్తూ నేను కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను సర్కారు జిల్లాలకు కేటాయించిన మొత్తం చాలా తక్కువ మా జిల్లాలలో కొన్ని అభివృద్ధికాని తాలూకాలు కూడా వున్నాయనీ మా ప్రాంతం కృష్ణాజిల్లా అయినా, కృష్ణానది మా ప్రక్కన ప్రవహిస్తున్నా ఇంత వరకూ మాకు నాగార్జునసాగరు నీరు రాలేదు. 1975 జూన్ నాటికి యిస్తాయని ముఖ్యమంత్రిగారు చెప్పారు కానీ యీలోపల త్రవ్వవలసిన కాలవలు మున్నగు

పనులు పూర్తి చేస్తేగానీ 1975 జూన్ నాటికి నీటి స్వేదం కుదరదని మనవిచేస్తున్నాను కొద్ది ఖర్చుతో కావలసిన చిన్న యిరిగేషన స్కీములు కూడా వున్నవి అవి కూడా వెంటనే ఏర్పాటుచేస్తే తప్ప మాకు కొరత తీరదని మనవిచేస్తున్నాను మా ప్రాంతపు ముఖ్య సమస్యలు గున్నేరు, ఒడలి బ్రిడ్జి చవిటిల్లు బోన ల్లు రోడ్డు అయి వున్నవి, వాటిని త్వరలో యిప్పించాలని కోరుతున్నాను ఈ దీవిలోని 20 గ్రామాల ప్రజలు యిబ్బంది పడుతున్నారు త్రాగు నీరు కూడా లేని గ్రామాలు కూడా కొన్ని వున్నాయని మనవిచేస్తున్నాను వీటిని అత్యవసర కార్యక్రమాలలో చేర్చాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ నాకు యీ అవకాశ మిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, మనకు ఓట్ అన్ ఎకౌంట్ మార్చిలో వచ్చింది, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఫుల్ బడ్జటు తెచ్చారు ఇందులో 20 కోట్ల రూపాయల లోటు ఉన్నది ఆ లోటు ఎట్లా తీర్చుకోవాలో వారు కరెక్టు ఫిగర్సుతో రావాలి ఇప్పుడు వారు అది కూడా ప్రజలపైన రుద్దుతారు ఓట్ అన్ అకౌంటులో 30 కోట్లు అన్నారు కట్టె, సబ్బు బొగ్గులు — అన్నిటిపైన పన్నులు వేశారు పేదవారు బ్రతకాలని ఒక ప్రక్క చెబుతారు గరీబీ హటావో అనేది వారి స్లోగను అని మీకు కూడా తెలుసు కష్టపడి పనిచేసిన తరువాతకూడా ధరలు పెరిగిపోవడంవల్ల వారి కష్టాలు ఎక్కువయిపోతున్నాయి బియ్యంధరలు పెరిగాయి ప్రతి కూలివానికీ టీ త్రాగే అలవాటున్నది టీ, కాఫీ, అగ్గిపెట్టె— అన్నిటి మీదా పెరిగాయి పాలకూర అరకూడా పెరిగింది ప్రభుత్వంలో వున్న వారికి — పంటలు వున్నాయి, అక్కడ నుంచి వారికి బియ్యం వస్తాయి అన్నీ వస్తాయి కాబట్టి వారికి ఏ కష్టముకూడా లేకుండా ఉన్నది కొనేవారికే ఆ కష్టం తెలుస్తుంది ఇట్లా వుండగా సోషలిస్టు ప్రభుత్వం నడిపిస్తున్నాము అను కుంటోంది యీ ప్రభుత్వం ధరలు ఎప్పుడూ పెరుగుతున్నాయి వాటిని దించాలని ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచించదు రూపాయి విలువ పడిపోయింది ఇది సోషలిస్టు పాట్రన్ ఆఫ్ సొసైటీ టాక్సులు పెంచుతున్నారు కాంగ్రెసు ప్రభుత్వంవారు — యిక్కడేకాదు, కేంద్ర ప్రభుత్వం కూడా అంతే పన్నులు పెంచడం, ప్రజల ప్రాణాలు తీయటం వారికి అలవాటు ఇక్కడ రెండు పక్షాల వారూ కూడా చాలామంది కరప్షనుగురించి చెప్పారు డాక్టరు రోగిని చూడా లంటే వంద రూపాయలు, బెడ్ కావాలంటే వంద రూపాయిలు, మందులు, ఆపరేషను కావాలంటే వంద రూపాయలు యివ్వాలి, ఇది కాంగ్రెసు గవర్న మెంటులో నడుస్తున్నది టాప్ టు బాటం — కరప్టు గవర్నమెంటు డైరెక్టర్ ఆఫ్ టెక్స్ట్ బుక్స్ ప్రెస్ — నారాయణరావు గురించి యిక్కడ కూడా వచ్చింది హైక్వాలిటీ లిక్కర్ — ఇంగ్లాండుది వందలకొలదీ బాటిల్స్ దాచి పెట్టారు వారు పేదవారు చిన్న ప్యూనో, గుమాస్తానో ఏదైనా చేస్తే సస్పెండు చేస్తారు, రిమూవ్ చేస్తారు గుంటూరు కలెక్టరు గురించి కూడా యీ వేళ వచ్చింది పెద్దవారిపైన — ఇటువంటివారిపైన ఎందుకు యాక్షను తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు వెంగళరావుగారిని మనం ఒకప్పుడు మెచ్చు కున్నాము — ఐరన్ మాన్ అన్నాం వారిని నేను అడిగేది ఒకటే — 12-50 p m

ఆఫీసులు ఎవరైనా సిఫారసు లేకుండా పర్మిట్లు ఇచ్చుకోవాలని అంగీకరమయితే స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. అవినీతి పోవాలంటే కొంతమంది బ్లాక్ మార్కెటీర్లను, అవినీతిపరులైన ఉద్యోగులను ఉరి తీయాలని నేను అంటాను. నేను అనేక విదేశాలలో ఉన్నాను. ఇండియాలోని ప్రజలందరూ అవినీతిపరులనే అభిప్రాయం వ్యాపించి ఉంది. మద్రాసు కాని, విశాఖపట్టణం కాని చేరుకునే రాగానే ఇటూ అటూ త్రిప్పి డాలర్లు కాజేస్తారు. మనదేశం పైన ఇటువంటి అభిప్రాయం కలుగుతుంది? భారతదేశీయులందరూ బిక్షాటనం చేసే వారనే భావన అని చోట్లా ఉంది. నన్ను అడిగినప్పుడు నేను చెప్పాను—అందరూ పాటకం చేసే వారైతే పది వేల రూపాయిలు ఖర్చు చేసుకుని ఇక్కడికి ఎట్లా వస్తాను? కొంతమంది ప్రొఫెషనల్ బెగ్గర్స్ ఉంటారు అంతే అన్నాను. ఎవరైనా దిగగానే రైల్వే స్టేషన్స్ వద్ద కాని, విమానాశ్రయాల వద్ద కాని ఇదే మనం చూసేది. ఇండియాలో తిండి లేని వారికి పంపుదామని ఇంటింటా తిరిగి పైసలు ప్రోగు చేస్తుంటారు. ఇటువంటివి పోవాలంటే తగిన చర్య తీసుకోవాలి. మూడు సంవత్సరాలకు పైబడి ఏ ఉద్యోగిని ఒకే చోట ఉంచకూడదు. చాలా కాలం ఒకే చోట ఉంటే ఉద్యోగికి అన్నీ తెలిసిపోయి అవినీతికి దిగుతాడు. ఫారెస్టు డిపార్టుమెంటులో ఒక ఉద్యోగి 10–15 సంవత్సరాలైనా అక్కడే ఉంటాడు. ఎడ్యుకేషన్ బోర్డులో 10—15 సంవత్సరాలైనా కొంతమంది అక్కడే ఉంటారు. ఎవరైనా మంచి పని చేసే వాడుంటే ఒకటి రెండు సంవత్సరాలలో బదిలీ చేస్తారు. డెవలప్‌మెంట్ కమిటీలను వేసారు. వాటికి ఏదో డబ్బు కేటాయించారు. తెలంగాణాకు 5 3 2 క్రింద 9 కోట్లు కేటాయించారు. ఇదేదో కోడిపిల్లలకు మేత వేసినట్లు ఉంది. మా తెలంగాణా సర్‌ప్లస్ బడ్జెటు ఏమైపోయిందని అడుగుతున్నాను. వెంగళరావు గారికి తెలుసును—ఆయన కూడా రీజినల్ కమిటీలో ఉన్నారు. మాకు రు 120 కోట్లు, 60 కోట్లు, ఇపోయి లలిత్ రిపోర్టులో రు 14 కోట్లు ఐనాయి. తరువాత రూ 24 కోట్లు ఐనాయి. మాకు 100 కోట్లు రూపాయిలు ఇవ్వలేదని చెబుతున్నాను. తెలంగాణా ప్రాంతం వెనుకబడినదన్నది అందరికి తెలుసును. ప్రతి సంవత్సరం రు 20 కోట్లు చొప్పున ఐదు సంవత్సరాలు ఇస్తే తప్ప తెలంగాణా బాగుపడదని మనవి చేస్తున్నాను. పిల్లలకు సరిగా ఎడ్మిషన్స్ దొరకడం లేదని, తెలంగాణా ఉద్యోగులను అక్కడక్కడ చిన్న చూపు చూస్తున్నారని, సరైన ప్రమోషన్స్ వారికి దొరకడం లేదని మాకు రిపోర్టులు వస్తున్నాయి. ఇంతకుముందు ఆంధ్రులు విద్యా సౌకర్యాలు లేక ఇక్కడ రెండవ తరగతి పౌరులుగా ఉన్నామని అన్నారు. కాని తెలంగాణా వారు మూడవ తరగతి పౌరులుగా ఉన్నారని చెబుతున్నాను. తెలంగాణాకు ఏమైనా అన్యాయం జరిగితే మేము ఒప్పుకోమని చెబుతున్నాను. తెలంగాణాకు న్యాయం జరగాలనే 1969 లో ఉద్యమం నడుపవలసి వచ్చింది. ఆ నాడు కూడా ఆంధ్ర తెలంగాణాలు కలవడానికి మేము ఒప్పుకోలేదు. పెద్ద మనుష్యుల ఒప్పందం వచ్చింది. ఈ రోజున అది పోయింది. రీజినల్ కమిటీ పోయింది. ప్రత్యేక బడ్జెటు పోయింది. మేము ప్రాణాలతో ఉన్నంతవరకు తెలంగాణాకు అన్యాయం జరుగనివ్వమని చెబుతున్నాను. రైతుకు ఫర్టిలైజర్సు దొరకకపోయినా

వానిపై లెవీ వేస్తున్నారు తెలంగాణాలో ప్రాజెక్టులు లేవు బావులపైనా చెరువులపైన కుంటలపైన ఆధారపడవలసి ఉంది బావులలో నీళ్లు ఉండవు తోడడానికి పంప్ సెట్స్ పెట్టాలి ఇక్కడే పవర్ మంత్రి ఉన్నా ఆయన పవర్ లెస్‌గా ఉన్నాడు 28 సంవత్సరాలైనా పవర్ ఇవ్వలేకుండా ఉన్నారు రెండు మూడు సంవత్సరాలు పవర్ లేక బాధ పడ్డారు వర్షాలు రాగానే పంట రాదు కదా అప్పుడే బ్యాంకుల అప్పులు, మిగతా అప్పులు కట్టాలి అంటున్నారు ఎట్లా కడతారు ? భార్య మెడలో పుస్తెలు అమ్మి కట్టాలా ? విద్యుచ్ఛక్తి మాటిమాటికి పోతున్నది నా ఇంట్లో పోతే చాలాసార్లు మంత్రిగారికి ఫోన్ చేసాను గీసర్స్ పెట్టుకుంటారు, ఫాన్స్ పెట్టుకుంటారు, మిగతా ఎలక్ట్రిక్ అప్లయెన్సెస్ వాడుకుంటారు విద్యుచ్ఛక్తి లేకపోతే ప్రభుత్వానికి అంతా నష్టమే కదా గ్రామాలలో మెషిన్స్ నడవక పంప్ సెట్స్ కాలిపోతున్నాయి దానిని రిపేరు చేసేవాడు కూడా అక్కడ ఉండడు మెషిన్ తిరుగుతూనే ఉంటుంది గ్రామాలలో లైట్లు వేస్తామంటారు కాని బల్బులు ఉండవు మెయింటెనెన్స్‌కు ఏర్పాట్లు ఉండవు ఇటువంటి అన్యాయాలు జరుగుతున్నాయి ఇక్కడ కూర్చుని మంత్రులు ఏదో చెప్పడం కాదు సెక్రటరీలు ఏదో వ్రాస్తే చదవడం కాదు పోలీసుల వల్ల అన్యాయం జరిగితే వాడు చెప్పడు కదా, తన్నులు తిన్నవాడు చెబుతాడు దీనిని తేలికగా తీసుకోవద్దని చెబుతున్నాను షెడ్యూల్డ్ కాస్ట్సు ఫైనాన్స్ కార్పొరేషను పెట్టినారు దానికి తెలంగాణాకు రు 10 లక్షలు రాయలసీమకు రు 36 లక్షలు, కోస్టల్ ఆంధ్రకు రు 3 లక్షలు కేటాయించినారు 1-00 p m. కోస్టల్ ఆంధ్రలో హరిజనులు లేనే లేరా ? అక్కడంతా బలిసినవారే ఉన్నారా ? అంతటా సరిసమానంగా ఉండాలి తెలంగాణాకు 10 లక్షలు సరిపోదు లెక్క వేసినట్లయితే తలకు అర్ అణా పైసలు కూడా ఖర్చు కాదు ఇలాగుంటాయి ప్రభుత్వం చేసే పనులు హౌస్ టాక్సెస్ రూరల్ ఏరియాలో విపరీతంగా పెంచేశారు చిన్న చిన్న యిండ్లు కట్టుకుంటే ఒకదానిలో గడ్డి పెడతాడు మరొకదానిలో మరొకటి పెడతారు ఇదివరకు మూడు రూపాయలుండేది 30 రూపాయలు చేశారు ప్రజలు మొత్తు కుంటున్నారు కామారెడ్డిగురించి ఎల్లారెడ్డి గురించి చెబుతున్నాను తక్కినచోట్ల కూడా యిలాగే ఉంటుందనుకుంటాను మందు సంచులలో మన్ను కలుపు తున్నారు కామారెడ్డిలో 40 మంది డీలర్సుకి అమ్మ కూడదని వ్రాసినారు మందు కావాలి ఏమి చేయాలి ? మన దగ్గర సరియైన బలంలేదు సెంట్రల్ గవర్న మెంటును అడిగి తెచ్చుకోలేం తమిళనాడు వారు కొట్లాడి తెచ్చుకుంటారు మనం కూడా మనకు యిన్ని డిస్ట్రిక్ట్సు ఉన్నాయి యింత ఎరువు అవసరం అని యింత కావాలని కొట్లాడి తీసుకురావాలి అంతేగాని ఇందిరా గాంధీగారికి దణ్ణంపెట్టి వస్తే ఏమవుతుంది సమితి ప్రెసిడెంట్సుకి లారీతో వస్తుంది వారంతా బలిసిన భూస్వాములు తక్కినది గ్రామంలో పంచమంటే ఒక్కొక్కరికి రెండున్నర సేర్లు యివ్వడానికి కూడా చాలకుండా పోతుంది షెడ్యూల్డు క్యాస్టుకి ఏదో చేస్తున్నామంటారు, ఉద్యోగాలలో కాన్‌స్టిట్యూషనల్ రైట్స్ ప్రకారంగా పన్నెండున్నర శాతం రావాలి సెక్రటేరియటులో ఒక శాతం అయినా లేరు.

బ్యాంకుస్ ఉన్నాయి అక్కడ లిస్టు తెప్పించండి పన్నెండున్నర శాతం కాదు కదా ఒక శాతం కూడా లేదు

శ్రీ జి రాజారాం :—14 శాతం రావాలి

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—మాకు 1 శాతం కూడా రావడం లేదు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలు ఫారిన్ కంట్రీస్ లో ఎలా ఉన్నాయో చూడండి నేను ఆస్ట్రేలియా వెళ్ళాను అక్కడ అబారిజన్స్ ఉన్నారు వారు బ్రిటిషు వారికంటె ముందుండేవారు వారికి వేరే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఉంది దానికే రిఫర్ చేయాలి అదే ధముగా యిక్కడకూడా సెపరేట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజెస్ ఉన్నట్లయితే షెడ్యూల్డు కాస్ట్స్ షెడ్యూల్డు ట్రయిబ్సువారికి న్యాయం జరుగుతుంది షెడ్యూల్డు కాస్టు బాయిస్ ఉద్యోగాలులేక వేగబాండ్సు మాదిరి తిరుగుతున్నారు చదువుకున్న పిల్లలందరికి రేషను షాప్సుఇస్తామన్నారు రు 1500 కట్టాలన్నారు చిన్నపరిశ్రమల విషయంలోకూడా దరఖాస్తుపెట్టి సంవత్సరాలైనా ఏమీ ఇవ్వలేదు ఇండస్ట్రీస్ డైరెక్టర్ మంచివాడే కాని డిపార్టుమెంటు సరిగాలేని అందుచేత తిరగలేక చెప్పులు అరుగుతున్నాయి ఇండ్లుకూడా అరిగిపోతాయి షెడ్యూల్డు కాస్టువారికి ఇండ్లస్థలాల విషయం మారేడుపల్లిలో ఒక క్లస్ ప్రక్కన స్థలంఉంది అక్కడ నేను 20 సంవత్సరాలనుంచి వుంటున్నాను అక్కడ షెడ్యూల్డు కాస్టువారు గుడిసెలు వేసుకున్నారు పోలీసువచ్చి పీకపారేశారు బొంగు రెండురూపాయలు తడిక ఆరురూపాయలచొప్పున వందలు ఖర్చుపెట్టి గుడిసె వేసుకుంటే పోలీసులు పీకిపారేశారు గోపాలపురం మారేడుపల్లి పోలీసుస్టేషనువారు ఈపని చేశారు సంతకాలు తీసుకోవడం మరచిపోయి మళ్లీ మళ్లీ పోలీసు స్టేషనుకు పిలిపించి బెదిరించి సంతకాలు తీసుకుని కేసులుపెట్టారు అవి అన్యాయమైన కేసులు కమక విత్‌డ్రా చేసుకోవాలి కామారెడ్డిదగ్గర తుజాగ్‌పూర్ లోని పేద హరిజనులను ముఖ్యమంత్రిగారికి చూపించాను స్థలాలులేవు బాధపడుతున్నారు సర్వే నంబర్లున్నాయి పటార్రీ కొడుకు మైనర్లుకు పట్టాలు చేశారు కాని షెడ్యూల్డు కాస్టు వారికి బ్యాంకవద్దు క్లాసెస్ వారికి ఒక స్థల కూడా ఇవ్వలేదు వర్షాలు వస్తున్నాయి ఎక్కడైనా స్థలం చూపించాలని కోరుతూ విరమిస్తున్నాను

*డాక్టర్ వి చక్రధరరావు — అధ్యక్షా, రోజు ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టవలసిన బడ్జెటును ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు అది రు 20 కోట్ల లోటుతోఉంది దానిలోని లోటుపాట్లను ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను ప్రభుత్వం గమనించి సరిదిద్దుకోవాలి రోజు రోజుకు పెరిగిపోతున్న ధరలలో ప్రభుత్వోద్యోగులుగాని వ్యాపారస్తులుగాని బతకాలంటే చీటింగు, స్మగిలింగు, హోర్డింగు చేస్తే నేగాని నిజాయితీగా కుటుంబాన్ని పోషించుకునే దారి కనిపించడంలేదు అందుకు ఏమాత్రం అవకాశంలేకుండా పోయింది. ఇది చాలా అసంతృప్తికరంగాఉంది పదిసంవత్సరాలక్రితం ధరలకంటే ఈరోజు 250 % పెరిగింది 50 శాతము జీతం పెంఛారంటే తక్కువ 200 శాతము

ఏవిధముగా ఉద్యోగులు ఖర్చీచేసుకోవాలి? ప్రజలను మోసపుచ్చి లంచాలు తీసుకుంటేనేగాని వారి కుటుంబాలను బాగుపరుచుకోలేకుండా ఉన్నారు రైతాంగానికి సరైనధరలు ఇవ్వాలి. ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యంఇండెక్సు ప్రకారం డి ఎ, టి ఎ యిప్పించి ప్రభుత్వోద్యోగస్తులు నిజాయితీగా నడచి ప్రజలకు న్యాయం చేకూర్చాలని తమద్వారా ప్రభుత్వమునకు మనవిచేసు కంటున్నాను

నిజామాబాదులో ఒక మెడికల్ కాలేజి పెట్టాలని, పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరును ఓపెన్ చేయాలని గత 14 సంవత్సరములనుంచి రిప్రజెంట్ చేస్తున్నాము 1-10 p m ప్రభుత్వము ఏమాత్రము దానిని దృష్టిలోకి తీసుకొనడములేదు అక్కడున్న 32 స్కూల్స్‌లోను 16 స్కూల్స్ షిఫ్టు సిస్టమ్‌లో నడుస్తున్నవి చిన్న పిల్లలకు ఎంత అవస్థ అవుతున్నదో ఆలోచించండి, వాటికి బిల్డింగ్స్‌కోసము ఏమాత్రము డబ్బు కేటాయించలేదు 1972-73 లో నిజామాబాదుకు టి ఆర్ సి వారు రూ 16 లక్షలు రోడ్ల మరమత్తుగురించి డబ్బు కేటాయించారు రూ 16 లక్షల రూ ల వర్క్స్ అట్లాగే వున్నవి కేంద్ర ప్రభుత్వము రూ 90 కోట్లు యిచ్చిందని, 5 సంవత్సరములకు విభజిస్తే సంవత్సరమునకు రూ 18 కోట్ల చొప్పున ఖర్చు చేస్తామని, దానిలో సగము తెలంగాణాకు యిస్తాము అంటే రాయలసీమవారు గాని కోస్టల్ ఆంధ్ర వారుగాని అన్యాయము అంటున్నారు ఆర్ టి సి వుంటే మాకు ప్రతి సంవత్సరం రూ 9 కోట్లు వచ్చేది 5 సంవత్సరాలలో 45 కోట్ల రూ ల వరకు వచ్చేది ఈ సంవత్సరం రూ 5 కోట్ల రూ లు అంటే 5 సంవత్సరముల మీద 20 కోట్ల రూ ల వరకు నష్టపడుతున్నాము దీనిని ప్రభుత్వము దృష్టిలో వుంచుకొన్నదా లేదా అనేది తెలియదు వైద్యశాఖలో కూడ ఎన్నో అవకతవకలు వున్నవి పేదవారికి మందులు దొరకడములేదు ఏ అర్థరాత్రి అయినా రోగి ఆసుపత్రికి వెళ్ళినపుడు వారికి వ్రాసి యిచ్చిన మందులు ఆ టైములో ఎక్కడ దొరుకుతాయి? ఎక్కడనుంచి తెచ్చుకొంటారు? ఏ మందుల షాపులో రాత్రుళ్ళు దొరుకుతాయో డాక్టర్లు ఆలోచించకుండా రోగులను బాధ పెడుతున్నారు ఇక ఇరిగేషనుకు సంబంధించి నిజాంసాగర్ కి రూ 90 లక్షలు బడ్జెటులో కేటాయించారు నిజామ్‌సాగర్ ప్రాజెక్టు అభివృద్ధిచేసినా యేమి లాభములేదు ఈ అయిదవ పంచవర్ష ప్రణాళికలో 12 కోట్ల రూపాయల సింగునూరు ప్రాజెక్టును చేర్చాలని అన్నాము కాని చేర్చలేదు కేంద్రము దృష్టికి తీసుకువచ్చినట్లు లేదు వరల్డు బ్యాంకునుంచిగాని కేంద్రమునుంచిగాని డబ్బు తీసుకొని సింగనూరు ప్రాజెక్టును నిర్మించాలి లేకపోతే ఏ పది సంవత్సరముల తరువాతనో యిక్కడివారంతా ఇంకొక జిల్లాకు తరలిపోవలసివస్తుంది 20 సంవత్సరముల క్రితము వేసిన ప్లాను ప్రకారము పోచంపాడు ప్రాజక్టు 5 జిల్లాలకు లాభము కలిగేది కాని ఇప్పుడు వరంగల్లు, కరీంనగర్ జిల్లాలలోని కొంత భాగానికి లాభము కలుగుతున్నది. ఇట్లా ఎందుకు కావలసివచ్చినదో తెలియదు తెలంగాణాలోని సగము ప్రాంతాలలో లాభము జరుగుతుందని 20 సంవత్సరముల క్రితము అనుకొన్న పథకము ప్రకారమే పోచంపాడును తీసుకురాకపోతే తెలంగాణా జిల్లాలకు ఉపయోగపడదు అందరమూ కలసివుండాలనుకొన్నప్పుడు

కోస్టల్ ఆంధ్ర రాయలసీమ, తెలంగాణా అని పెడుతున్నారు కాబట్టి మీరు కూడ తెలంగాణా అని అనవలసివస్తున్నది కోస్టల్ ఆంధ్ర, రాయలసీమ తెలంగాణా అని ఎంతవరకు అంటారో అంతవరకూ ఏకముగా అంతా కలిసివుండే పరిస్థితి ఏర్పడేవరకు అంతవరకు మేముకూడ తెలంగాణా అని అంటూవుంటాము మాకు సెంట్రల్ గ్రాంటుగా 5 కోట్లు కేటాయిస్తే ఆ ప్రాంతాలవారికి ఎందుకు బాధకలిగినదో అర్థము కావడములేదు వారికి కావలసిన కేటాయింపును వారు అడగవచ్చును ఇంకొక ప్రాంతముపైన విమర్శ చేయడము ఎందుకు వచ్చినదో అర్థము కావడములేదు వైద్యశాఖలో సంవత్సరము అప్పాయింటు చేసిన వారిని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిద్వారా రాలేదనే కారణముతో తీసివేస్తున్నామని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజినుంచి తీసుకొంటున్నామన్నారు ఎంత అన్యాయమో ఆలోచించండి ప్రభుత్వానికి చెబితే ఏమీ చర్య తీసుకొనలేదు మహబూబునగరు జిల్లాలో ఫామిలీ ప్లానింగు ఆపరేషన్స్ క్రింద ఖర్చుపెట్టవలసిన డబ్బు సరిగా ఖర్చుచేయక 36 వేల రూపాయలవరకు సంపాదించుకొన్నారు మిస్ అప్రొప్రియేషను జరిగినపుడు ఉద్యోగి రిటైర్ అయిన తరువాతకూడ చర్య తీసుకొనే అవకాశము వున్నదా లేదా అనేది పరిశీలించాలి ధరలు 3 మాసాల క్రితంకంటే ఇప్పుడు విపరీతముగా పెరిగినవి వ్యాపారస్థులు స్టాక్సు నిలువచేసి డబ్బు సంపాదిస్తున్నారు నిజాయితీతో బ్రతికేవారు ఏమీ చేయలేని పరిస్థితివుంది హోర్డింగ్‌ని అరికట్టకపోతే ధరలు తగ్గవు న్యాలకంటి గ్రామమునకు 3 కి మీ అప్రోచ్ రోడ్ గురించి 16 సంవత్సరములుగా రిప్రజెంట్ చేస్తున్నాము ఆ 3 కి మీ లలో సారవంతమైన భూమివుంది ఆ భూమికి కాంపెన్సేషన్ యివ్వనిదే ఆ భూమిని రైతులు యిచ్చేటట్లు లేరు వారికి అన్యాయము జరిగేటట్లు వుంది ప్రభుత్వము దీనిని గమనించి అక్కడున్న ప్రజలకు న్యాయమును చేకూర్చే చర్య తీసుకోవాలి ఆ 3 కి మీటర్లు అప్రోచ్ రోడ్ వేయనిదే అక్కడున్న వారికి శాంతిలేదు సమ్మె చేయాలా కలెక్టరు ఆఫీసుముందుగాని, ముఖ్య మంత్రిగారి ఇంటిముందుగాని నిరాహారదీక్ష చేయాలా అనే సమస్య ఆ న్యాలకంటి గ్రామ ప్రజలకు బయలు దేరినది అగ్రికల్చర్ డిపార్టుమెంట్, డెయిరీ డిపార్టుమెంట్సు వున్నవి జిల్లా కేంద్రంలో ఒక్కటే కేంద్రం వుంది ప్రతి తాలూకాలోను ఇంపోర్టెడ్ జెర్సీ ఆవులను పెంచాలి కోస్టల్ ఆంధ్రకే ప్రాముఖ్యం యిస్తున్నారు ఫారెస్టు, ఎక్సైజు డిపార్టుమెంట్సు వున్నవి ఫారెస్టు డిపార్టుమెంటుద్వారా ఆదాయం యా 10 కోట్లు వస్తూ వుంటే ఖర్చు రూ 6 కోట్లు వుంది బి యస్ సి అయిన తరువాత ఏ కోయంబత్తూరుకో వెళ్ళి చదువుకొని వచ్చి రేంజర్‌స్‌గా అప్పాయింట్ అయి పని చేస్తున్న వారికి అప్పర్ డివిజన్ గుమాస్తా జీతము యిస్తున్నారు దానితో వారు అన్యాయముగా సంపాదించడానికి పాల్పడి లగ్జూరియస్‌గా జీవించడానికి అలవాటు పడుతున్నారు వీరికి, మోటార్ వెహికల్స్ ఇనస్పెక్టర్సుకు సరియైన జీతాలు యిచ్చి నిజాయితీతో నడిచే దానికి ఎందుకు చూడరు అని అడుగుతున్నాను వెటరినరీ డాక్టర్లకు 300—600 స్కేలు ఇస్తున్నారు మెడికల్ ఆఫీసర్లకు 400-800 స్కేలు వుంది దీనిని గమనించి ఆ తేడా -- లేకుండా